ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 37 పేజీలు: 12 వెల: 6.50



కాంగ్రెస్ రాగానే ఐదు హామీల అమలు: రాహుల్ 9లో
జెలెన్స్కీ, గ్రీక్ పిఎంకు త్రుటిలో తప్పిన ప్రాణాపాయం







# 99 శాతం హామీల అమలు

- చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు..
- వివాహ వ్యవస్థకే కళంకం పవన్
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లబ్ధిదారులకు సాయం విడుదల చేసిన సిఎం జగన్



గురువారం అనకాపల్లి మండలంలో చేయూత పథకం నాల్గో విడత కార్యక్రమాన్ని ప్రారంభించిన సిఎం జగన్

**విశాఖసిటీ, మార్చి 7 ప్రభాతవార్త :** మోసం, దగాకు కేరాఫ్ చంద్రబాబు అయితే వివాహ వ్యవస్థకు గొప్ప కళంకం తీసుకువచ్చిన ఘనుడు దత్తపుత్రుడు అని ముఖ్యమంత్రి జగన్ ఎద్దేవా చేశారు. గురువారం అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో చేయూత పథకం నాల్గో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీలపై విమర్శలు గుప్పించారు. పొదుపు సంఘాలకు చంద్రబాబు చేసిన దగాను అక్క చెల్లెమ్మలు మరువలేదని అన్నారు. అలాగే కార్లు మార్చినట్లు భార్యలను మార్చే దత్తపుత్రుడు తనను విమార్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పాలనలోని ఐదేళ్ల కాలం, వైఎస్సార్సీ పాలనలోని ఐదేళ్లకాలంను ప్రజలు చూస్తూన్నారని చంద్రబాబు హయాంలో ఇన్ని పథకాలను మీరు చూసారా అని ప్రశ్నించారు. వారి పాలనలో వారు చేయలేని అభివృద్ధిని తాను ప్రజల సహకారంతో చేసి చూపానని గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసానని తెలిపారు. 2014ఎన్నికల్లో బాబు, పవన్ ఉమ్మడిగా విడుదల చేసిన మేనిపెస్టోలో మీరు ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు.

**అక్కా చెల్లెళ్ల కోసమే పథకాలు ...**

సిఎం జగన్ వైఎస్ఆర్ చేయూత నిధులు విడుదల చేశారు. పిసినికాడ సభా వేదిక నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి 26,98,931 మంది ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లబ్దిదారులకు గాను రూ 5,060.49 కోట్లు సాయాన్ని అందించారు. ఒక్కో లబ్దిదారు ఖాతాలో రూ.18,750 చొప్పున నగదు జమ చేశారని ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. మహిళా దినోత్సవం ముందురోజు అక్కచెల్లెమ్మలకు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. 58 నెలల పరిపాలనలో అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారితే లక్ష్యంగా ముందుడుగు వేశామని అక్కచెల్లెమ్మల సాధికారితకు దేశంలో మరే రాష్ట్రం చేయుని విధంగా చేయూత అందించామన్నారు. వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో ప్రతీ మహిళకు ఆర్థిక స్వావలంబన చేకూరిందని సిఎం

>>2

## 1912 మంది వైద్య, ఆరోగ్య కాంట్రాక్టు ఉద్యోగులు పర్మినెంట్ 2లో



## అమిత్‌షా, నడ్డాతో చంద్రబాబు, పవన్ భేటీ

### పొత్తులపై చర్చలు

**అమరావతి, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల సంగ్రామం నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు కీలక దశకు చేరుకున్నాయి. ఇప్పటికే టిడిపి-జనసేన పొత్తు కుదిరిన సంగతి తెలిసిందే.. ఈనేపథ్యంలో బిజెపితో పొత్తు విషయమైన టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ గురువారం రాత్రి ఢిల్లీకి చేరు కుని కేంద్ర పెద్దలతో భేటీ అయ్యారు.. ఈమేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నివాసంలో కేంద్ర మంత్రి జెపి నడ్డాతో కలిసి సమావేశమయ్యారు.. ఈ భేటీలో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి పొత్తులపై చర్చలు కొనసాగాయని తెలిసింది.. అయితే అర్ధరాత్రికి ఈ విషయంపై ఓ కొలిక్కివచ్చే అవకాశం ఉంది... బిజెపితో పొత్తుకు సంబంధించి కొన్ని రోజులక్రితం చంద్రబాబు అమిత్‌షాను కలిసిన సంగతి తెలిసిందే.. దానికి కొనసాగింపుగా నేతలు గురువారం రాత్రి భేటీ అయ్యారు. కాగా రాష్ట్రాలో బిజెపి పొత్తులపై శుక్రవారం ఉదయం లోగా ఓ స్పష్టత రానుంది. కాగా వీరి చర్చలు ఏవిధంగాసాగుతాయి? తుది నిర్ణయాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జననేసన కలిసి పోటీచేయనున్నాయి. ఇపుడు వీరికి తోడుగా బిజెపి రావటంతో కొన్ని సీట్లను పక్కనపెట్టారు. అయితే అధికారికంగా బిజెపి, టిడిపి, జనసేన మధ్య పొత్తు ఖరారు కానప్పటికీ, ఈ అంశంపై విడతల వారీగా చర్చలు సాగుతూనేఉన్నాయనే విషయం తెలిసిందే. ఇపుడు తాజాగా టిడిపి, జన

>>2

## మహిళా భాగస్వామ్యంతోనే సుస్థిర అభివృద్ధి

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

### పద్మావతి వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ నజీర్



గురువారం తిరుపతి పద్మావతి వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో మనం సముచిత స్థానాన్ని సంపాదించడానికి లింగ సమానత్వం, మహిళా సాధికారత ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ అన్నారు. నిజమైన స్ఫూర్తితో 'విశ్వ గురువు' మనదేశం 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి సిద్ధంగా ఉందన్నారు. మన దేశం నేడు అన్ని కీలకరంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని, మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించడం వల్ల మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉంటుందన్నారు. రాష్ట్ర, జాతీయ విధాన రూపకల్పన,పాలనస్థాయి మహిళలను చేర్చుకోవడం వల్ల అత్యధిక మెజార్టీ లభిస్తుందని అన్నారు. జనాభాలోని స్త్రీలు, వారిని నిర్ణయించే స్వరం భవిష్యత్తు విద్యావ్యవస్థలో సంస్కరణల ద్వారా, రాజకీయ డైనమిక్స్‌గా తయారవుతున్నారన్నారు. దేశం ఇప్పుడు మహిళల సాధికారత కల్పించడం వల్ల ముందుకు సాగుతోందన్నారు.

తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవం గురువారం ఉదయం విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో జరిగింది. ఈ స్నాతకోత్సవానికి ఛాన్సలర్ హోదాలో రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ పాల్గొని గౌరవ డాక్టరేట్‌ను ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త మంగళమణి, నేపథ్య గాయని పద్మభూషణ్ పి.సుశీలకు గౌరవ డాక్టరేట్ పురస్కారాలు ప్రదానం చేశారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి

>>2

## అభివృద్ధి వైఎస్సార్సీ హయాంలోనే

### రూ.16కోట్లతో ఆధునిక సదుపాయాలతో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం

### రాష్ట్ర వ్యాప్తంగా 32,65,000 ఇళ్ల పట్టాలను అందించిన ఘనత ముఖ్యమంత్రిదే

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



గురువారం పలమనేరు పరిధిలోని లబ్ధిదారులకు 4వ విడత వైఎస్ఆర్ చేయూత

**పలమనేరు,మార్చి 7,ప్రభాతవార్త:** వైఎస్సార్సీ పాలనలో అనేకఅభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం జరిగిందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో గురువారం రూ.16 కోట్లతో నూతనంగా నిర్మించిన 100పడకల ఆసుపత్రి భవనాన్ని మంత్రి ఘనంగా ప్రారంభించారు.స్థానిక గంటావూరు నుండి మంత్రిని ఘనంగా స్వాగతించి భారీ బైకు ర్యాలీతో స్థానిక ప్రభుత్వం ఆసుపత్రికి చేరుకున్నారు.ఎంతో కాలంగా 100 పడకల ఆసుపత్రి అన్న పేరుకే పరిమితమైన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నేడు నూతన భవన నిర్మాణంతో ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రి ఆవరణలో పలమనేరు మున్సిపాలటీ పరిధిలోని 2191 మంది లబ్ధిదారులకు 4వ విడత వైఎస్ఆర్ చేయూత ద్వారా రూ.4,10,81,250లను, రూరల్ పరిధిలో 1941 మంది లబ్ధిదారులకు రూ.3,63,93,750 చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మున్సిపాలటీలో సుమారు 4430మంది లబ్ధిదారులలో 2074మంది పేదలకు ఇంటి స్థలాల రిజిస్టేషన్ చేసిన పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గం, పట్టణ ప్రజలకు ఉపయోగపడేలా హైవేలో ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర చికిత్సకు వీలుగా పలమనేరు పట్టణంలో రూ.16కోట్లతో 100 పడకల ఆసుపత్రిని నిర్మించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్య,విద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నదని,ఈ ప్రాంతీయ ఆసుపత్రి ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జగన్‌మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి మహిళకు సంతృప్తికర స్థాయిలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఇల్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 32,65,000 ఇళ్ల పట్టాలను ఇచ్చి 22లక్షల ఇల్లు మంజూరు చేసి 16లక్షల పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారని తెలిపారు.పట్టణానికి చెందిన 2074 మంది మహిళలకు రూ.125కోట్ల లబ్ధితో భూ బదిలీపత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఎంపి రెడ్డెప్ప మాట్లాడుతూ మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం కొరకు పాటుపడుతున్నారన్నారు.పలమనేరులో ప్రారంభించిన 100పడకల ఆసుపత్రిని పలమనేరు నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



### మహిళాకమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా


**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మహిళా కమీషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ తన పదవికి రాజీనామా చేసారు.వైకాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకమయ్యేందుకు వాసిరెడ్డి పద్మ ఈ నిర్ణయం తీసుకున్నారు.గత నెల 29నే ఆమె తన పదవికి రాజీనామా చేసారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఈ రాజీనామాను ఆమోదించాల్సి వుంది. వైకాంగ్రెస్‌పార్టీలో మొదటి నుంచి వాసిరెడ్డి పద్మ ఫైర్ బ్రాండ్‌గా ఉన్నారు.పార్టీ అధికార ప్రతినిధిగా ప్రత్యర్ధి పార్టీలను గట్టిగా ఎదుర్కొన్నారు. ఈమె 2019లో వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎంఎల్‌సి

>>2

## కొందరి కబంధ హస్తాల్లో నలుగుతున్న 'సీమ'

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

### పార్టీలో చేరిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



గురువారం పవన్‌కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్

**అమరావతి, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ కొంత మంది వ్యక్తులు కుటుంబాల కంబంధ హస్తాల్లో నలిగిపోతోందని, ఎర్రచందనం స్మగ్లర్లు, శ్రీవారి సొత్తు కాజేసినవాళ్లు నాయకులుగా చెలామణి అవుతున్నారని ఇలాంటి గుంపుల నుంచి రాయలసీమను రక్షించుకోకపోతే మన బిడ్డలకు భవిష్యత్ ఉండదని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. మనందరం కలసి కట్టుగా పోరాటం చేయకపోతే మళ్లీ వైఎస్సార్సీ అధికారంలోకి వస్తుందని, అలా జరిగితే రాయలసీమ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పక్క రాష్ట్రాలకు, పక్కదేశాలకు వలస పోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని హెచ్చరించారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

>>2

## మంత్రి పెద్దిరెడ్డి జైలుకే

### కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా

### హిందూపురం శంఖారావంలో లోకేష్

**హిందూపురం, మార్చి 7 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్ర పదజాలాన్ని ఉపయోగిస్తూ వ్యాఖ్యలు చేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే పాపాల పెద్దిరెడ్డిని జైలుకు పంపిస్తామని పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొల్లకుంటలో టిడిపి కార్యకర్తల సమావేశంలో శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. లోకేష్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాను దోపిడీ చేసి క్యాన్సర్‌లా మారిన పెద్దిరెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు రేడియేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా వున్నారన్నారు. ఇప్పుడు అతని కన్ను హిందూపురంపై పడిందంటూ అసభ్యకరరీతిలో వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లాను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. హెచ్ఎల్‌సి కెనాల్, హంద్రీనీవా ఫేజ్-2 బ్రాంచ్ కెనాళ్ల అభివృద్ధి టిడిపి ప్రభుత్వమే చేసిందన్నారు. జగన్ పాదం మోపాక ఏపిలో 50 ఏళ్లలో ఎన్నడూలేని కరువు వచ్చిందన్నారు. జీడిపల్లి, పేరూరు ప్రాజెక్టులను టిడిపి ఏర్పాటు చేస్తే వైసిపి దానిని పక్కన పెట్టిందన్నారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం తామే చేశామన్నారు. హిందూపురం నియోజకవర్గం టిడిపి కంచుకోట అని మా కుటుంబాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటి నుండో ఆదర్శిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. అన్న ఎన్‌టిఆర్‌ను ఇక్కడ గెలిపించి సిఎం చేశారని తన ఇద్దరు మామయ్యలు హరికృష్ణ, బాలకృష్ణను కూడా ఎమ్మెల్యేను చేశారన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో బాలయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. గొల్లపల్లి ప్రాజెక్ట్ నుండి పట్టణానికి తాగునీటిని తెచ్చారని సిమెంట్ రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి, పశుసంవర్ధక ఆసుపత్రిని తామే నిర్మించామన్నారు. హిందూపురంలో వైసిపి పాలన అవినీతిమయంగా మారిందన్నారు. బాలకృష్ణ నీతి, నిజాయితీకి నిదర్శనని అభివర్ణించారు. టిడిపి ప్రభుత్వం రాగానే హిందూపురం నియోజవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పించారు.

భూగర్భడ్రైనేజి నిర్మాణం, రోడ్లు, లేపాక్షి హబ్‌లో ఈ ప్రాంతీయులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. 2024 నుండి టిడిపి కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఆదుకుంటుందన్నారు. సమావేశంలో తన వెంట తెచ్చుకున్న రెడ్ బుక్‌ను చూపుతూ వైసిపికి కొమ్ము కాచిన అధికారుల జాబితా ఇందులో వుందని చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను జైలుకు పంపిస్తామని పునరుద్ఘాటించారు. టిడిపి కష్టాల్లో వున్నప్పుడు పవన్ అన్న అండగా వున్నారన్నారు. అనంతరం క్లస్టర్ బూత్ ఏజెంట్లకు కిట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ హామీలను ప్రచారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పార్థసారధి, బాలకృష్ణ పిఎలు సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, మున్సిపల్‌మాజీ ఛైర్మన్ అనిల్‌కుమార్, మంగేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

8-3pg2exHMNWJQEC.qxd:8-3pg2exHMNWJQEC.qxd 01/01/01 7:38 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో జరిగిన కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# సుస్థిర అభివృద్ధి

>> ఆచార్య డి.భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజిని, తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ, ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పట్టా అందుకున్న విద్యార్థినులతో గవర్నర్ ప్రమాణం చేయించారు. 34 మంది డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ సైన్సెస్‌లో అర్హత సాధించారు. సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్‌లో 29మందికి పిహెచ్‌డిలు, విశేషప్రతిభ కనబరిచిన విద్యార్థిను లకు బంగారుపతకాలు, వెండి పతకాలు 36 మందికి గవర్నర్ ప్రదానం చేశారు. స్త్రీకి విద్యా బుద్దులు నేర్పడమంటే మొత్తం తరానికి విద్యా బోధన చేయడమేనని గుర్తుచేశారు.

తిరుపతిలోని పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం సాధికారత బాధ్యతగల మహిళా పౌరులను రూపొందించడంలో, అవసరమైన నైపుణ్యాలు, నైతిక బలంతో ప్రపంచ సమాజంలోని సవాళ్లకు చురుగ్గా ప్రతిస్పందించడానికి, సంతోషకరమైన కుటుంబాలను సృష్టించడంలో తమవంతు సహకారాన్ని అందిస్తోందని తెలుసుకోవడం సంతోషంగా ఉందని గవర్నర్ జస్టిస్ నజీర్ అన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం మంచి ఉత్తమ విద్యావంతులైన మహిళలను సమాజానికి అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

## నేపథ్యగాయని పద్మభూషణ్ పి. సుశీలకు గౌరవ డాక్టరేట్

**తిరుపతి, మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** సినీ నేపథ్యగాయని పద్మభూషణ్ పి.సుశీలకు తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. గురువారం తిరుపతిలో జరిగిన పద్మావతి మహిళ విశ్వ విద్యాలయం 21వ స్నాతకోత్సవంలో ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ విచ్చేసి పి.సుశీలకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజిని ,ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# వాసిరెడ్డి పద్మ రాజీనామా

>> పదవిని పార్టీ ఇస్తుందని భావించారు.అయితే సిఎం జగన్ ఆమెను రాజ్యాంగబద్ధమైన పదవి మహిళా కమీషన్ ఛైర్మన్‌గా నియమించారు.దీని వలన ఆమె నేరుగా రాజకీయాల్లో పాల్గొనే అవకాశం లేకుండా పోయింది.,మూడేళ్లకు మించి ఆమె ఈ పదవిలో మంచి గుర్తింపు పొందారు. ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది వాసిరెడ్డి పద్మ క్రియాశీలక రాజకీయాల్లో అడుగుపెట్టాలని ఆకాంక్షను సిఎం జగన్ దగ్గర వెలిబుచ్చారు.ఆమె రాజమండ్రి,మైలవరం అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి అధికార పార్టీ అభ్యర్దిగా పోటీ చేస్తారనే కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె తన భర్త వేస్లీకి పామర్రు సీటు అడిగినట్లు ప్రచారం జరిగింది. అయితే పద్మ వాటన్నింటికి భిన్నంగా పార్టీ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసేందుకు అనుమతినివ్వాలని సిఎం జగన్‌ను కోరినట్లు చెబుతున్నారు.వాసిరెడ్డి పద్మ రాజీనామాను ప్రభుత్వం ఇవ్వాళ,రేపో ఆమోదించే అవకాశం ఉంది.

# 99శాతం హామీల అమలు

>> జగన్ వెల్లడించారు. ఇప్పటికే మూడు విడతలుగా రూ.18,750 చొప్పున ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.56,250 చొప్పున అందజేశామని నాలుగో విడతగా అందించే మొత్తంతో ఒక్కొక్క మహిళలకు రూ75 వేల సాయం అందించినట్టవుతుందని చెప్పారు. 4వ విడతగా అందించే రూ.5,060.49 కోట్లతో కలిపి ఇప్పటివరకు వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే రూ. 19,189.60 కోట్లు అందించినట్టవుతుందని తెలిపారు. రానున్న 14రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చేయూత నిధుల కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా కల్పించినందుకు గర్వపడుతున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

# 1912 మంది వైద్య, ఆరోగ్య కాంట్రాక్టు ఉద్యోగులు పర్మినెంట్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వైద్యారోగ్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తోన్న 1912 మంది ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు గురువారం జారీ చేసింది. వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ కేటగిరిల్లో కాంట్రాక్టు పద్ధతిలో 2014కి ముందు నుంచి పనిచేస్తోన్నారు. వారిలో ఫార్మాశిస్టు,ల్యాబ్ టెక్నిషియన్, హెల్త్ అసిస్టెంట్ సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది.వీరిలో విధివిధానాలను అనుసరించి పర్మినెంట్ చేయడానికి అర్హులైన 2146 మంది వైద్యఆరోగ్యశాఖ స్పెషల్ ప్రధాన కార్యదర్శి ముద్దా తిరుమల కృష్ణబాబు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి పర్మినెంట్ ఉద్యోగులవుతారు.

పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో 2025 మంది వైద్య సిబ్బంది, డిఎంఇ పరిధిలో 63, కుటుంబ సంక్షేమవాఖలో 55మంది, ఆయుష్,యునాని విభాగాలలో నలుగురిని క్రమబద్ధీకరణ చేసారు. ఆలస్యమైనప్పటికి సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ తమ ఉద్యోగులు క్రమబద్ధీకరణ పట్ల కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సంతో షాన్ని వ్యక్తం చేస్తున్నారు.తమ క్రమబద్ధీకరణ ఉత్తర్వులు వెంటనే అమలు చేయాలని వారు సిఎం జగన్‌కు విజ్ఞప్తి చేసారు.

# ఇసి మార్గదర్శకాలను పూర్తిగా పాటించండి

## సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ, మార్చి7, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు నడుచుకోవాలని రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ సీఈవో ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలు ప్రవర్తనా నియమావళిని అనుసరించాలన్నారు. గురువారం సచివాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ప్రచారంలో హెలికాప్టర్లు,వాహనాల వినియోగం,సభలు,సమావేశాలు ఊరేగింపుల నిర్వహణకు ముందుగా తీసుకోవాల్సిన అనుమతుల వ్యవహారంపై సూచనలు చేసారు. ప్రత్యేకించి ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు,అభ్యర్దులు చేసే సూచనలిచ్చారు. పోలింగ్ ప్రక్రియతో పాటు కౌంటింగ్ రోజు రాజకీయ పార్టీలు,వారి తరపున ప్రతినిధులు అనుసరించాల్సి న విధి,విధానాలను వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం గైడ్ లైన్స్ తప్పకుండా పాటించాలని,ఇందుకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిఘా ఉంచుతుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై అవగాహన ఉంటే త్వరలలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సందేహాలకు,గందరగోళానికి తావుండదని పేర్కొన్నారు.మరో వైపు రాజకీయ పార్టీలె ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్ని వివిధ అంశాలను సీఈవో దృష్టికి తీసుకుని వచ్చారు.ఎన్నికల విధుల్లో వాలంటీర్లు జోక్యం ఎక్కువగా ఉందన్నారు.



కాశ్మీర్ పర్యటనలో భాగంగా గురువారం శంకరాచార్య పర్వతాన్ని సందర్శించి నమస్కరిస్తున్న ప్రధాని మోడీ

# మచిలీపట్టణం వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్టణం ఎంపీ అభ్యర్దిగా డాక్టర్ సింహాద్రి చంద్ర శేఖర్‌ను వ్యూహత్మకంగా వైఎస్సార్సీ పార్టీ ప్రకటించింది.సుదీర్ఘంగా రాజకీయాల్లో సింహాద్రి కుటుంబం ఉంటుంది.అయన తండ్రి మూడు పర్యాయాలు మంత్రిగా పనిచేసారు. ఎన్టీఆర్, చంద్రబాబు ప్రభుత్వాల్లో ఆయనకు కీలక పదవులు నిర్వహించారు.అనంతర పరిణామాలో ఆయన పిల్లలు ప్రజారాజ్యం పార్టీకి అండగా ఉన్న అనంతర పరిణామాలో సింహాద్రి కుటుంబం వైకాంగ్రెస్ పార్టీ చేసారు. దక్షిణాది, ఉత్తరాదిల్లో కీలక వ్యాధుల నియంత్రణలో అత్యంత గుర్తింపు ఉన్న చంద్రశేఖర్‌ను సిఎం జగన్ అవనిగడ్డ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ పోటీ చేయమని కోరారు.ఆయనకు సమీప బంధువును ప్రస్తుత శాసనసభ్యుడు సింహాద్రి రమేష్‌ను బందరు పార్లమెంటుకు పోటీ చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.అయితే చంద్రశేఖర్‌ను ఎంపి అభ్యర్దిగా నిలబడతానని సిఎం జగన్ తెలపడంతో ఆయన అందుకు అంగీకరించారు.సింహాద్రి రమేష్ శాసనసభ్యునిగా తిరిగి పోటీ చేస్తారు,సింహాద్రిని ఎంపి అభ్యర్దిని చేసిన తరువాత మచిలీపట్టణం రాజకీయాలు వేడి ఎక్కాయి. స్థానికుడు గాని ప్రస్తుతం ఎంపీ వల్లభనేని శౌరీ సిఎం మనసులో మాట వెల్లడించకుండానే, ఆయన నచ్చచెప్పుతున్నా జనసేనలో చేరారు.తరువాత ఆయనను జనసేన తమ మచిలీపట్టణంఅభ్యర్దిగా ప్రకటించ దిశలో అడుగులువేస్తోంది. వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్ది చంద్రశేఖర్ నియోజకవర్గమంతటా విస్తృత బంధుత్వం ఉంది.మాజీ మంత్రి పేర్ని నాని బందరు ఎంపీ అభ్యర్దిగా సింహాద్రి చంద్రశేఖర్‌కు ఒకే చెప్పినట్లు ప్రకటించారు. ఆయనను మీడియాకు పరిచయం చేసారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:07/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 353950
2nd Prize Rs.7000/- 43876
3rd Prize Rs.3500/-
05487 06436 12450 21849 50414
54340 55080 60252 76108 81048
4th Prize Rs.200/-
1556 2028 3561 4145 4672 5847 6203
6463 7558 9915
5th Prize Rs.100/-
0077 1320 2919 3024 4578 4802 7563
8342 8845 9035
6th Prize Rs.50/-
0055 1364 3144 4842 5857 7007 9038
0192 1365 3197 4843 5976 7233 9157
0211 1468 3365 4849 6088 7264 9178
0277 1751 3386 4983 6134 7614 9257
0334 1790 3408 5192 6328 7704 9315
0345 1822 3573 5358 6365 7872 9523
0640 1962 3961 5467 6380 7892 9550
0653 1973 4033 5493 6484 7964 9618
0661 2256 4236 5549 6491 8327 9647
0898 2261 4338 5618 6575 8524 9956
0980 2946 4490 5687 6690 8549
1016 3031 4501 5697 6697 8735
1181 3046 4531 5710 6718 8759
1255 3072 4593 5807 6814 8837
1356 3124 4711 5851 7003 8909

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 664602
2nd Prize Rs.7000/- 74116
3rd Prize Rs.3500/-
16051 25437 39034 44321 47893
51754 68064 75023 80021 88432
4th Prize Rs.200/-
0269 0438 1573 2219 2819 3358 3441
3454 7885 8008
5th Prize Rs.100/-
0936 1468 2573 3827 3839 4428 5086
5774 7131 8488
6th Prize Rs.50/-
0048 1743 3247 4821 6025 7983 9179
0202 1768 3310 5034 6170 8107 9288
0209 1961 3382 5056 6184 8234 9320
0247 2102 3542 5099 6198 8258 9382
0248 2143 3699 5264 6211 8259 9389
0317 2213 3811 5341 6339 8536 9503
0366 2225 3842 5344 6420 8580 9595
0470 2294 3869 5458 6462 8698 9678
0498 2400 4308 5499 6466 8731 9855
0736 2511 4410 5690 6501 8766 9886
0773 2547 4503 5706 6783 8771
1072 2667 4574 5732 7069 8841
1359 2957 4627 5806 7392 8842
1558 3006 4635 5940 7622 9014
1627 3104 4722 6008 7949 9039

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:07/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 265176
2nd Prize Rs.7000/- 89586
3rd Prize Rs.3500/-
21466 31137 35625 38581 47712
51055 67769 87477 89596 99062
4th Prize Rs.200/-
0491 3810 5376 6122 6581 7141 7320
7645 8711 9266
5th Prize Rs.100/-
1312 4320 4403 5595 6064 6283 6909
8950 9322 9439
6th Prize Rs.50/-
0064 2304 3513 5313 6737 8384 9516
0433 2394 3633 5402 6756 8500 9557
0584 2398 3680 5477 6782 8543 9576
0861 2409 3946 5491 6946 8709 9697
1071 2414 3971 5845 6961 8742 9755
1085 2467 4130 5905 7105 8914 9757
1127 2513 4141 5919 7115 8930 9798
1138 2608 4686 6025 7171 8948 9918
1425 2626 4791 6098 7260 9118 9942
1583 2642 4916 6214 7350 9267 9991
1600 2734 5035 6221 7364 9275
1705 2933 5096 6327 7587 9410
1802 3040 5154 6649 7764 9431
1916 3214 5175 6702 7811 9434
1989 3363 5186 6730 7865 9442

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 135558
2nd Prize Rs.7000/- 26231
3rd Prize Rs.3500/-
29492 36053 36544 41772 50640
77207 89894 90016 92231 92676
4th Prize Rs.200/-
0231 3450 3584 4021 5434 5749 5904
7049 8974 9942
5th Prize Rs.100/-
2811 3917 4397 4712 4782 6148 7506
7988 8342 8883
6th Prize Rs.50/-
0348 1487 2859 4054 5750 7188 8780
0455 1581 2875 4138 5794 7229 8977
0468 1790 2892 4235 5800 7308 9171
0503 1863 2924 4241 5939 7407 9578
0856 1931 3038 4308 5969 7492 9596
1017 1961 3270 4313 5980 7551 9605
1076 2023 3369 4504 6244 7676 9670
1122 2088 3454 5044 6398 7858 9702
1162 2120 3510 5079 6446 7932 9749
1208 2281 3555 5081 6692 7990 9934
1215 2395 3623 5283 6722 8015
1220 2617 3626 5330 6840 8074
1231 2717 3773 5483 7033 8148
1289 2846 3850 5624 7065 8329
1447 2847 3952 5627 7162 8739

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:07/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 935669
2nd Prize Rs.7000/- 28688
3rd Prize Rs.3500/-
02644 23969 29539 41005 57008
76720 84772 92836 93418 95629
4th Prize Rs.200/-
0448 0915 3534 3635 4040 5210 6435
7405 8461 9254
5th Prize Rs.100/-
0059 3154 3219 3364 3885 4389 6112
7000 8813 9010
6th Prize Rs.50/-
0017 1848 3864 5169 6616 8312 9515
0072 1998 3984 5187 6653 8421 9548
0146 2166 4213 5508 6683 8512 9572
0212 2171 4239 5734 6770 8555 9573
0491 2489 4246 5765 6966 8569 9597
0615 2633 4248 5777 6992 8690 9619
0654 2761 4407 5857 7045 8741 9660
0661 2861 4430 6038 7058 8771 9709
0754 2973 4524 6083 7240 8859 9729
1015 3149 4572 6166 7872 8883 9776
1137 3202 4608 6169 7980 8992
1483 3366 4725 6286 8021 9042
1488 3439 4729 6338 8086 9103
1607 3633 4850 6346 8192 9107
1667 3751 4862 6369 8238 9431

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 836598
2nd Prize Rs.7000/- 86454
3rd Prize Rs.3500/-
04006 04636 05000 10195 26107
45443 59761 72936 82514 91425
4th Prize Rs.200/-
0216 1558 3151 4124 5269 5647 6356
6418 9192 9624
5th Prize Rs.100/-
0415 1452 1476 2779 3129 5005 6504
7428 9157 9839
6th Prize Rs.50/-
0022 1467 3582 5101 6372 7957 9033
0106 1728 3712 5273 6455 8135 9094
0125 1862 3797 5674 6482 8142 9106
0143 1871 3811 5762 6532 8157 9451
0161 2360 3846 5800 6619 8194 9484
0698 2382 3861 5809 7026 8294 9521
0779 2472 3889 5947 7283 8304 9764
0861 2503 4011 6035 7338 8312 9829
1016 2517 4101 6044 7354 8313 9907
1028 3038 4250 6079 7515 8559 9933
1136 3320 4354 6090 7526 8569
1208 3341 4398 6098 7757 8802
1254 3469 4703 6111 7777 8885
1390 3519 5031 6238 7811 8901
1438 3529 5059 6286 7883 8922

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:07/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 421545
2nd Prize Rs.7000/- 93360
3rd Prize Rs.3500/-
06924 08202 16383 30009 45032
46702 61115 76199 81390 81828
4th Prize Rs.200/-
0236 1547 3534 3562 4068 4954 4978
6114 8178 9723
5th Prize Rs.100/-
0422 3160 3865 4429 5419 6578 7372
7392 9104 9648
6th Prize Rs.50/-
0028 1436 3176 4806 5911 7207 9115
0141 1443 3232 4837 5976 7220 9121
0191 1471 3370 4890 6086 7230 9204
0228 1510 3383 4905 6204 7322 9478
0246 1536 3487 4916 6218 7531 9487
0354 1663 3508 4929 6227 7595 9582
0375 1953 3551 4977 6327 7604 9766
0548 2051 3603 5054 6348 7683 9784
0636 2210 3851 5139 6466 7750 9874
0711 2494 4139 5205 6527 7976 9957
0743 2547 4144 5252 6650 8346
0883 2705 4176 5374 6867 8533
0890 2712 4354 5553 6918 8578
1083 3026 4677 5559 7077 8898
1343 3166 4729 5878 7127 9016

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 514311
2nd Prize Rs.7000/- 33212
3rd Prize Rs.3500/-
00691 01962 04860 16234 16908
17337 22484 47694 83083 89470
4th Prize Rs.200/-
1464 1621 2120 2339 3399 4590 6630
7200 8447 9198
5th Prize Rs.100/-
0072 0195 1076 3823 4390 6313 6761
6845 7125 9279
6th Prize Rs.50/-
0040 1683 3293 4866 6309 7469 9265
0265 1790 3353 4957 6350 7631 9341
0444 1932 3608 5086 6374 7649 9455
0504 2063 3767 5138 6406 7739 9542
0599 2231 3788 5161 6577 8038 9583
0872 2280 3864 5217 6676 8063 9711
1019 2323 3942 5547 6752 8295 9792
1027 2390 3960 5599 6861 8423 9863
1146 2404 3963 5616 6898 8565 9870
1221 2490 4025 5625 6994 8750 9921
1331 2512 4045 5840 7080 8870
1378 2718 4369 5941 7081 8896
1524 2936 4565 6116 7086 8985
1562 3005 4710 6120 7271 9030
1580 3176 4772 6267 7346 9108

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:07/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 948509
2nd Prize Rs.7000/- 32207
3rd Prize Rs.3500/-
07664 08350 08926 24465 41016
91274 92794 93428 94253 97345
4th Prize Rs.200/-
0076 2113 3227 3438 3600 5888 5990
7119 8541 9139
5th Prize Rs.100/-
2599 2743 3013 3397 4082 4684 5959
7128 7205 7356
6th Prize Rs.50/-
0097 0899 2772 5328 6664 7585 9270
0214 0972 2811 5367 6832 7717 9424
0232 1097 2914 5426 6885 7928 9433
0247 1127 2978 5532 6887 7930 9454
0295 1195 3393 5546 6953 7992 9530
0428 1236 4093 5656 6956 8179 9700
0441 1342 4134 5902 6975 8207 9707
0469 1619 4420 5926 7081 8298 9813
0530 1702 4511 6037 7091 8305 9898
0576 1764 4779 6070 7116 8459 9970
0577 1947 4964 6078 7138 8521
0672 1980 5213 6106 7310 8555
0695 2040 5264 6181 7441 8678
0753 2754 5267 6260 7475 8884
0788 2756 5273 6510 7519 8943

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 335907
2nd Prize Rs.7000/- 52940
3rd Prize Rs.3500/-
16509 20568 32090 38199 39147
43255 43417 69954 84830 96576
4th Prize Rs.200/-
0323 0853 1494 2448 2594 2854 6942
7775 7948 8366
5th Prize Rs.100/-
3580 3753 4250 5866 6274 6721 7627
7897 8148 9433
6th Prize Rs.50/-
0054 2047 3043 4350 5919 6975 8625
0110 2106 3349 4453 5980 7100 8934
0150 2129 3365 4551 6010 7209 9030
0294 2178 3383 4588 6018 7273 9064
0594 2212 3402 4713 6103 7342 9622
0839 2224 3658 4722 6105 7534 9662
0848 2400 3662 4825 6303 7647 9665
1092 2424 3773 5048 6424 7963 9761
1419 2492 3795 5159 6601 7989 9804
1603 2532 3930 5380 6609 8141 9998
1660 2875 4061 5389 6718 8153
1663 2912 4199 5600 6769 8178
1873 2927 4231 5678 6772 8208
1929 2979 4264 5791 6897 8229
1967 3034 4271 5841 6898 8447

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:07/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 315337
2nd Prize Rs.7000/- 48201
3rd Prize Rs.3500/-
15839 26283 37501 48798 59513
61313 72631 83395 94210 94688
4th Prize Rs.200/-
0244 1431 3441 4672 5853 6064 7903
8391 8530 8921
5th Prize Rs.100/-
0196 0274 1565 4375 4417 7677 7681
9733 9897 9931
6th Prize Rs.50/-
0056 1736 2828 4468 6244 7408 8768
0069 1764 3110 4670 6362 7439 8849
0252 1770 3192 4715 6375 7502 9103
0412 1827 3249 4738 6417 7561 9180
0474 1850 3375 4842 6485 7624 9216
0624 1860 3394 4969 6515 7759 9346
0852 1873 3445 5138 6572 7830 9408
1071 1912 3548 5153 6703 7895 9444
1335 2114 3623 5179 6993 7988 9775
1347 2205 3644 5349 6995 8033 9984
1479 2378 4052 5354 7144 8048
1497 2408 4189 5535 7159 8064
1574 2629 4224 5542 7297 8115
1628 2637 4258 5621 7317 8232
1641 2763 4288 6163 7390 8462

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 836733
2nd Prize Rs.7000/- 58229
3rd Prize Rs.3500/-
14388 25712 36405 47207 58408
69607 71291 82510 82941 93215
4th Prize Rs.200/-
1368 2689 2959 3867 5421 5545 6105
6912 8226 9663
5th Prize Rs.100/-
0632 0855 1764 3700 4567 4970 5992
8042 9243 9311
6th Prize Rs.50/-
0049 1879 3074 4112 5491 7246 8633
0157 2157 3147 4220 5620 7315 8634
0290 2238 3164 4278 5710 7456 8642
0336 2282 3202 4333 5878 7464 8936
0404 2326 3211 4362 6094 7643 9057
0535 2545 3388 4453 6139 7647 9355
0765 2636 3411 4507 6290 7672 9387
0825 2637 3428 4597 6423 7708 9485
1005 2665 3625 4602 6636 7754 9600
1011 2681 3723 4885 6663 7773 9919
1310 2700 3763 4914 6827 7964
1330 2759 3873 4949 6958 8020
1371 2761 4023 5075 7085 8232
1494 2872 4028 5279 7108 8330
1707 3009 4080 5437 7230 8519

# మహిళలకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుంది: సిఎం జగన్

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి

**విజయవాడ.మార్చి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.ఎక్స్(ట్విటరు) వేదికగా ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వివిధ సంక్షేమ. అభివృద్ధిరంగాల్లో మహిళలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.వారికి ఆరోగ్య భద్రతను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దిశ చట్టాన్ని చేపట్టి ఒదన్నారు.ఈ పరిధిలోని యాప్‌ను సమర్దవంతంగా వినియోగించుకునేందుకు వీలుగా పలు సాంకేతికంశాలను చేర్చినట్లు తెలిపారు.

మహిళలకు రక్షణ కల్పించడంతో పాటుగా. వారు సామాజిక, ఆర్థిక రంగాల్లో నిలదొక్కునేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందాన్నారు. రాజకీయాల్లో 50శాతం ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు.స్థానిక సంస్థలు,నామినేటేడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు. మహిళ అభ్యున్నతికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# చంద్రబాబు, పవన్ భేటీ

>>సేన అగ్రనేతలు కేంద్ర కీలక నేతలతో జరుపుతున్న చర్చలతో ఒకింత క్లారిటీ రానుంది.. మూడు పార్టీల మధ్య పొత్తు ఆమోదయోగ్యకర పరిస్థితుల్లో ఖరారు అయితే రాష్ట్రంలో 3 అసెంబ్లీ స్థానాలతోపాటు 3 లోక్‌సభ స్థానాలను బిజెపికి కేటాయించాలని కోరుతూ నాయకులు పార్టీ అగ్రనేతలకు సూచించినట్టు సమాచారం.. అయితే భాజపా మాత్రం రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎపిలో పొత్తులో భాగంగా 5 ఎంపి స్థానాలు, 13 అసెంబ్లీ స్థానాలు కోరుతోందని తెలిసింది. ఏదేలా ఉన్నా రాష్ట్రంలో టిడిపి-జనసేన కూటమితో భాజపా పొత్తు అంశంపై మరికొద్ది గంటల్లో క్లారిటీ రానుంది.

## వారం - వర్జ్యం

తేది: 08-03-2024,శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
త్రయోదశి ఉ 9:58 , శ్రవణ ఉ 10:40
వ,మ 02:12 -03:37,
దు:ఉ 08:53 - 09:41,2) మ 12:51-1:39
శుభసమయం ఉ.6:30-7:15,
రాహుకాలం - ఉ. 10:30-12:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:సంఘంలో గౌరవం లభిస్తుంది.ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభ**:పాతమిత్రులు నుంచి కీలక సమాచారం అందుతుంది. ప్రయాణాలలో అసౌకర్యంకలుగును.

**మిథునం**:మానసిక ప్రశాంత దూరం అవుతుంది.ఆలోచనలు వేధిస్తాయి. ప్రేమ వివాహాలు కుదురుతాయి.

**కర్కాటకం**: పనుల్లో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు. శిరో వేదన కలుగును.

**సింహం**: ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.ఆరోగ్య సమస్యలు ఎదురు అవుతాయి.జాగ్రత్త.

**కన్య**: సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల** : దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. ఇంటాబయటా చికాకులు.

**వృశ్చికం**:బాధ్యతలు ఉక్కిరి బిక్కిరి చేసిన సమర్ధవంతంగా నిర్వహిస్తారు. వస్తువు కొనుగోలు.

**ధనుస్సు**: జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.ధనలాభం కలుగున.

**మకరం** :ఇంటాబయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక సహాయం లభిస్తుంది.

**కుంభం**:వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**మీనం** :విలువైన వస్తువులు, వస్త్రాలు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించి తీరుతాం

## రాజకీయాల్లోకి వ్యక్తిగత కారణాలు, ప్రయోజనాలు ఆశించి అడుగుపెట్టలేదు - పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లోకి తన వ్యక్తిగత కారణాలు, ప్రయోజనాలు ఆశించి అడుగుపెట్టలేదని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యా నించారు.ఆ విధమైన ఆలోచన తనకుంటే 2019 రాజకీయాల్లోనే ఇక్కడ తాను అడుగు పెట్టేదాన్ని అని తెలిపారు.ప్రత్యేక హోదా విషయంలో తెలుగుదేశం,వైకాంగ్రెస్, బిజెపి రాష్ట్రాన్ని మోసగించారన్నారు.కేంద్రంపై తీవ్రమైన వత్తిడి తీసుకుని వచ్చే దిశలో ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయాలన్నారు.పోరాడక పోతే రాష్ట్రానికి ఎప్పటికి స్పెషల్ స్టేటస్ రాదన్నారు. ఈ విషయంలో తాను అలుపెరుగని పోరాటాన్ని చేస్తానంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాయి, కన్నీటి పర్యంతమయ్యారు. పిసిసి ఆధ్వర్యంలో న్యాయసాధన ప్రతిజ్ఞ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో షర్మిల ఉద్వేగంతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊపిరి లాంటిదన్నారు.ఈ విషయంలలో తల్లిల లాంటి ఏపీని వెన్ను పోటు పోడిచారు. సీఎం జగన్ ప్రతిపక్షనేతగా నిరాహర దీక్షలు చేసారు. మూకుమ్మడి రాజీనామాలు చేద్దామన్నారు. సిఎం అయ్యాక ఆయన పార్టీ నుంచి ఒక్కరైనా రాజీనామా చేసారా? ఒక్కటైనా నిజమైన పోరాటంచేసారా?,హోదా మన బిడ్డల హక్కు,దీన్ని ఎంత మంది పట్టించుకున్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాజధాని,పోలవరం మనం కట్టుకోలేమా? మన రాష్ట్రం ఎందుకు తక్కువగా ఉండాలి,.ప్రత్యేక హోదా ఇస్తానన్న ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు.ఆయన మాటతోనే నేను ఏపీ రాజకీయాల్లో అడుగుపెట్టా అన్నారు. ఎపి నుంచి తెలంగాణా వేరుపడిన తరువాత జరుగుతున్న పరిణామాలను గమనించాలన్నారు.ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని ఆ నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ అంటే 10 ఏళ్ళు ఇస్తామని ఇప్పటి ప్రధాని మోడి నాటి ఎన్నికల ప్రచారంలో అన్నారు.రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ళు అవుతున్నా, హోదా ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాలని నిర్ణయించింది. ప్రత్యేక హోదాను భుజాన ఎత్తుకుంది కాంగ్రెస్సే నన్నారు.హోదా కోసం ఉవ్వేత్తున ఉద్యమం జరగాలన్నారు.10 ఏళ్ళలో ఓ ఒక్కరు పోరాటం చేసింది లేదన్నారు. ప్రత్యేక హోదా ,ఆంధ్రుల హక్కు అన్నారు. సమావేశంలో ఆమె ప్రత్యేక హోదా సహా,పోలవరం ప్రాజెక్టు ఇతరఅంశాలపైపోరాటం చేస్తామన్నారు.

# నలుగుతున్న 'సీమ'

>> తన అనుచరులతో కలిసి గురువారం జనసేన పార్టీలోచేరారు.ఇక్కడి పార్టీకేంద్ర కార్యాలయంలో పవన్ వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేయాలని సూచించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ, రాయలసీమ అంటే చదువుల నేల అని,చక్కటి పంటలు పండే ప్రాంతమని అలాంటి ప్రాంతం నేడు కొంతమంది వ్యక్తుల కబంధ హస్తాల్లో బందీ అయ్యిందన్నారు. రాయలసీమలో సంఖ్యాబలం ఉన్నకులాలు చాలా ఉన్నాయని, అయినా వైఎస్సార్సీ నాయకులకు భయపడుతున్నాం. అంటే దానికి కారణం మనలో ఐక్యత లేకపోవటమే అన్నారు. మనం ఇలానే కొనసాగితే జీవితాంతం జగన్ మనుషులకు ఊడిగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

**సలహాలుఇచ్చేవారు వైఎస్సార్సీలోకి వెళ్లిపోయారు:** పవన్ కళ్యాణ్ అక్కడ నిలబడాలి.. ఇక్కడ పోటీచేయాలి అని చెబుతారు. అన్ని సీట్లుతీసుకోవాలి ఇన్ని సీట్లు డిమాండ్ చేయాలని మాట్లాడతారు. చివరకు వైఎస్సార్సీలోకి వెళ్లిపోతారని పవన్ వ్యాఖ్యానించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో అన్ని పార్టీల కంటే ముందు బిజెపితో మాట్లాడింది మనమే అని, ఇదికేవలం స్టీల్ ప్లాంట్ మాత్రమే కాదని, తెలుగువారి ఆత్మ గౌరవానికి సంబంధించింది అని గట్టిగా చెప్పగలిగానని అన్నారు. ఇవాళ మనకు కావాల్సింది అవకాశవాదంగా మాట్లాడే వ్యక్తులు కాదని, అండగా నిలబడే వ్యక్తులు అని అన్నారు. ప్రాణాలకు తెగించి రాజకీయాల్లోకి వచ్చానని, తెలుగుజాతిని కుటుంబం అనుకుని వచ్చానని పవన్ అన్నారు. ఒక్కసారి అండగా నిలబడండి... అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని పవన్ పేర్కొన్నారు.

**ప్రజల కోసమే పవన్ తపన: ఆరణి శ్రీనివాసులు**

జనసేనలో చేరిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధినేత పవన్ ప్రతిక్షణం ప్రజల కోసమే తపిస్తారనని, దశాబ్దకాలంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నా పార్టీని సమర్ధవంతంగా నడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు ఉన్న ఆలోచనలు నన్ను ఎంతగానోఆకట్టుకున్నాయని తెలిపారు.

# జాతి నిర్మాణంలో మహిళామణులదే కీలక భూమిక



## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

**విజయవాడ. మార్చి7, ప్రభాత వార్త ప్రతినిధి:** జాతినిర్మాణంలో మహిళలదే కీలక భూమికని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన గురువారం రాష్ట్రంలో మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ మేరకు ఏపీ రాజభవన్ నుంచి ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. మహిళలు దేశ నిర్మాణం, జాతీయ సమగ్రత, శాంతి సామరస్యాలను పెంపొందించడంలో ఎల్లప్పుడు కీలక భూమికను పోషిస్తూ వస్తున్నారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. ఎప్పుడు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కరోనాపై పోరులో సైతం ముందు వరుసలో ఉన్నారని ప్రస్తుతించారు. భారత సామాజిక స్థితిగతులు మేరకు సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్న వారు ఎంతో సహనంతో తమ కుటుంబాల బాధ్యతలను నిర్వహిస్తున్నారన్నారు. ఇది మహిళల శక్తియుక్తులకు నిదర్శనమని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్ అన్నారు. జాతి నిర్మాణంలో మహిళలు తిరుగులేని నాయకత్వ పాత్ర పోషిస్తున్నారన్నారు.

### రాష్ట్ర ప్రజలకు గవర్నర్ మహాశివరాత్రి శుభాకాంక్షలు

మహా శివరాత్రి పవిత్ర పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ జస్టిస్ అబ్దుల్ నజీర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శివభక్తులకు మహా శివరాత్రి అత్యంత పవిత్రమైన ముఖ్యమైన ఆధ్యాత్మిక పండుగగా ఈ వేడుకను ఎంతో ఉత్సహంగా, భక్తితో జరుపుకుంటారన్నారు. శివరాత్రి రోజు శివుడిని పూజించడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారన్నారు.

ఈ శుభ సందర్భంలో మనందరిలో ప్రేమ, ఆప్యాయ, సౌభ్రాతృత్వం యొక్క ఉదాత్తమైప ఆలోచనలను ప్రేరేపిస్తుందని జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. సీఎం జగన్ శుభాకాంక్షలు శివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ప్రీతి పాత్రుడైన బోళాశంకరునికి శివరాత్రి సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజలు చేసే వారందరికి శుభం జరగాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినం అందరికి ఆధ్యాత్మిక, అలౌకికానందాన్ని పంచి ఇవ్వాలన్నారు. అందరికి శివరాత్రి మేలు చేస్తోందన్నారు.



# విజయవాడ వైద్యనిపుణునికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం

**విజయవాడ, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడకు చెందిన ఒక శస్త్ర చికిత్స వైద్యనిపుణుడు అరుదైన సర్జరీ చేసి 2024 లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సంపాదించారు. కార్డియోథోరసిక్ శస్త్ర చికిత్సలో పేరొందిన అన్నే సాయి ప్రవీణ్ 63 ఏళ్ళ వృద్ధుడి ఎడమ కాలిలోని 20సెంమీ అతి పొడవు రక్తపు గడ్డను సర్జరీ చేసి తొలిగించారు. శస్త్రచికిత్స జరిగిన వృద్ధుడు గుండెజబ్బుతో విజయవాడ బందర్‌రోడ్లు ఫ్లైవోవరు సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సకు వచ్చారు. ఆయన ఎడమ కాలిలో రక్తప్రసరణ ఆగినట్లు అన్నే సాయి ప్రవీణ్ గుర్తించారు. అక్కడే ఆపరేషన్ చేసి గడ్డను వెంటనే తొలిగించారు ప్రఖ్యాత గుండె వైద్యనిపుణుడైన ఎవి ఆంజనేయులు కుమారుడైన సాయి ప్రవీణ్ పలు సంక్లిష్ట సర్జరీలు చేసారు. గత ఏడాది ఆగస్టులో చెట్టుపై నుంచి పడిన ఒక వ్యక్తి చాతీ పక్కటెముకల్లోకి వెదురుపుల్లలు చొచ్చుకుని వెళ్ళాయి. ఊపిరి తిత్తులు చెట్టూ గాయాలతో పొరలు దెబ్బ తిన్నాయి. శస్త్ర చికిత్స చేసి వెదురు పుల్లలను పూర్తి స్థాయిలో డాక్టర్ సాయిపవన్ తొలగించారు. వీటితో పాటు పలు ఆరుదైన చికిత్సలు చేయడాన్ని గమనించిన లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్సు ఆయనను విశిష్టమై శస్త్ర చికిత్స నిపుణునిగా నమోదు చేసింది.

# తిరుమల సమాచారం

## జనబాహుళ్యంలోకి సారంగపాణి కీర్తనలు

**- నూతన ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో టిటిడి ఛైర్మన్ భూమన, ప్రముఖ గాయని పి.సుశీల**




**తిరుమల, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** వేణుగోపాల స్వామి పై ప్రముఖ వాగ్గేయకారుడు సారంగపాణి అద్భుతమైన కీర్తనలు రచించి స్వరపరిచారని, మరుగున పడిన వాటిని జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. చిత్తూరుజిల్లా కార్వేటినగరం ప్రాంతంలో నివసించిన 17వ శతాబ్దానికి చెందిన కవి, కర్నాటక సంగీత స్వరకర్త సారంగపాణి పేరున నూతన ప్రాజెక్టును ప్రారంభించడం శుభపరిణామమన్నారు. వేణుగోపాలస్వామిని కీర్తిస్తూ సారంగపాణి తెలుగు, సంస్కృత భాషల్లో సుమారు 5వేల కీర్తనలు రచించారని, ప్రస్తుతం 500 కీర్తనలు మాత్రమే లభ్యమవుతున్నాయన్నారు. అందుబాటులో ఉన్న కీర్తనలను స్వరపరచడంతోబాటు నూతన కీర్తనలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఈ ప్రాజెక్టు కృషి చేస్తుందన్నారు. గాలిగోపురం, మోకాలిమెట్టు, ఏడోమైలు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నిత్య సంకీర్తనార్చన చేసేందుకు నిర్ణయించామన్నారు. గురువారం సాయంత్రం తిరుపతి శ్వేత భవనంలో ప్రముఖ సినీసంగీత కళాకారిణి, పద్మభూషణ్ డాక్టర్ పి.సుశీలతో కలిసి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి సారంగపాణి ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర స్వరపరిచిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ద్విపద శ్రీభాగవతం సిడిని ఆవిష్కరించారు. సారంగపాణి కీర్తనలు అమోఘమైనవని, వారిపేరున ఏర్పాటుచేసిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పి.సుశీల చెప్పారు. అనంతరం పలు మధురగీతాలను వినసొంపైన స్వరంతో ఆలపించి సభను ఆనందడోలికల్లో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో శ్వేత, తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు సంచాలకులు భూమన సుబ్రమణ్యంరెడ్డి, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, పలువురు సంగీత అభిమానులు పాల్గొన్నారు, సారంగపాణి కీర్తనలతో రెండు సిడిలను, వెంగమాంబరచనల నుండి ఎంపిక చేసిన గీతాలతో మరో రెండు సిడిలను త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు.

## హైందవ సనాతన సంస్కృతి పరిరక్షణకు భూమన తోడ్పాటు

**- పూర్వం ఆలయాల్లో దానాధికారిగా నేటి కరుణాకర్**

**- కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి**



**తిరుమల, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** హైందవ సనాతన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని, వేదధర్మాన్ని అనుసరిస్తూ మెండుగా సత్కార్యాలు నిర్వహించే మహద్భాగ్యం దక్కిందని కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతితెలిపారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీర్వాదంతో వచ్చిన అవకాశాన్ని కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్‌గా ధర్మప్రచారానికి వినియోగిస్తూ సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. సంప్రదాయ విద్యాబోధన చేసేందుకు ఉద్దేశించిన పాఠశాల నిర్మాణానికి టిటిడి ద్వారా స్థలం ఇచ్చారని తెలిపారు. పూర్వకాలంలో ఆలయాల్లో దానాధికారి ఉండేవారని, ఆ పాత్రను నేడు భూమన కరుణాకర్‌రెడ్డి పోషిస్తున్నారని కొనియాడారు. ఇటీవల తిరుమలలో జరిగిన ధార్మిక సదస్సులోకూడా సందేశాన్నిచ్చామన్నారు. తిరుపతిలో గంగమ్మ ఆలయాన్ని అద్భుతంగా పున:నిర్మించి, చంద్రశేఖరస్వామి పేరున తిరుపతిలో కొత్తమార్గానికి నామకరణం చేసి, తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరమాన్నారు. గురువారం తిరుపతి హరేరామహరేకృష్ణరోడ్డులోని కంచిమఠంలో కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి జన్మదినం వేడుకలను సాంప్రదాయంగా నిర్వహించారు. స్వామివారికి పండ్లు, వస్త్రాలు సమర్పించారు. సాక్షాత్తు శంకరాచార్యుల ప్రతిరూపంగా శంకర స్వరూపాన్ని అత్యంత గోప్పగా సామాన్య ప్రజల్లోకి తీసుకెళుతున్నారని, ప్రజలందరినీ సనాతన ధర్మంవైపు నడిపిస్తున్నారని భూమన తెలిపారు.

## తెప్పోత్సవాలకు తెప్ప తయారీ ఏర్పాట్లు

**తిరుమల, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈ ఏడాది మార్చి 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలకు స్వామివారి పుష్కరిణిలో తెప్ప తయారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి.



## రాష్ట్రంలో ఎస్పీ కార్యాలయం ఎఒల బదలీలు

**- రైల్వే ఎస్పీ కార్యాలయం కొత్త ఎఒగా సురేష్‌బాబు**



రైల్వే ఎస్పీ చౌడేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఏఓ సురేష్‌బాబు

**గుంతకల్లు రైల్వే, మార్చి 7 ప్రభాతవార్త** రాష్ట్రంలోని ఎస్పీ కార్యాలయాల్లో పని చేస్తున్న ముఖ్య పరిపాలన అధికారి (ఏఒ)లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రస్తుతం గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ముఖ్య పరిపాలన (ఏఒ) అధికారిగా పనిచేస్తున్న బి.శ్రీనివాస్‌రావును బాపట్ల ఎస్పీ కార్యాలయానికి బదిలీ చేయగా, ఆయన స్థానంలో కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న కె.సురేష్‌బాబును గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించారు. దీంతో ఆయన గుంతకల్లు రైల్వే ఎస్పీ కార్యాలయం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న శ్రీనివాసరావును బాపట్లకు బదిలీ కావడంతో ఆయన రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి మాట్లాడుతూ.. శ్రీనివాసరావు నిబద్ధతతో పనిచేసే వారిని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కొత్త ఏఒగా బాధ్యతలు చేపట్టిన కె.సురేష్‌బాబు మర్యాద పూర్వకంగా రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరిని కలిసినాంతరం బి.శ్రీనివాసరావు నుంచి ఆయన ఏఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐలు బి.నాగేష్‌బాబు, కె.సాయినాథ్, ఎం.రామాంజినేయులు, రైల్వే పోలీసు జిల్లా సంఘం అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, ఎఆర్ఎస్ఐలు బి.వెంకటరమణ, గోపి, ఎస్పీ కార్యాలయ సిబ్బంది, రైల్వే పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి కార్యకర్తలే బలం

## మృతుల కుటుంబాలకు అన్నివిధాల అండగా ఉంటాం..

## కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా..

## రూ.3లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందజేత



**తుగ్గలి, మార్చి 7, ప్రభాతవార్త** టిడిపికి ప్రాణంలాంటి కార్యకర్తలకు వారి కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకోవడానికి ఎంత దూరమైనా వెళ్తామని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. తమ కార్యకర్తలు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవడం తమ కర్తవ్యం అని అన్నారు. మృతుల కుటుంబాలకి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మీటే తాండ(బోరబండ తండా), కడుమకుంట్ల గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించారు. మీటే తాండ గ్రామంలో ఆ గ్రామ గిరిజన మాజీ ఎంపిటిసి రమావత్ లక్ష్మీభాయి, కడుమకుంట్ల గ్రామంలో వడ్డే చిన్నరాముడులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమ అరెస్టు చేయడంతో మనస్థాపానికి గురై మృతిచెందడం జరిగింది. అయితే కుటుంబాలను నారా భువనేశ్వరి పరామర్శించి మృతిచెందిన రమావత్ లక్ష్మీభాయి, వడ్డే రాముడుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలు స్వామి నాయక్, వడ్డే వెంకట గజపతి రాజు వడ్డే శ్రీనివాసుల కుటుంబాలను ఆమె ఓదార్చి ధైర్యం చెప్పి ఒక్కో కుటుంబానికి రూ.3లక్షలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ కెఈ శ్యాంబాబు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మాజీ జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, హేమ బిందు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ సిజి రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్‌రాముడు, శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, జిల్లా ఎస్‌టి సెల్ నాయకులు రాము నాయక్, వెంకటపతి, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి, బిసి సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ, సర్పంచ్ మస్తాన్‌తో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లపాడు సిఐపై సస్పెన్షన్ వేటు

**అమరావతి, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరుజిల్లా నల్లపాడు స్టేషన్ సిఐ రాంబాబుపై సస్పెన్షన్ వేటు పడింది.. వెంగళాయపాలెం గ్రామంలోని ఓస్థలం వివాదానికి సంబంధించి ఒక వర్గం ఇటీవల జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసింది. అనంతరం ఆయనపై ఉన్నతాధికారులు విచారణ జరిపారు. ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలపై అధికారుల నివేదిక ప్రకారం రేంజ్ ఐజి పాలరాజు సస్పెన్షన్ విధించారు.. ఇదిలా ఉండగా, రానున్న ఎన్నికల నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ పరిణామంపై పోలీసు వర్గాల్లో ఒకింత తీవ్ర చర్చనీయాంశమైంది.

# రాష్ట్రస్థాయి పోటీల్లో ఐదోస్థానం సాధించిన జెడ్డంగి ఆశ్రమ విద్యార్థినులు

**రాజవొమ్మంగి, మార్చి 7, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాల విద్యార్థినులు ఈనెల 6తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను చాటి ఐదోస్థానాన్ని సాదించారని ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ తెలిపారు. అల్లూరిజిల్లా పాడేరు కేంద్రంలో వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధిపై పోటీలు ఈనెల రెండో తేదీన జరిగాయి. ఈకార్యక్రమంలో జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల విద్యార్థినులయిన వీరబత్తుల చంద్రిక, బూసరి పోశమ్మలు ప్రతిభను చాటి జిల్లాలో రెండో స్థానాన్ని సాదించారు. విజయవాడలో జరిగినకార్యక్రమంలో "కీటకాలను నాశనం చేసే చెత్తబుట్ట" అనే ప్రదర్శనలో రాష్ట్రస్థాయిలో ఐదోస్థానం సొంతచేసుకున్నారు. సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు చేతులు మీదుగా విద్యార్థినులు చంద్రిక, పోశమ్ములు మెమొంటోలను అందుకున్నారు. విద్యార్థినులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటడానికి శిక్షణ ఇచ్చిన పిజికల్ సైన్స్ ఉపాద్యాయులు ఎస్.సత్యనారాయణరెడ్డి, ఎన్.యస్. ఉపాద్యాయురాలు కె.శ్రీదేవి, విద్యార్థినులను హెచ్‌ఎం శైలజ, ఉపాద్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం వారాతి శైలజ, వార్డెన్ కె.సత్యనారాయణమ్మ, కె.ఆర్. వినయ, టి.నూకరత్నం, వై.సుజాత, కె.కన్నయ్యమ్మ, కె.శాంతి, సత్యవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఐరాస మహిళాదినోత్సవ సదస్సుకు ఎపి నుంచి ఇద్దరు ప్రతినిధులు



కె.జయశ్రీరెడ్డి, నారమల్లి పద్మజ

**విజయవాడ, మార్చి7 ప్రభాతవార్తప్రతినిధి:** ఐక్య రాజ్యసమితి ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సుకు ఇద్దరు ప్రతినిధులుగా హాజరవుతున్నారు. ఏపీ మహిళా కమీషన్ సభ్యురాలు కె.జయశ్రీరెడ్డి, మహిళా- శిశు సంక్షేమ సలహాదారు నారమల్లి పద్మజలు మార్చి 11న నుంచి 22 వరకు జరిగే సదస్సులో వీరు పాల్గొంటారు. కమిషన్ ఆన్ స్టాటస్ ఆఫ్ ఉమెన్ కీలకంశంగా జరిగే ఈ సదస్సులో వీరు రాష్ట్రంలో సీఎం జగన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ద్వారా మహిళా సంక్షేమానికి జరుగుతున్న కృషిని వివరిస్తారు, వివిద దేశాల ప్రభుత్వాల బాధ్యులు, ఐక్యరాజ్య సమితి అనుబంధ విభాగాలు, ఎన్జీవోలు భారీ సంఖ్యలో ఈ సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు హాజరవుతున్న సందర్భంగా ఏపీ మహిళా కమీషన్ సభ్యురాలు కె.జయశ్రీరెడ్డి, మహిళా- శిశు సంక్షేమ సలహాదారు నారమల్లి పద్మజలు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అమ్మ గర్భంలో బిడ్డ నుంచి పండు ముసలి వయస్సు స్త్రీల వరకు, ప్రతి దశలోను మహిళల సమగ్ర అభివృద్ధి మీద ఎంత శ్రద్ధ చూపుతుందో సదస్సు లో వివరిస్తామన్నారు.

ఇందుకు సంబంధించిన ఒక డాక్యుమెంటరీని ప్రపంచదేశాల ప్రతినిధులతో పంచుకుంటామన్నారు. అన్నలా ఆదరించే నాయకత్వం ఉన్న సమాజాల్లో మహిళలకు ఆర్ధిక, సామాజిక, రాజకీయ, విద్యాసాధికారితలతో పాటు, దిశ ద్వారా భద్రత కుడా లభిస్తోందో తెలియజేస్తామన్నారు.

జగనన్న అమ్మఒడి వంటి స్కిమ్‌ను మిగతా సమాజాలు అనుసరించాలని, ఒక వైఎస్సార్ ఆసరా, చేయూత, 31లక్షల ఇళ్ళ స్థలాల పంపిణీ, 22లక్షల ఇళ్ళ నిర్మాణం, వీటితో పాటు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఇలా ప్రతి కార్యక్రమంలోను తల్లిపేరిట ప్రయోజనాలను బదలాయించటం ద్వారా గత అయిదేళ్ళలో ఏపీలో జరుగుతున్న మహిళా సాధికారిత విప్లవాన్ని ప్రపంచ దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.

## సిలికా సాండ్‌తో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**చిల్లకూరు, మార్చి 7, ప్రభాతవార్త** చిల్లకూరు మండలం ఏరూరు గ్రామానికి చెందిన మంచాల సనత్ కుమార్ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ, సృష్టికి గమనం మహిళ, సృష్టికి జీవం మహిళ, ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ లేకపోతే సృష్టి లేదు.. ఒక తల్లిగా, చెల్లిగా, అక్కగా, బిడ్డగా, ఒక గృహిణిగా, విద్యా, వైద్య, ఆరోగ్య, రక్షణ రంగాలలో ఒక ముఖ్య భూమిక పోషిస్తున్నటువంటి మహిళలందరికీ సిలికా సాండ్‌తో నా సైకత శిల్పం అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

## రాజకీయ కక్ష సాధింపుల్లో భాగమే పోలీసు సోదాలు

**- వైఎస్సార్సీ నాయకుల స్వార్ధానికి పోలీసులు పావులు**

**- జనసేన సిబ్బంది నివాసాలపై కారణాలు చెప్పకుండా సోదాలు**

**- న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం: జనసేన నేతలు**

**అమరావతి, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ సిబ్బంది నివాసిత ప్రాంతాలపై పోలీసులను చర్యలను జనసేన పార్టీ నాయకులు ఖండించారు. ఈ వ్యవహారంలో తాడేపల్లి ప్యాలెస్ కుట్రను పోలీసులు అమలుచేశారని పార్టీ సిబ్బందిపై అక్రమ కేసులు బనాయచించి భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలుచేశారని అన్నారు. గురువారం పార్టీ కేంద్ర కారానయలయంలో మీడియాతో మాట్లాడారు.. ఈసందర్భంగా చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలీసులను వైకాపా నాయకులు కిరాయి మూకలుగా మార్చేశారన్నారు. వారి రాజకీయ కక్షసాధింపులకు పోలీసులను పావులుగా వాడుకుంటున్నారని అన్నారు. మంగళగిరి ప్రాంతంలోజనసేన పార్టీకి పనిచేసే సిబ్బంది నివసించే అపార్ట్‌మెంట్‌లో పోలీసులు అక్రమంగా చొరబడి ఎలాంటి కారణం చెప్పకుండా సోదాలు చేయటం, భయభ్రాంతులకు గురిచేయటం అప్రజాస్వామికం అని అన్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నయూబ్ కమాల్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, రాష్ట్రకార్యదర్శి అమ్మిశెట్టి వాసు, నేతలు బేతపూడి విజయ శేఖర్, బోని పార్వతినాయుడు, ఆళ్ల హరి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం సభకు సర్వం సిద్ధం - తుదిదశలో అభ్యర్థుల ఎంపిక

**- భవిష్యత్ ప్రణాళికను సిఎం ప్రకటిస్తారు: విజయసాయి రెడ్డి**



**అద్దంకి, మార్చి 7, ప్రభాతవార్త** సిద్ధం సభకు సర్వ సిద్ధమైనదని రాజ్యసభ్యులు విజయసాయి రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడు వద్ద సిద్ధం సభ కొరకు జరుగుతున్న ఏర్పాట్లును వైసిపి నాయకులతో కలిసి విజయసాయి రెడ్డి పరిశీలించారు. సిద్ధం సభకు సర్వ సిద్ధం చేశామని, ఇదే ఆఖరి సిద్ధం సభ అని ఈ సభలో మా నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన 5ఏళ్ళ పాలనలో చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని వివరిస్తారని వెల్లడించారు. రాబోయే 5 సంవత్సరాలలో చేయబోయే కార్యక్రమాలను కూడ ప్రకటిస్తారని, ఈ ఆఖరి సిద్ధం సభకు ప్రజలనుండి అపూర్వ స్పందన వస్తుందని అన్నారు. సభకు సిద్ధం చేసిన 100 ఎకరాలతోపాటు దానికి ఆనుకొని మరొ 100 ఎకరాలను సభకు వచ్చే ప్రజల కొరకు సిద్ధం చేశామని అన్నారు. సిద్ధం మహాసభకు ముందుగా పోటీచేసే మా పార్టీ అభ్యర్థుల ఎంపిక కూడ పూర్తి కావచ్చిందని అని వివరించారు. సభలో మా మ్యానిఫెస్టో కూడ మా నాయకుడు వివరించనున్నారు. సభని విజయవంతం చేసేందుకు బూత్ లెవల్ కమిటీలు కూడ ఏర్పాటు చేసి, ప్రతి బూత్‌కు 15మందిని ఎంపిక చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రకటించిన మ్యానిఫెస్టోలోని వాగ్దానాలను ఇప్పటికే 99శాతం మా నాయకుడు అమలు చేసి చూపించాడని ఆయన అన్నారు. రాష్ట్రంలో 87శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందజేశామని, అభివృద్ధి ద్వారానే ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని, ఎపి తలసరి ఆదాయం పెరుగుతుందని ఆయన వివరించారు. కోస్టల్ ప్రాంతంలో రామాయపట్నం పోర్టును రికార్డు టైంలో పూర్తి చేశామని, అదే విధంగా రాష్ట్రంలో సి పోర్టులు కూడ పూర్తి చేశామని అన్నారు. ఎన్నో పారిశ్రామిక సంస్థలు కూడ పెట్టుబడులు పెడుతున్నాయ అన్నారు. బిసిలకు వైసిపి పెద్ద పీట వేసిందని, బిసి, ఎస్.సి. ఎస్‌టి మైనార్టీలకు 80శాతం పదవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆయన పెర్కొన్నారు. మార్చి 13,14, లేదా 15 తేదిలలో ఎన్నికల ప్రకటన రావచ్చు అని ఏది ఏమైనా రాష్ట్రంలోని 25 పార్లమెంటు 175 అసెంబ్లీ స్థానాలలో వైసిపి అభ్యర్థులు గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైనాట్ 175 అనేది చివరి సిద్ధం సభ ద్వారా చూపిస్తామని అన్నారు. పొత్తుల కోసం వెంపర్లాడే పార్టీలు టిడిపి, జనసేన అని అన్నారు. మా ముఖ్యమంత్రిని చూపించి ఓట్లు అడుగుతాం, అభ్యర్థులను వేరేచోటికి మార్చినంత మాత్రాన మా పార్టీకి ఎటువంటి నష్టం లేదని, మహిళల రక్షణ కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రత్యేక రక్షణ చట్టాలు తెచ్చామని ఆయన వివరించారు.

## అర్హులైన విఆర్వోలకు పదోన్నతి కల్పించాలి: భూపతిరాజు రవీంద్రరాజు



సిసిఎల్ఏ సెక్రటరీ ఎఫ్ఎసి కె.వెంకటరమణారెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, మార్చి 7, ప్రభాత'వార్త' :** ఏపి విఆర్వో సంఘ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, నర్సాపురం డివిజన్ అధ్యక్షులు సత్తిబాబు'లు మంగళగిరి సిసిఎల్ఎ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ సెక్రటరీ, సిసిఎల్ఎ సెక్రటరీ, ఎఫ్ఎసి కె వెంకటరవణారెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులు అర్హులైన విఆర్వోలతో అడ్‌హక్ పద్ధతిలో పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రేడ్ విఆర్వోల సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తప్పనిసరిగా విఆర్వో సమస్యలు పరిష్కరిస్తానని సెక్రటరీ హామీ యిచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు వెల్లడించారు.

వార్త

మన శక్తియుక్తుల్ని మానవ
కళ్యాణానికి వినియోగించాలి. వినాశనానికి కాదు

-షేక్స్పియర్

# మాటల్లోనే మహిళా రక్షణ?

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సంస్కారం, సభ్యత మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. అందుకు జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళల రక్షణకోసం పాలకులు ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని నిబంధనలు విధించినా చర్యలు తీసుకొని దోషులను న్యాయస్థానాలముందు నిలబెట్టి శిక్షలు విధించినా ఇవేమీ ఆగడం లేదు. యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇందుకు చట్టమన్నా, దాన్ని అమలు చేసే అధికారులన్నా భయభక్తులు లేకపోవడం ఒక కారణం కాగా, మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరొక కారణం. ఆ మత్తులో ఉన్నప్పుడు వారుఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. ముక్కుపచ్చలారని మూడేళ్ల పసికందును కామంతో కళ్లుమూసుకుపోయిన ఒక కామాంధుడు అత్యాచారం చేసిన సంఘటన అప్పట్లో సంచలనం రేపింది. న్యాయస్థానం ఆ కిరాతకుడికి ఉరిశిక్ష విధించింది. మరొకచోట ఇంటిబయట ఆడుకుంటున్న చిన్నారిని చాక్లెట్లు ఇస్తానని నమ్మించి తీసుకువెళ్లి అత్యాచారం చేసి ఆ తర్వాత విషయం బయటపడుతుందని ఏకంగా ఆ పాపను హత్య చేసిన సంఘటన ఒకటి గతంలో వెలుగుచూసింది. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు రానురాను పెరిగిపోతున్నాయి. మహిళలపై గంటకు దాదాపు యాభై నేరాలు నమోదవుతున్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. మొన్న మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగర వీధుల్లో జరిగిన దారుణం దేశవ్యాప్తంగా కలవరం సృష్టించింది. సమాజం ఎటు పోతున్నది? ఈ దారుణాలకు అంతం లేదా అన్నట్టుగా యావత్ భారత్ ఉలిక్కిపడింది. ఒంటినిండా నెత్తురు కారుతున్న గాయాలతో పన్నెండేళ్ల బాలిక అక్కడ అర్ధనగ్నంగా ఏడుస్తూ కాపాడమని అర్థిస్తుంటే అక్కడి స్థానికుల మనసులు కరగలేదు. కిరాతకుల లైంగిక దాడితో శరీరమంతా పుండైన దేహంతో తనను కాపాడే దేవుడి కోసం ఆ చిన్నారి దాదాపు ఎనిమిది కిలోమీటర్లు నడిచి వచ్చిఅర్థించినా ఆదుకునేవారే లేకుండాపోయారు. చేయూతనిచ్చేందుకు ఒక్కరు ముందుకు రాలేదు. చివరకు ఓ ఆశ్రమంలోని పూజారి ఆ పసిపిల్లను కాపాడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత పోలీసులు రంగప్రవేశం చేసి కిరాతకుడిని అదుపులోకి తీసుకున్నారు. కానీ సర్వం కోల్పోయిన ఆ బాలిక గంటల తరబడి వీధుల్లో నడుచుకుంటూ సహాయం కోసం అర్థిస్తుంటే చూస్తూ నిలబడ్డారే తప్ప కనీసం మంచినీళ్లు ఇవ్వడానికి కూడా ముందుకు రాలేదంటే ఏమనుకోవాలి. ఇలాంటి సంఘటనలు దేశంలో ఎన్నో జరుగుతున్నాయి. కొన్ని కేసుల్లో జైళ్లకు పంపుతున్నారు. తీవ్రమైన శిక్షలు వేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కానీ ఇవేమీ ఆగడం లేదు. మొన్న ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏడోతరగతి చదువుతున్న పాప మృతదేహం ఇంటిదగ్గర పొదల్లోపడి ఉంది. ఆ కుటుంబానికి చెందిన సన్నిహితుల్లో ఒకరు ఆ చిన్నారిపై ఈ ఆకృత్యానికి ఒడిగట్టి చంపేసినట్లు చెబుతున్నారు. మహిళలపై హింసకు చరమగీతం పాడాలనే ఉద్దేశ్యంతో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు అనేకచట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. అయినా సమాజంలో లక్షలాదిమంది మహిళలు, బాలికలు రకరకాల హింసలకు గురవుతున్నారు. ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనే. ఉన్నత చదువులు చదివినవారు కూడాఇలాంటి నేరాలకుపాల్పడుతుండడం దురదృష్టకరం. కాలేజీలు, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు వేధింపులుఅంతకంతకు పెరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో అవి భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గత రెండు, మూడు నెలలుగా తెలుగు రాష్ట్రాల్లోనే ఎందరో అమాయక యువతులు ఈ వేధింపులకు బలైపోయారు. అసలు చాలా కేసులు పోలీసుల రికార్డుల్లోకి ఎక్కడంలేదు. ఏ యువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడానికి సాహసించడం లేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువు చేయడం సాధ్యమయ్యేపనికాదని ఒకవేళ అన్నీ సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు ఆగిపోతాయని ఏఆడపిల్ల నమ్మేపరిస్థితుల్లో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే పోలీసు స్టేషన్‌కు వెళుతున్నారు. అందుకే చాలా సంఘటనలు వెలుగు చూడడం లేదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన విద్యావిధానంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి వేలసంఖ్యలో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో కానీ, ఇతర ఏ రంగాల్లోనైనా ఎవరికి తీసిపోనివిధంగా తెలుగు రాష్ట్రాల గౌరవ ప్రతిష్టలకు ప్రపంచపటంలో ప్రత్యేకస్థానం సంపాదించి పెడుతున్నారు. ఇంకొకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలు, మంచి, చెడులను పట్టించుకోకుండా మద్యం, మాదకద్రవ్యాల మత్తులో తూగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ సంఖ్య అంతకంతకు పెరగడం ఆందోళన కలిగించేఅంశం. దీనిని నివారించే బాధ్యత అటు పాలకులపైన, ఇటు సమాజంపైన కూడా ఉంది. చట్టాలు చేయడంతోనే సరిపోదు. రాజకీయాలకుఅతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూకలిసికట్టుగా కృషిచేయాల్సిన తరుణమిది.



పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.

ఆస్కార్ వైల్డ్



ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## విలువలకు ప్రాధాన్యత ఇవ్వండి

**ఎంపీలు** డబ్బులు తీసుకొని పార్లమెంటు వ్యవవహారాల్లో పాల్గొనడంచట్టవిరుద్ధం అని1994నాటి పివికేసును తిరగరాస్తూ సుప్రీం ఇచ్చిన తీర్పుసమర్థనీయం. ఇంతకుమునుపు వాళ్లకు రక్షణ కల్పించడం చట్టం ముందు అందరూ సమానులు అనే భావనకు కళంకంగా ఉండిన మొన్నటి తీర్పుతో ఆభావనకు సార్థకత ఏర్పాటు అయింది. ఎందుకంటే పార్లమెంట్ సభ్యులు కూడా భారత రాజ్యాంగానికి సమానత్వానికి కట్టుబడి ఉండాలి అని ఈతీర్పుతో చెప్పినట్టుఅయింది. మరిమునుపటి తీర్పును తిరగ రాయొచ్చు అంటే ఒక్కొక్క విషయానికి సుదీర్ఘ వివరణ ఇస్తూ రోజుకొక కొత్తపాటను నేర్చుకోవడానికి సుప్రీంకోర్టు ఏమి మినహాయింపు కాదు. మొత్తంగా ఈతీర్పును తప్పును ఒప్పు చేసేదిగా కాకుండా వ్యక్తుల, వ్యక్తి పదవి కన్నా భారత దేశ రాజ్యాంగ విలువలను, దానికి మూలం అయిన ప్రజల కోణంలో వచ్చిన తీర్పుగా దాన్ని గుర్తించాలి.

-భారత అవినాష్, జనగామ

## రైతన్న దశ మారేదెప్పుడు?

**యావత్** దేశానికి పట్టెడు అన్నంపెట్టేవాడు రైతన్న. అయితే నిత్యం వ్యవసాయరంగంలో ఎన్నోఆటుపోట్లు ఎదుర్కొంటూ ఏటికిఎదురీతూనే ఉంటాడు. వ్యవసాయ కూలీల రోజువేతనాలు రోజురోజుకు అంతకంతకు పెరిగిపో వడం, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం, తమ పొలంపై పెట్టుబడులు పెట్టలేకపోవడం, పంటలకు వేసే మందులు, విత్త నాలు విత్తే సమయంలో వాటిధరలు విపరీతంగా ఉండటం, ఎన్నో కారణాలతో ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ రంగంలో నిలువలేకపోతున్నారు.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

## అతిథి గృహాలను నిర్మించాలి

పాత మండల కేంద్రాలలో అతిథి గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. అతిథి గృహాల నిర్మాణం అవశ్యకతను గుర్తించాలి. జిల్లాస్థాయి అధికారులు, మంత్రులు వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి ఈ అతిథి గృహాలు ఉపయోగపడతాయి. ఇలా అమాత్యులు అతిథిగృహాల దగ్గర ఉన్న సమయంలో ప్రజలు తమ సమస్యలు సైతం విన్నవించుకోవచ్చు.

-కె. అరుణ్, జోగులాంబ, గద్వాల జిల్లా

## కనీస అవసరాల కొరత

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీససౌకర్యాలు కరవవుతున్నాయి. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా, అన్ని వేళలా రోగులకు సేవలందించేందుకుతగిన వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయడం మంచిదే కానీ సామాన్యులను నిత్యం పట్టిపీడించే వివిధ రకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీలో స్థానం లేకపోవడం ఎంతో దురదృష్టకరం. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రులను అన్ని విధాల మెరుగుపరచడం తప్పమరోదారి లేదు. అప్పుడే రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య సేవలు సంపూర్ణంగా అందుతాయి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## రాక్షసక్రీడ జూదం

**జూదాన్ని** వదిలించుకోకపోతే మనవాళి కోరి కోరి పతనావస్థను కొని తెచ్చుకున్నట్లే. ఒక విధంగా చెప్పాలంటే జూదం అనేది మన జీవితాలకు ఓ మరణదండన వంటిది. పొరపాటున జూదం అనే ఉచ్చులో చిక్కుకున్నామంటే మన బతుకులు ఇక కుక్కలు చింపిన విస్తరే. అటు డబ్బు గుల్ల, ఇటు కీర్తి ప్రతిష్టలు మసకబారడం తథ్యం. జూదంమానవాళిపాలిట ఓ నరకరూపం. ఒక్కసారి జూదానికి బానిసలు అయ్యామో మన బతుకులు ఒక అరణ్యరోదనే. జూదం అనేది ఓ పైశాచిక వ్యసనం. జూదం మన కుటుంబాలలో నిప్పులు పోసే ఓ రాక్షస క్రీడ. జూదం అంటే కోడి పందాలు కావొచ్చు, క్రికెట్ బెట్టింగ్స్ కావొచ్చు. ప్లేయింగ్‌కార్డ్స్, రమ్మీ ఆడటం కావొచ్చు. ఏదైనా మనకు ఒక ఉరితాడు వంటిదే. జూదం జోలికి వెళ్లని వాడి జీవితం ధన్యం.

-బి. మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

## రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

**సుమారు** నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానంచేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది. ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాదిప్రయాణికులు తూర్పుప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా, బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామర్లకోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి.

-జి. సుధాకర్, కాకినాడ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మహిళా ప్రపంచం అభివృద్ధికి ఉషోదయం

*128వ రాజ్యాంగ సవరణ ఆమోదం వలన రాబోవు కొద్ది సంవత్సరాల్లో భారతీయ మహిళలకు చట్టసభల్లో గౌరవనీయమైన స్థానం లభించనున్నది. తమకందివచ్చిన మహత్తర అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని మహిళా సాధికారతకు నిజమైన నిర్వచనం చేకూర్చేందుకు కృషి చేయాలి. వక్తిగత లబ్ధికోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసం మహిళలు తమ రాజకీయ అధికారాన్ని వినియోగించాలి. తోటి మహిళలను ప్రోత్సహించాలి. తమ రాజకీయ ఎదుగుదలను సమాజహితంతో ముడిపెట్టాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ వివక్షతకు తావులేని సమాజ నిర్మాణానికి దోహదం చేయాలి.*



సుంకవల్లి సత్తిరాజు

పంతొమ్మిదోవ శతాబ్దంలో జరిగిన అనేక ఉద్యమాలు 20వ శతాబ్దంలో అనేక మలుపులు సంతరించుకుని మహిళల హక్కుల కోసం, సమానత్వం కోసం నినదించడం జరిగింది. ఉత్తర అమెరికా, యూరప్ దేశాల్లో జరిగిన అనేక శ్రామిక ఉద్యమాలు మహిళా ఉద్యమాలకు పునాది వేశాయి. మహిళల ప్రాధాన్యతను చాటిచెప్పాయి. మొట్టమొదటి మహిళా దినోత్సవం అమెరికాలో జరిగింది. ఇతర దేశాలు దీనినిస్ఫూర్తిగా తీసుకుని, మహిళలను గౌరవించే ప్రక్రియలో భాగంగా మహిళా దినోత్సవాలను జరుపుకుంటున్నాయి. 1975వ సంవత్సరం నుండి ఐక్యరాజ్య సమితి ప్రతియేటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయమహిళా దినోత్సవం జరపాలని ప్రపంచదేశాలకు సూచించింది. భౌతిక పరమైన లింగభేదం తప్ప, నిజంగా స్త్రీ పురుషులిరువురూ అన్ని విషయాల్లో సమానమే. పురుషులతో సమానంగా అవకాశాలు కల్పిస్తే, మహిళలు అన్నిరంగాల్లో రాణించగలరని చెప్పడానికి ఎన్నో ఉదంతాలున్నాయి. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అణగదొక్కడం వలన అనేక శతాబ్దాల పాటు పురుషుల నీడలో స్త్రీలు మనుగడ సాగించవలసి వచ్చింది. స్త్రీ హక్కులను అణచివేసి, వారిని మానసికంగా హింసించి, కేవలం ఇంటికే పరిమితం చేసిన పురుషాధిక్యప్రపంచంనేడు నెమ్మదిగా తన ఆలోచనలను మార్చుకుంటూ, మహిళల ఎదుగుదలకు ప్రోత్సాహమివ్వడం శుభపరిణామంగా భావించాలి. ప్రపంచ జనాభాలో మహిళల జనాభా 49.5 శాతంగా ఉంది. భారతదేశ జనాభాలో మహిళల శాతం 48.5 శాతంగా ఉంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే నివేదిక ప్రకారం భారతదేశంలో ప్రతి వెయ్యిమంది పురుషులకుగాను 1020 మంది స్త్రీలు ఉన్నట్టు అంచనా. స్త్రీ జనాభా అంతరించి పోతుందనుకున్న దశలో మన సమాజంలో స్త్రీలపట్ల పురుషుల ఆలోచనా సరళిలో నెమ్మదిగా మార్పురావడం ఆహ్వానించదగ్గ పరిణామం. మారుతున్న ప్రపంచ పరిణామాల నేపథ్యంలో గతంలో పోల్చిచూస్తే మహిళల జీవితాల్లో చాలావరకు మెరుగుదల కనిపించిందని చెప్పాలి. అయినప్పటికీ మూర్ఖచాంధస భావజాలం కొన్నిదేశాల్లో మహిళలను పట్టిపీడించడం దురదృష్టకరం. మహిళలను అణగదొక్కడమే కాకుండా కనీసం మహిళలు మానవజాతిలో ఒక భాగమన్న స్పృహ కూడా లేకపోవడం అమానుషత్వం. అఫ్ఘానిస్థాన్, సిరియా, యెమన్, పాకిస్థాన్, సూడాన్ లాంటి దేశాలు మహిళలకు అత్యంత ప్రమాదకరమైన దేశాలుగా పరిగణింపబడుతున్నాయి. యూరోపియన్ దేశాలు మహిళలకు అత్యంత అనుకూలమైన దేశాలుగా కొన్ని నివేదికల వల్ల అవగతమవుతున్నది. నార్వే, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, స్వీడన్, డెన్మార్క్, నెదర్లాండ్, లక్సెంబర్గ్, ఆస్ట్రియా, యు.కె లాంటి దేశాలు మహిళల విషయంలో సమానత్వభావన, సానుకూల దృక్పథం కలిగి మహిళల ప్రగతికి అత్యంత అనుకూలమైన వాతావరణం గల దేశాలుగా పేరొందాయి. సౌదీ అరేబియాలో మహిళల పట్ల మహిళల హక్కుల పట్ల వివక్షత కొనసాగడం దురదృష్టకరం. మనదేశంలో ఆది నుంచి ఆడవారిని గౌరవించే సాంప్రదాయముంది. అయితే నాటి సమాజంలో వేళ్లూనుకున్న కొన్ని సాంప్రదాయ, సామాజిక రుగ్మతల ఫలితంగా మహిళలు అనేక నిర్బంధాలను, హింసను అనుభవించిన మాట కాదనలేని కఠినసత్యం. అయితే నేటి ఆధునికయుగంలో మహిళలు, తమ మేధస్సుతో శక్తిసామర్థ్యాలతో ఎన్నో రంగాలను శాసించగలుగుతున్నారు. అయినప్పటికీ గతకాలం నాటి అవశేష జాఢ్యాలు మహిళల పట్ల తమ దానవ ప్రవృత్తిని కొనసాగిస్తున్నాయి. నాటి సతీసహగమన దురాచారం ఎంతో ఎంది సంఘ సంస్కర్తల కృషితో అంతమైనా వేరే రూపంలో స్త్రీలపై అరాచకాలు విశృంఖలంగా కొనసాగుతున్నాయి. స్త్రీలపై సాగే దమనకాండ రూపాంతరం చెందింది. నిరక్షరాస్యత ప్రబలంగా ఉండి, మంచేదో, చెడేదో తెలియని నాటికాలంలో స్త్రీ విద్యను అపరాధంగా



నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

భావించే సాంప్రదాయసమాజంలో బలంగాఉన్న కాలంలో కూడా ఇప్పుడు జరుగుతున్న పాశవిక సంఘటనలు జరిగి ఉండవేమో అనిపిస్తున్నది. స్త్రీ, పురుష లింగ వివక్షత నశించి అందరూ విద్యావంతులుగా మారుతూ, అన్ని రంగాల్లో, మహిళలు పురుషులతో సమానంగా, కొన్నిసందర్భాల్లో పురుషులకంటే మిన్నగా రాణిస్తున్నారు. విద్యావేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా, వ్యాపార, సినీ, రాజకీయ రంగాల్లో మహిళలు విశేషంగా రాణిస్తున్న నేపథ్యంలో ఇంకా స్త్రీలపై అరాచకాలు కొనసాగడం అనాగరికం. ఎందుకిలా జరుగుతున్నది? మహిళలపై సాగే ఆధునిక హింసాకాండకు ముగింపు లేదా? ప్రేమల పేరుతో వంచించడం, హింసించడం, వేధించి హత్మార్చడం వంటి వేటాడే మృగాల సంస్కృతికిప్రేరణఏమిటి? లైంగిక వాంఛల పేరుతోసాగే రాక్షసత్వం ఎందుకు ప్రబలిపోతున్నది? ఉన్మాదులుగా మారి, ఉగ్రరూపం ప్రదర్శిస్తూ, స్త్రీలను బలవంతంగా లొంగదీసుకోవడం, వీలుగాకపోతే పాశవికంగా అత్యాచారాలకు ఒడిగట్టడం, నిజం తెలుస్తుందన్న నెపంతో కిరాతకంగా చంపడం, చంపడంలో కూడా పైశాచిక ఆనందం పొందడం వంటి కానరాని, వినరాని భయానక సంఘటనలు నేటిఆధునిక వ్యవస్థలో కొనసాగడం తిరోగమనమా? పురోగమనమా? విద్యాలయాల్లో చోటు చేసుకుంటున్న సంఘటనలు అత్యంత ఆందోళనకరంగా ఉంటున్నాయి. నిజానిజాలు పూర్తిస్థాయిలో వెలుగులోకి రావడం లేదు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నంత మాత్రాన అన్యాయం సమసిపోదు. అవమానాలు, వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారి ఆత్మలకు శాంతి కలగాలంటే ఆత్మహత్యలకు, హత్యలకు కారణమవుతున్న కఠిన కర్కశ పాషాణ సదృశమైన కిరాతకులకు కఠిన దండన అవసరం. ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు చేసినా, రాజ్యాంగంలో ఎన్ని సవరణలొచ్చినా, ప్రజల్లో ఐక్యత కొరవడిన కారణంగా చట్టాలను సైతం నిర్వీర్యం చేసే చీకటి వ్యవస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. స్త్రీలపట్ల చులకన భావనతో వారిని ఆర్థికంగా ఎదగనీయకుండా అన్నిరంగాల్లో అణగదొక్కేపురుషాధిక్య ప్రపంచాన్ని ధిక్కరిస్తూ ఎంతో మంది మహిళామణులు సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, విద్య, వ్యాపార, విజ్ఞాన సాంకేతిక రంగాల్లో ప్రవేశించి తమ నైపుణ్యంతో ప్రపంచాన్నేశాసిస్తూ వివిధరంగాల్లో సాధికారత దిశగా పయనించడం నడుస్తున్న చరిత్రలో చోటు చేసుకుంటున్న మహిళల ప్రతిభాపాటవాల ప్రగతికి సంబంధించిన పరివర్తనా క్రమం. ప్రపంచంలో పురుషాధిక్యత ప్రబలంగా ఉన్న రోజుల్లోనే సిరిమావో బండారు నాయకే శ్రీలంక ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, ప్రపంచంలోనే మొదటి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించడం జరిగింది. ఆచారాలు, సాంప్రదాయాలు స్త్రీ వివక్షత కొనసాగుతున్నకాలంలోనే ఇందిరాగాంధీ తొలి భారత మహిళా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, నెహ్రూ తర్వాత అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసి, అలీనోద్యమంలో కీలకభూమిక నిర్వహించి, ప్రపంచంలో అతిశక్తివంతమైన మహిళగా చరిత్రలో సుస్థిరమైన స్థానం సంపాదించారు. భారతదేశంలో భారత రత్న అవార్డు పొందిన తొలి మహిళ ఇందిరాగాంధీ. కరుడు గట్టిన చాంధసవాద దేశాల్లో సైతం మహిళలు రాజకీయరంగంలో విజయకేతనం ఎగురవేశారు. పాకిస్థాన్‌లో బెనజీర్ భుట్టో, బంగ్లాదేశ్‌లో బేగం ఖలీదా జియా, షేక్ హసీనాలు మహిళా ప్రధానులుగా తమ సత్తా నిరూపించారు. శ్రీలంకలో దివంగత చంద్రికా కుమారతుంగ తనదైన శైలిలో పాలన సాగించి మహిళల సత్తా నిరూపించారు. స్వాతంత్ర్యం సిద్ధించినా సైనిక పాలనలో మగ్గిపోతున్న మయాన్మార్‌లో ప్రజాపాలన కోసం విశేష కృషి చేసి, సుదీర్ఘకాలం రాజకీయఖైదీగా ఉండి, తిరిగి గృహనిర్బంధానికి గురైన ఆంగ్‌సాన్ సూకీ పోరాటం రాబోవు తరాలమహిళలకు స్ఫూర్తి. భారతదేశంలో మహిళల జీవితంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మహిళలకు కేంద్ర, రాష్ట్ర చట్టసభల్లో ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇందుకు చక్కని ఉదాహరణ. 128వ రాజ్యాంగ సవరణ ఆమోదం వలన రాబోవు కొద్ది సంవత్సరాల్లో భారతీయ మహిళలకు చట్టసభల్లో గౌరవనీయమైన స్థానం లభించనున్నది. తమకందివచ్చిన మహత్తర అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని మహిళా సాధికారతకు నిజమైన నిర్వచనం చేకూర్చేందుకు కృషి చేయాలి. వక్తిగత లబ్ధికోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసం మహిళలు తమ రాజకీయ అధికారాన్ని వినియోగించాలి. తోటి మహిళలనుప్రోత్సహించాలి. తమ రాజకీయ ఎదుగుదలను సమాజహితంతో ముడిపెట్టాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ వివక్షతకు తావులేని సమాజ నిర్మాణానికి దోహదం చేయాలి.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

సింగంపల్లి శేషసాయి కుమార్

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలబడిందంటే ఆ ఘనత కేవలం ఒకే ఒక్కరికి మాత్రమే దక్కుతుంది. వారే ఓటరు. ఓటరు ప్రజాస్వామ్యానికి వెన్నెముక, ఓటరు లేని ప్రజాస్వామ్యం అసలు ఊహించలేం. కాదు అది ప్రజాస్వామ్యం అని అనిపించుకోదు. ఎన్నికలు జరిగి ఒక మంచి నాయకుడిని ఎన్నుకొని స్థానిక సమస్యలు పరిష్కరించుకోవడం మొదలు పెట్టి, వారి ద్వారా శాసనాలు చేయించి మంచి పరిపాలనతో వాటిని ఆచరణలో పెట్టించి, సమాజాన్ని అభివృద్ధి చేయడమే మన ప్రధాన ఎజెండా. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికలు మొదలు, స్థానిక సంస్థలు మొదలైన అన్ని ఎన్నికలలో కూడా ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. భారతదేశంలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ లింగ, జాతి, ప్రాంత, వివక్ష లేకుండా ఓటరుగా నమోదు కావచ్చు. ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్య నిర్మాణానికి పునాది వంటిది. ఓ రెండు, మూడు దశాబ్దాల క్రితం వరకు ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాలలో ఒక పండుగ వాతావరణంలో ప్రజలు స్వచ్ఛందంగా సహకరించేవారు. ఓటు వేయడానికి పల్లెలోని ఎవరిదో ఒక వాహనాన్ని సిద్ధం చేసి ఉంచేవారు. వయో వృద్ధులను, వికలాంగులను చేతులతో మోసుకెళ్లి మరీ ఓటు హక్కు వినియోగించేలా చేసేవారు. కానీ కాలక్రమంగా భారత ఎన్నికల సంఘం వారు ఓటు హక్కు వినియోగంపై అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ఓటు ప్రాముఖ్యతను అనునిత్యం క్షేత్రస్థాయిలో తెలియచేసి ఓటర్లలలో చైతన్యం కలుగ చేసింది. ప్రతి కళాశాలలో కూడా ఓటు హక్కు నమోదు, ఓటు వినియోగంపై కార్యక్రమాలు నిర్వహించి తద్వారా యువ ఓటర్లలో చైతన్యం కలిగిస్తోంది. అనేక సామాజిక మాధ్యమాల ద్వారా, ప్రజా ప్రసార సాధనాల ద్వారా ఓటు హక్కు వినియోగంపై వివిధ ప్రక్రియలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటింగ్ శాతం పెరుగుదలకు చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తోంది. భారత ఎన్నికల సంఘం ఓటరుకు సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తోంది. ఓటరు ఓటువేయడానికి కావలసిన కనీసమౌలిక సదుపాయాలు కల్పించి ఓటు హక్కు వినియోగానికి చక్కని చర్యలు చేపట్టింది. దీని వలన ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం శ్రద్ధవహిస్తాడు. వయో వృద్ధులకు, పూర్తిస్థాయి అంగవైకల్యం గలవారికి ప్రత్యేకశ్రద్ధ వహించి వారి కోసం పోలింగ్ కేంద్రాలలో శాశ్వత ర్యాంపులు నిర్మించడమే కాకుండా ఈసారి నుంచి వారిని గుర్తించి వారి నుండి వచ్చే అభ్యర్థనలను పరిశీలనలోకి తీసుకొని ఇంటి వద్దకే ఓటు హక్కు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. భారత ఎన్నికల సంఘం వారు చేపట్టే ప్రతి కార్యక్రమం ఎంతో పారదర్శకంగా నిజాయితీగా ఉంటుంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రంలో కూడా నిర్దిష్ట సంఖ్యలో ఓటర్లు ఉండేలా చూసి వారికి ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ అధికారిని నియమించి వారి ద్వారా ప్రతి ఒక్క ఓటరుకు గల సందేహాలు నివృత్తి చేయడం, సలహాలు ఇవ్వడం, సహాయం చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి ఎన్నికలకు ఒక మంచి ఆయువుపట్టు వంటి ఓటర్ల జాబితను అందరికీ అందుబాటులో ఉండేటట్లు చేసి అందులోని లోటుపాట్లను నిరంతరం సునిశిత దృష్టితో పరిశీలించి వాటిని మార్పులు చేర్పులు చేపట్టడం ఒక మంచి కార్యక్రమంగా భావించవచ్చు. సాంకేతికత బాగా పెరిగిన నేపథ్యంలో ఓటర్లకు మరింత చేరువగా ఎన్నికల ప్రక్రియను చేరవేయడానికి ఎన్నికల సంఘం వారు అనేక ప్రత్యేక మొబైల్ అప్లికేషన్లు తీసుకొని వచ్చారు. ఓటర్స్ హెల్ప్‌లైన్ యాప్, సక్షం యాప్ వికలాంగుల, పివిడబ్ల్యు ఓటర్ల సహాయం కోసం, ఎన్నికల సమయంలో జరిగే అక్రమాలు, అవకతవకలను నిరంతరం నిశితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడానికి మరికొన్ని యాప్‌లు ఉన్నాయి. ఎన్నికల సంఘం వారు ఎన్నికల కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఓటర్లుగా మనలో కూడా స్వచ్ఛందంగా మార్పు రావాలి. సరైన పోలింగ్ ప్రక్రియ జరిగినప్పుడే ప్రజాస్వామ్యం గట్టిపడి మంచి జరగడానికి అవకాశం ఉంటుంది.

# చట్టం ముందు అందరు సమానులే

డి.జె.మోహన్‌రావు

లంచం తీసుకొని చట్టసభలలో ఓటు వేయడం నేరం అవుతుందని ఇటువంటి సందర్భంలో ఒక పార్లమెంటు సభ్యుడు లేదా రాష్ట్ర శాసన సభ్యుడు ప్రాసిక్యూషన్ నుండి మినహాయింపు పొందలేరని సీతాసోరెన్ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు ఎఎస్‌బోపన్న, ఎంఎం సుందరేష్, పిఎస్ నరసింహ, జెబి పార్థివాలా, సంజయ్ కుమార్, మనోజ్ మిశ్రాలతో కూడిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. వీరికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 105(2), 194(2) వర్తించవని తెలిపింది. పివి నరసింహారావు కేసులో 1998 నాటి సుప్రీంకోర్టు తీర్పును ధర్మాసనం కొట్టేసింది. చట్టసభల్లో సభ్యులు డబ్బులు తీసుకున్నా, విచారణకు మినహాయింపు ఉంటుందని అప్పట్లో సుప్రీంకోర్టు తన తీర్పులో తెలిపింది. నేడు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యంలో చట్టం ముందు అందరూ సమానమే అనడానికి ఒక ఉదాహరణగా నిలిచిపోనుంది. గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయంతో నిర్ణయాన్ని వెలువరించడం గమనార్హం. ఎంపీలు, ఎమ్మెల్యేల అవినీతి, లంచగొండితనం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. ఓటు వేయడానికి లేదా సభలో ఒక నిర్దిష్ట పద్ధతిలో మాట్లాడేందుకు లంచం తీసుకునే పార్లమెంటు సభ్యులు రాష్ట్ర శాసనసభ్యులు ప్రాసిక్యూషన్ నుండి తప్పించుకోలేరని సుప్రీంకోర్టు తన 1998 (జెఎంఎం లంచం కేసు) తీర్పును తోసిపుచ్చింది. లంచం పార్లమెంటరీ ప్రత్యేకాధికారం ద్వారా రక్షించబడదని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పులో పేర్కొంది. ఒక ప్రజాప్రతినిధి చట్టసభలో ఓటేసేందుకు లంచం స్వీకరించినా, స్వీకరించేందుకు అంగీకరించిన క్షణంలోనే నేరానికి పాల్పడ్డట్టు లెక్క. సభలో ఒక నిర్దిష్ట పద్ధతిలో ప్రసంగం చేయడానికి లేదా ఓటు వేయడానికి లంచం తీసుకున్నారనే ఆరోపణలపై శాసనసభ్యుడికి మినహాయింపునిచ్చే పివి నరసింహ కేసు తీర్పుతో మేము విభేదిస్తున్నామని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అన్నారు. ఓటు కోసం లేదా శాసనసభలో ప్రసంగం కోసం లంచం తీసుకున్న పార్లమెంటు, శాసనసభ్యులకు రాజ్యాంగం మినహాయింపును తొలగిస్తూ 1998 నాటి కీలక తీర్పును



సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. 1993లో అప్పటి ప్రధాన మంత్రి పి.వి నరసింహారావు ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం 265-251 తేడాతో వీగిపోయిన సందర్భంలో అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి కొంత మంది జెయంయం, జనతాదళ్ (అజిత్ సింగ్)కి చెందిన యంపిల బృందం లక్షల రూపాయల లంచం తీసుకున్నారని నేరపూరిత కుట్రఆరోపిస్తూ సిబిఐ ముందు ఫిర్యాదు దాఖలైంది. అజిత్ సింగ్ ఓటింగుకు దూరంగా ఉన్నారు. ఆరోపించిన లంచం ఇచ్చినవారు, లంచం తీసుకునే వారిపై ఢిల్లీలోని ప్రత్యేక న్యాయమూర్తి విచారణతో ప్రాసిక్యూషన్ ప్రారంభించగా తమ అభియోగాలను కొట్టివేయాలని నిందితులు ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. కాని నిందితులకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు ప్రజాప్రతినిధులకు లంచం కేసుల విచారణ నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు పేర్కొంది. వీరు ఆర్టికల్ 105(2) ప్రకారం ప్రాసిక్యూషన్ నుండి మినహాయింపు పొందారు. 2012 రాజ్యసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థికి ఓటు వేయడానికి సీతాసోరెన్ లంచం తీసుకున్నారని ఆరోపించబడింది. అయితే చివరికి ఆమె సొంత పార్టీ అభ్యర్థికి ఓటు వేసింది. దీని తర్వాత సిబిఐ ఆమెపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 194(2) ప్రకారం రక్షణ కల్పించాలని 1998 నాటి తీర్పును ఉటంకిస్తూ చార్జిషీట్, క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని సోరెన్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఆరోపించిన లంచం ఇచ్చిన వ్యక్తికి అనుకూలంగా సోరెన్ ఓటు వేయలేదని, అందువల్ల ఆర్టికల్ 194(2) ప్రకారం రక్షణ పొందే అర్హత లేదని పేర్కొంటూ క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. సుప్రీంకోర్టును ఆశ్రయించగా నేటి తీర్పువెల్లడైంది. ఆర్టికల్ 105(2) ప్రకారం పార్లమెంటు సభ్యుడు పార్లమెంటులో గాని, పార్లమెంటరీ కమిటీలలో గాని ఏమి మాట్లాడినా, ఏ విధంగా ఓటు వేసినా ఆ సభ్యునిపై న్యాయస్థానంలో ఏ విధమైన చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు వీలులేదు. అదేవిధంగా పార్లమెంటరీ ఆథారిటీ అనుమతితో సభా కార్యక్రమాలను రిపోర్టులను ఓటింగ్ వివరాలను ఇతర పత్రాలను ఎవరు ప్రచురించినా ఆ వ్యక్తిపై న్యాయస్థానంలో ఏ విధంగానైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలు లేదు. ఆర్టికల్ 194(2) శాసన సభ్యుడు శాసనసభలో గానీ శాసనసభ కమిటీలలో గాని ఏమి మాట్లాడినా ఈ విధంగా ఓటు చేసిన ఆ సభ్యునిపై న్యాయస్థానంలో ఏవిధమైన చట్టపరమైన చర్యలను తీసుకొనుటకు వీలు లేదు.

## శ్రీ వనదుర్గాదేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు



పెదకాకాని, మార్చి7ప్రభాతవార్త: పెదకాకానిలోని శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానము నందు శ్రీమహాశివరాత్రికళ్యాణబ్రహ్మోత్సవలు 2వరోజు గురువారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవిగా భక్తులకుదర్శనము ఇచ్చారు .ఉదయం 5.00లకు సుప్రభాతసేవ, మహ హరతులో మొదలై శ్రీస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాధ రుద్రాభి . షేకములు, అమ్మవారికి కుంకుమపూజలు జరిపిన్నారు .సాయంత్రం శ్రీస్వామివారినినరనంది వాహనముపై పెదకాకాని పూర్వవీధులలో గ్రామోత్సవము మేళతాళముల మధ్య వైభవమనగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు, గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గోన్నారు.

## శివరాత్రి రోజున భక్తులకు అన్న ప్రసాదం



పెదకాకాని, మార్చి7ప్రభాతవారత: శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి, అన్నపూర్ణఅమ్మవార్ల సేవాసమితి ఆద్వర్యంలో రెండు సంవత్సరం పెదకాకాని శివాలయంలో మహశివరాత్రి రోజున సుమారు 10000వేల మందికి అన్నప్రసాద వితరణ జరుగునని. అన్నపూర్ణ అమ్మవారి సేవాసమితి నిర్వాహకులు పెండెం విజయ్‌బాబు తెలిపారు. కావున భక్తులందరూ శ్రీభ్రమరాంబశ్రీమల్లేశ్వరస్వామివారిని దర్శనం చేసుకొని. ఈ అన్నప్రసాద, వితరణలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమా నిర్వాహకులు కల్లం హసనరెడ్డి, షేక్ నజీర్, కే. వెంకట్రావు, ధూపాటి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## జ్ఞానాభివృద్ధికి వర్క్‌షాపులు దోహదం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 7,ప్రభాతవార్త : విద్యార్థులు, పరిశోధకులు బోధన, పరిశోధనల్లో వారు అనుసరిస్తున్న విధానాలకు వర్క్‌షాపుల అనుభవం తోడైతే జ్ఞానాభివృద్ధి సాధ్యమవుతుందని ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో అప్లికేషన్స్ ఆఫ్ ఫ్లో సైటోమెట్రీ అనే అంశంపై 2రోజులు యుజిసి జాతీయస్థాయి వర్క్‌షాపు ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాజశేఖర్ మాట్లాడుతూ ఫ్లో సైటోమెట్రీ పరీక్షలు మనిషిలోని తెల్లరక్తకణాల్లో ఉన్న రకాలను వర్గీకరించడానికి అలాగే వాటిని లెక్కించడానికి వినియోగిస్తారని పేర్కొన్నారు. చాలామందికి తెలియకుండానే క్యాన్సర్ కణాలు పెరుగుతుంటాయని వాటిని గుర్తించడానికి లుకేమియా, లింఫోమా అనే జబ్బును నిర్ధారించడానికి సైటోమెట్రీని వినియోగిస్తారని పేర్కొన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. గంగాధర్‌రావుప్రసంగించారు ఈ వర్క్‌షాప్‌కు డక్మన్ కల్టర్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ సహకారంతో విద్యార్థులకు టెక్నికల్ సెషన్స్ నిర్వహిస్తున్నట్లు వర్క్‌షప్ కోశాధికారి డాక్టర్ సుధాకర్ తెలిపారు.



గుంటూరు వార్త





# త్రికోటేశ్వరుని ఆలయానికి మహాశివరాత్రి శోభ

నరసరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రంగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న కోటప్పకొండ శివరాత్రి శోభతో వెలుగులు అంది స్తుంది. భక్తులకు కనువిందుగా త్రికోటేశ్వరుని ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదే విధంగా ప్రత్యేకంగా ఇతర ప్రాంతాల నుండి తీసుకుని వచ్చినపూలతో అద్భుతంగా అలంకరణ చేసారు. శుక్రవారం తిరునాళ్లకు పూర్తి





స్థాయిలో ఏర్పాట్లు చేసిన అధికారులు కొత్త అందాలను కొండకు అద్దిన్నట్లు భక్తులను ఆకట్టుకుంటుంది. గురువారం రాత్రికి దూర ప్రాంతాల నుండి భక్తులు కొండకు చేరుకుని త్రికోటేశ్వరుని దర్శనం, పర్యాటక అందాలు తిలకించేందుకు ఉత్సాహం చూపారు. విద్యుత్ ప్రభల నిర్వాహకులు జాతరకు అవసరమైన ఏర్పాట్లలో మునిగిపోయారు.

## కోటప్పకొండలో పోలీసు సిబ్బందికి తులసి రామచంద్రప్రభు భోజన సదుపాయం

అమరావతి, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు వచ్చేభక్తుల భద్రత పర్యవేక్షణ నిమితనతం కోటప్పకొండలో సేవా శిబిరానికివిచ్చేసిన 500 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ సిబ్బందికి, 3వేలమంది పోలీసు సిబ్బందికి తులసి సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు



అల్పాహార, భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ ప్రారంభించారు.. స్కౌట్స్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, క్యాంపు కన్వీనర్ రాంబాబు, క్యాంపు ఆఫీసర్‌టి. శ్రీనివాసరావు, సహాయకుడు వివి హరనాథ్, ఎం. కృష్ణయ్య, షేక్ దావూద్, ఎస్. అంజిరెడ్డి, విద్యార్థులు, తులసి సీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొంగర జగ్గయ్యను స్మరించుకుందాం...రండి..

గుంటూరు కల్చరల్, మార్చి 7,ప్రభాతవార్త : ప్రముఖ నటుడు, పాత్రికేయుడు, రచయిత, దర్శకుడు పార్లమెంట్‌లో అడుగుపెట్టిన మొట్టమొదటి తెలుగు సినీనటుడు కొంగర జగ్గయ్య ఎప్పటికీ తెలుగువారి మనసుల్లో నిలిచిపోయే ఉంటారని, అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు నివాళులర్పించారు. సంసధ కార్యాలయంలో అలనాటి నటుడు కొంగర జగ్గయ్య వర్థంతి సందర్భంగా జగ్గయ్యను స్మరించుకుందాం రండి కార్యక్రమం జరిగింది. కార్యక్రమలో విద్యావేత్త పోతురాజు మాట్లాడుతూ రేడియోలు రాజ్యమేలుతున్న రోజుల్లో ఆకాశవాణి వార్తలు చదువుతుంది కొంగర జగ్గయ్య అనే కంఠం గంభీరంగా పలికేదని, ఆ కంఠం వినేందుకు చాలామంది రేడియో ముందుకు వాలిపోయేవారని ఆయనే ప్రముఖ నటుడు కొంగర జగ్గయ్య అన్నారు. రచయిత్రి ఏవికే సుజాత మాట్లాడుతూ జగ్గయ్య చదివేటప్పుడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని దేశాభిమాని ఆంధ్ర సోషలిస్టు పత్రికలను నడిపారని 1967లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీచేసి 80వేల మెజార్టీతో గెలిచారన్నారు. కార్యక్రమంలో సంగీత విద్వాంసులు మల్లేశ్వరరావు, మొగిలి తదితరులు నివాళులర్పించారు.







## బిసీలకు అండగా 'డిక్లరేషన్': నజీర్

గుంటూరు, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు తూర్పు నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో టిడిపి–జనసేన కూటమి బీసీ డిక్లరేషన్ పోస్టర్లను, పత్రాలను బీసీ నాయకులతో కలిసి తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మదన నజీర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీసీలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ బిసి డిక్లరేషన్‌ను ఏర్పాటు చేశారన్నారు.

## పీజీ పరీక్షలు వాయిదా

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 7,ప్రభాతవార్త : వర్సిటీ పరిధిలోని అన్ని పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల నాల్గవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి రెడ్డి ప్రకాష్‌రావు తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 27నుంచి ప్రారంభం అవ్వాల్సిన పరీక్షలను వాయిదా వేశామన్నారు. తిరిగి పరీక్షలు ఏప్రిల్ 2వ తేది నుంచి యధావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు.


దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, అడిగొప్పల గ్రామం, దుర్గి మండలం, పల్నాడుజిల్లా

**సీల్డ్ టెండర్ ప్రకటన**

ది.24.03.2024 శ్రీలక్ష్మీ అమ్మవారి తిరుణాళ్ల జాతర మహోత్సవం 2024 సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించటానికి రాకపోకాలు గాను అడిగొప్పల రోడ్డు నందున ర్యాంపులు, రోడ్లు మరమ్మతలు, జంగిల్ క్లియరెన్స్ మరియుడు రాముడు గుంట, ఓబులేసునిపల్లి రోడ్డు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్, మట్టితో ర్యాంపులు, రోడ్లు మరమ్మతులు చేయుట సీల్డ్ టెండర్ కోరటమైనది. తిరునాళ్ల తదుపరి ర్యాంపుల మట్టి తొలిగించవలెను. మరియు దేవాలయమునకు ఇతర ఉపాలయాలకు, సత్రాలకు మరియు ఇతర కట్టడాలకు రంగులు సప్లై చేయుటకు మరియు రంగులు వేయుటకు, లేబర్ సప్లై చేయుటకు సీల్డ్ టెండర్స్ కోరడమైనది. ఎస్టిమేట్ వాల్యూస్, టెండర్ షెడ్యూల్ కొరకు, సహాయ కమిషనర్ వారి కార్యాలయం నందు సంప్రదించగలరు. ది.08.03.2024 నుంచి ది.14.03.2024 వరకు టెండర్ షెడ్యూలు కార్యాలయం నందు ఇవ్వబడును. 15.03.2024న సీల్డ్ టెండర్ దేవాలయ కార్యాలయం నందు ఓపెన్ చేయబడును. టెండర్‌దారునికి అన్ని ప్రభుత్వ పన్నులు మినహాయించి బిల్‌చెల్లింపులు చేయబడును. మరియు పై తెలిపిన పనులను వారము రోజుల్లో మాత్రమే పూర్తిచేయవలెను. లేనిచో టెండర్ బిల్లు చెల్లించబడదు. సంప్రదించవలసిన నెంబరు: 9390855670.

ఇట్లు..

అమ్మవారి సేవలో

సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి






## ఘనంగా 47వ గుడారాల పండుగ ప్రారంభం

గుంటూరు విద్య, మార్చి 7,ప్రభాతవార్త : దేవుడు తనయందు విశ్వసించి నమ్మిక ఉంచిన వారి పట్ల వారిజీవితంలో ఆశ్చర్య అద్భుత కార్యములు చేస్తాడని ప్రముఖ దైవ సేవకులు మోహన్ సి లాజరస్ తెలిపారు. బ్రదర్ ఏసన్న స్థాపించిన హోసన్న మినిస్ట్రీస్ 47వ గుడారాల పండుగలు గురువారం సాయంత్రం ఘనంగా లక్షలాది మంది విశ్వాసుల క్రైస్తవ భక్తుల మధ్య ఘనంగా ప్రారంభమైయ్యాయి. గుడారాల పండుగలను పాస్టర్ అబ్రహం, పాస్టర్ జాన్ వెస్లీ, పాస్టర్ రాజు, పాస్టర్ రమేష్, పాస్టర్ ఫ్రెడ్రిక్ పాల్‌తో కలసి పాస్టర్ మోహన్ సి లాజరస్ ప్రత్యేక





ప్రార్ధనతో ప్రారంభించారు. అనంతరం ప్రేమ పూర్ణుడా అనే పాటను దైవసేవకులు అందరూ ఆలాపించారు. ఈ గుడారాల పండుగలలో నిత్య తేజుడా అనే పాటల పుస్తకాన్ని మరియు నూతన పాటల సిడిని ఆవిష్కరించారు. అనంతరం పాస్టర్ మోహన్ సి లాజరస్ వాక్యం అందిస్తూ బ్రదర్ ఏసన్న మొదట గుడారాల పండుగలో 80మంది భక్తులతో ప్రారంభమై నేడు లక్షలాది మంది మధ్య గుడారాల పండుగలు నిర్వహించుకోవడం దేవుని చిత్తమై ఉన్నదని దేవుని యందు విధేయత కలిగి జీవించడం ద్వారానే దేవుని సేవ మరింత వృద్ధి చెందుతుందన్నారు. బ్రదర్ ఏసన్న జీవించిన కాలంలో కూడా దేవుని యందు విశ్వాసం కలిగి దేవునికి విధేయుడిగా దేవుని పిలుపుకు లోబడి మాత్రమే సేవ చేశారని దేవుని మహిమను మాత్రమే ఆయన ఆరాధించే వారిని అటువంటి దేవుని విధేయతను ద్వారానే దేవుడు మనజీవితంలో అద్భుత ఆశ్చర్యకార్యాలు చేస్తాడనే నేపథ్యంలో నేడు హోసన్న మినిస్ట్రీస్ లక్షలాది భక్తుల మధ్య విస్తారంగా దేవుని దినచర్య కొనసాగుతుందన్నారు. దేవుడ్ని నమ్మినవారి జీవితంలో కష్ట నష్టాల సమస్యలను చెరిపివేసి అద్భుత ఆశ్చర్య కార్యాలు చేసేందుకు సిద్ధంగా ఉంటాడని ప్రతి ఒక్కరూ తమ హృదయంలో దేవుడ్ని ఆహ్వానించి దేవుని పట్ల భయభక్తితో పాటు విశ్వాసం కలిగి జీవించాలన్నారు. దేవుని యందు నమ్మిక మాత్రమే నిజమైన విశ్వాసి యొక్క లక్షణం అని శోధనలు, కష్టాలు, బాధల్లో కూడా దేవునిపై భారం కలిగి దేవునియందు విశ్వాసంతో జీవించాలని అప్పుడే దేవుడు తమ పట్ల తమ జీవితంలో చేస్తారని తెలియజేశారు. మొదటి రోజు గుడారాల పండుగలో లక్షలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలతో ఆరాధన చేశారు.




## అప్పుల ఆంధ్రగా మార్చిన ఘనత జగన్‌దే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి7,ప్రభాతవార్త: నవ్యాంధ్రను అప్పుల ఆంధ్రగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు.



గురువారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మళ్లీ గెలవడం సాధ్యంకాదన్న విషయం ఇప్పటికే అర్ధమైందన్నారు. అందుకే దొంగబిల్లులు డ్రా చేసుకునేందుకు సచివాలయాన్ని సైతం తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారని ప్రత్తిపాటి మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి సంబందించన సచివాలయాన్ని తాకట్టుపెట్టి అప్పుతేవడమే కాకుండా తాకట్టుపెడితే తప్పేంటి అని సమర్ధించుకోవడం సిగ్గుమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. అమరావతిలో భవనాలు కట్టలేదు, గ్రాఫిక్స్ మాత్రమేనని ఆరోపించిన దద్దమ్మలు అవే భవనాలను ష్యూరిటీగా పెట్టి అప్పులు తెచ్చారని అన్నారు. గ్రాఫిక్స్ భవనాలకు బ్యాంకులు రుణాలు ఇచ్చాయా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అప్పులు తెచ్చి అభివృద్ధి కాకుండా సొంత జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. ఎక్కడపడితే అక్కడ ఎంత దొరికితే అంత అప్పుచేసి ఆంధ్రప్రదేశ్ నెత్తిన ఒక్కొక్కరిపై రూ 2.04లక్షలు భారం మోపారని అన్నారు. పుట్టిన వాళ్లపై కాకుండా పుట్టబోయే బిడ్డపైనా రుణభారం వేశారని అన్నారు. అమరావతిలో మేం భవనాలు కడితే వాటిపై అప్పులు తెచ్చుకున్న జగన్ విశాఖలో నిజమైన గ్రాఫిక్స్ చూపించారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. వైజాగ్ అభివృద్ధి అంటూ చూసిన గ్రాఫిక్స్ రెండు కోడికత్తులను తిరగేస్తే ఎలా ఉంటుందో అలానే ఉందన్నారు. మింగమెతుకు లేదు కానీ పిన్నమ్మకు గాజులు చేయిస్తాననన్నట్లు విశాఖలో ఐకానిక్ బిల్డింగ్ కడతానని బడాయి మాటలు చెబుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు.

### ప్రత్తిపాటి మహాశివరాత్రి శుభాకాంక్షలు

చిలకలూరిపేట,మార్చి7,ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా ప్రజలతో పాటు తెలుగువారందరికి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మహాశివరాత్రి ప్రేమ, ఆప్యాయత, సోదరభావం పెంపొందిస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నిబద్ధతకు, ఆచంచల విశ్వాసానికి, త్యాగానికి ప్రతీకగా ఉపవాస దీక్షలతో, జాగరణలతో శివరాత్రిని ఘనంగా జరుపుకుంటారని అన్నారు. పరమేశ్వరుని అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

### 29వ వార్డులో టిడిపి శంఖారావం

చిలకలూరిపేట,మార్చి7,ప్రభాతవార్త: పట్టణంలోని 29వ వార్డునందు గల సుభానినగర్‌లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ



ప్రవేశపెట్టిన సంక్షేమపథకాల ముందస్తు మేనిఫెస్టో సూపర్‌సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ఆ పథకాలకు సంబందించిన కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వ యకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, షేక్ జరీనా సుల్తానా, వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### 'సిద్ధం సభ విజయవంతానికి రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో సన్నాహక సదస్సు

చిలకలూరిపేట,మార్చి7,ప్రభాతవార్త: ఈనెల 10వ తేదీన మేదరమెట్లలో నిర్వహించనున్న సిద్ధం సభకు సంబందించి సన్నాహక సదస్సును గురువారం వైసిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ ఆళ్ల అయెధ్యరామిరెడ్డి, శాసనమండలి




సభ్యులు మర్రి రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు చిట్టా విజయ భాస్కరరెడ్డి తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొ న్నారు. దీనికి సంబందించిన పోష్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సభకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి 30 నుంచి 35వేలమంది హజరయ్యేవిధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త రాజేష్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త హనిమిరెడ్డి, జెసిఎస్ రాష్ట్ర కన్వీనర్ కందుల రవింద్రరెడ్డి, స్ధానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### అసిస్ట్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం




చిలకలూరిపేట,మార్చి7,ప్రభాతవార్త: ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్ధ అసిస్ట్ ఆధ్వర్యంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతకుమారి, అసిస్టెంట్ సిడిపిఓ నిర్మలకుమారి, యడ్లపాడు మండల యంఈఓ నాగరత్నం, చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర వక్తలుగా పాల్గొని నేటి మారుతున్న సమాజంలో స్త్రీయొక్క పాత్ర, మారుతున్న పరిస్ధితుల దృష్ట్యా స్త్రీ చేయవలసిన పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డైరక్టర్ జాష్టిరంగారావు, అసోసియేట్ డైరక్టర్లు జాష్టి కృష్ణహరీష్, జాష్టి విష్ణుప్రియ, యంయస్ఆర్ మూర్తి, అసిస్ట్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు.

### ఐయంఎ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం


చిలకలూరిపేట,మార్చి7,ప్రభాతవార్త: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చిలకలూరిపేట శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐయంఎ అధ్యక్షులు డాక్టర్ లావు అరుణ నివాసంలోఅంతర్జాతీయ మహిళా



దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో పట్టణంలోని మహిళా డాక్టర్లందరూ పాల్గొని మహిళా సాధికారత గురించి చర్చించారు. అనంతరం వివిధరకాల ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. అదేవిధంగా పట్టణంలో సీనియర్ మహిళా డాక్టరైన డాక్టర్ కందిమళ్ల జయమ్మను సభ్యులందరూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐయంఎ కార్యదర్శి డాక్టర్ మధులత, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ రమ్యకృష్ణ, డాక్టర్ వెల్లటూరి రాణి, డాక్టర్ జాష్టి హర్షిత, డాక్టర్ ముప్పాళ్ల శైలజ,తదితరులు పాల్గొన్నారు.

### బొప్పూడిలో టిడిపి, జనసేన విద్యుత్ ప్రభకు పూజలు

చిలకలూరిపేట,మార్చి7,ప్రభాతవార్త: వంచనతో మోసపూరిత హమీలతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఐదేండ్ల పాలన కొనసాగిందని, అందుకే మరోసారి మోసపోవడానికి ప్రజలు సిద్దంగా



లేరని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని బొప్పూడి గ్రామంలో మహశివరాత్రి పండుగ సంద ర్భంగా కొటప్పకొండకు తరలివెళ్లేందుకు సిద్దంచేసిన విద్యుత్ ప్రభకు బాలాజీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు, జనసైనికులకు మహశివరాత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. నియోజకవర్గం ప్రభలకు పెట్టిందిపేరు అని, ఆధ్యాత్మిక శోభతో ఆనందోత్సాహల మధ్య వేడుకగా కోటప్పకొండకు తరలివెళ్లడం ఆనవాయితీ అని తెలిపారు.

### బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ

కారంపూడి, మార్చి 7 ప్రభాతవార్త: స్థానిక పీడబ్ల్యూడీ కాలనీలోని 291 బూత్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం గురువారం జరిగింది. తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి



ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలయ్యే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కటికల బాలకృష్ణ, నాగలక్ష్మి, బీర్నీడి మల్లి, మొహిద్దీన్‌సా, నాగరపు రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త





# కోటయ్య తిరునాళ్లకు సర్వం సిద్ధం..

**పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా అధికారులు**
**అన్నదాన సత్రాల్లో భారీగా ఏర్పాట్లు**
**కనువిందు చేయనున్న 23 విద్యుత్‌ప్రభలు**
**కొండపై కొత్త హంగులు, దిగువున భారీ ముఖద్వారం**
**ఆకర్షణీయంగా ఏకశిలా నంది విగ్రహం,**
**మేధాదక్షిణమూర్తి విగ్రహాలు, శివ కుటుంబం**

నరసరావుపేట, మార్చి7 ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని కోటప్పకొండ వద్ద జరగనున్న కోటయ్య జాతరకు సర్వం సిద్ధమైంది. హరహర చేదుకో కోటయ్య..చేదుకోవయ్యా అంటూ ఆర్తితో భక్తులు పిలవగానే కాళకుటం లాంటి పాపాలను హరించి భక్తులకు దీవెనలిచ్చే ప్రత్యక్ష దైవం దర్శనం కోసం ఇప్పటికే భక్తుల రాక ప్రారంభమైంది. మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్రం నలుమూలలనుండి తరలివచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించేందుకు అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా శాఖల జిల్లా అధికారులుకొండవద్ద మకాంవేసి పర్యవేక్షిస్తున్నారు. కొండ దిగువ భాగాన రోడ్లు, భవనాల శాఖ అధ్వర్యంలో యోగివేమారెడ్డి స త్రం వరకు బ్యారీకేట్లను ఏర్పాటుచేశారు. దిగువన సాయిబాబా దేవేలయం ప్రక్కనే ఆర్టీసీ ప్రత్యేక విఐపి బస్సుస్టేషన్‌ను ఏర్పాటుచేసింది. భక్తులకు మంచినీటిని అందించేందుకు గ్రామీణీ నీటిసరఫరా విభాగం ఏర్పాట్లు పూర్తిచేసింది. విద్యుత్ సౌకర్యంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా విద్యుత్‌శాఖాధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేశారు. రెవెన్యూశాఖ ప్రోటోకాల్ పాటిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులకు ప్రత్యేక శిబిరాలు, విడిది గదులు ఏర్పాటు చేసారు. జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎస్‌పి వై రవిశంకర్‌రెడ్డి వంటి అధికారులు కొండ దిగువన మాకం వేసి పర్యవేక్షించే ఏర్పాట్లు జరిగాయి.

**స్టాల్స్, పుణ్యస్నానలకు ప్రత్యేక ఏర్పాట్లు**

కొండ దిగువ భాగాన ప్రభుత్వ, ప్రైవేటు స్టాల్స్‌ను అధిక సంఖ్యలో ఏర్పాటుచేశారు. తిరునాళ్ళకు తరలివచ్చే వారికోసం ప్రభుత్వ పథకాలను తెలియజేసే విధంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో ప్రచార స్టాల్స్‌ను అధికారులు ఏర్పాటుచేశారు. అదేవిధంగా చెరుకుగడెలు, బొమ్మలు, వివిధ రకాల వస్తువులు, కోడె దూడల ప్రదర్శనలు, వివిధ రకాల తినుబండారాలు, స్టాల్స్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు. వీటితోపాటు జైయింట్ వీల్ వంటివి కొండ దిగువన ఉంచారు. ఇహ భక్తులకు కొండ దిగువన ఉన్న సాగర్‌కాలువ వద్ద పుణ్యస్నానలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసారు. ఆగ్నిమాపకశాఖ ఫైరింజన్‌లు కాలువ వద్ద సిద్దం చేసారు. పోలీస్‌శాఖ అధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తాత్కలిక నిఘా కేంద్రాలు పలు ప్రాంతాలతో, కాలువ వద్ద ఏర్పాటు చేసారు.

**భక్తులను అలరించనున్న పర్యాటక కేంద్రం..**

దేవాలయ జీర్ణోర్ధరణతోనూ, ఘాట్‌రోడ్ ఏర్పాటుతోనూ అభివృద్ధి చెందిన త్రికోటేశ్వర దేవాలయంతోపాటు ఘాట్‌రోడ్డులోని పర్యాటక కేంద్రం భక్తులకు అలరించనుంది. స్వామి దేవాలయం వద్ద ఉన్న సాలంకయ్య పేరుతో నిర్మించబడ్డ అభిషేక మండపం, దేవాలయానికి ముందుభాగాన ఉన్న శాంతి యాగశాల, 26అడుగుల ఎత్తునున్న ధ్యానశివుడు, ప్రశాంత పేరుతో ఉన్న ధ్యానమందిరం ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. అదేవిధంగా నాగేంద్రస్వామి పుట్ట, ప్రవచన మందిరాలు, అన్నపూర్ణపేరుతో ఉన్న నిత్య అన్నదాన సత్రాలు ఇక్కడి ప్రత్యేకం. ఇక ఘాట్‌రోడ్డులో అటవీ పర్యాటక శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కృత్రిమ గృహాల నిర్మాణం, కొండ వ్యూపాయింట్, ఉద్యానవనం, వీటికి తోడు జింకలు, పక్షుల కిల కిల రావాలు, కుందేళ్ళు నెమళ్ళ పార్కులు, మయూర వనాలు ఆబాల గోపాలాన్ని అలరిస్తూ ఉంటాయి. ఘాట్ రోడ్డులోని విగ్రహాలు, కొండ పరిసరాలలో నూతనంగా ఈ ఏడాది భక్తులు కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లాట్‌ఫారాలు, అందమైన పార్కింగ్ ప్రదేశాలు ఎంతో ఆహ్లాదం పంచుతున్నాయి.

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించవద్దు: కలెక్టర్, ఎస్పీ**

తిరునాళ్ళకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఏర్పాట్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, జిల్లా పోలీస్ బాస్ వై రవిశంకర్‌రెడ్డిలు అధికారులను ఆదేశించారు. కొండవద్ద చేసిన ఏర్పాట్లను జిల్లా అధికార వర్గాలు ఆర్డీఓ సరోజిని, డిఎస్‌పి వర్మ కలిసి ఆయా ఏర్పాట్లుఅధికారులు పరిశీలించారు. ఆలయ ఇఒ గొలమారి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు కార్యక్రమాలను సమీక్షించారు. త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం,



టాయిలెట్లు, రవాణా సౌకర్యం, భద్రత తదితర అంశాలపై చర్చించారు. ఆలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసారు. క్యూలైన్లలో స్వామి ప్రత్యేక కార్యక్రమాల వీక్షణ ఏర్పాట్లు జరిగాయి. ఉచిత, ప్రత్యేక, విఐపి, వివిఐపి, అభిషేక క్యూలైన్లు ఏర్పాటయ్యాయి.

**తిరునాళ్ళకు శివకుటుంబం, భారీ ముఖద్వారం, మేధాదక్షిణ మూర్తి, ఏకశిల నంది ప్రత్యేకతలు**

మహాశివరాత్రి సందర్భంగా తిరునాళ్ళకు కోటప్పకొండపై కొత్త ఏర్పాట్లు, హంగులు సిద్ధమయ్యాయి. ఈ ఏడాది నరసరావుపేట నుండి కొండ వరకు నూతనంగా నిర్మించిన డబుల్‌లైన్ రోడ్డు, కల్వర్టులు, గురువాయిపాలెం కాలువపై నిర్మించిన తారు రోడ్డు వాహనాలకు, ప్రభలకు మంచి సౌకర్యం కల్పించటంతో పాటు ట్రాఫిక్‌సమస్యలకు పరిష్కారంగా నిలుస్తున్నాయి. అదే విధంగా కొండపై మేధదక్షిణమూర్తి భారీ విగ్రహం, ఏకశిలా నంది విగ్రహాలు ప్రత్యేకంగా భక్తులకు కనువిందు చేస్తూ ప్రత్యేకతను చూపనున్నాయి. ప్రతి ఏడాది నిర్వహించే ఏర్పాట్లుకు తోడు



రంగులు, విద్యుత్ లైటింగ్, నిర్మాణలు, ఇతర సౌకర్యాలు దర్శనమిస్తున్నాయి. ప్రధాన ఆలయం, యాగశాల, నవగ్రహమండపం, గొల్లభామగుడి, ధ్యానశంకరుడు, అలంకర మండపం వైపు వెళ్ళే మెట్లు, దేవలయ ప్రధాన ద్వారం, త్రిముఖలింగాకారం, కొండ దిగువన ఉన్న టోల్‌గేట్‌ద్వారం, ఫలహారశాల, మేథా దక్షిణామూర్తి దేవస్థానం పక్కనే నిర్మించిన ప్రసాదాల తయారి కేంద్రం, పలు ప్రాంతలలో ఉన్న దేవతామూర్తుల ఆకారాలు,ఇతర నిర్మాణలు రంగులతో ఆకర్షనీయంగా మారాయి. అదే విధంగా ఫలహారశాలను నూతన భవనంలోకి మార్పు చేసారు.

**కనువిందు చేయనున్న విద్యుత్ ప్రభలు**

కోటప్పకొండ తిరునాళ్ళలో ప్రధాన ఆకర్షనీయమైన విద్యుత్ ప్రభలు ఈ యేడాది భక్తులకు, యాత్రికులకు కనువిందు చేయనున్నాయి. ప్రతి ఏడాది సంప్రదాయంగా వస్తున్న అచారాలు కొనసాగిస్తూ ఆయా గ్రామాలలో ప్రభలను సిద్దం చేసారు. మొత్తం 20నుండి25 భారీ ప్రభలు త్రికోటేశ్వరుని చెంతకు చేరనున్నాయి. విద్యుత్ వెలుగులతో ఆయా గ్రామాల ప్రభలు కొండకు బయలుదేరుతున్నాయి.

**మూడు రోజులు ముందుగా రూ.30లక్షల మంజూరు.. !**

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపండుగైన కోటప్పకొండ తిరునాళ్ళకు రూ.30లక్షలను మంజూరుచేసింది. కాగా దీనిపై ప్రతి ఏడాది చివర్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, జివో జారీలో ఆలస్యం కావటం వలన గందరగోళం జరుగుతుంది. ఈ ఏడాది ఇందుకు భిన్నంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ పెద్దలతో ఇప్పటికే పలుమార్లు సమస్య పై మాట్లాడటం, వారి దృష్టికి తీసుకుని వెళ్ళటం జరిగింది. దీంతో ప్రభుత్వం స్పందించి ఈ విషయంలో పెద్దగా ఆందోళన అవసరం లేదని తెలిపి ముందుగా నిధులు విడుదల చేసింది. దీంతో ప్రతి ఏడాది ఉండే టెన్షన్ లేకుండా ఏర్పాట్లపై ఆయా శాఖలు వేగంగా పనులు పూర్తి చేసాయి.

**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యవేక్షణ...**

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం కోటప్పకొండ తిరునాళ్ళ ఏర్పాట్లపై పర్యవేక్షణ జరిపారు. ఇప్పటికే మూడు పర్యయాలు ఆయా శాఖ అధికారులతో ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించిన వారు శుక్రవారం నాటి తిరునాళ్ళ మహోత్సావానికి తగిన ఆదేశాలు, సూచనలు చేసారు. వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి కొండ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే గోపిరెడ్డి పరిశీలించారు. స్టాల్స్ ఏర్పాటు, పార్కింగ్ ఏర్పాటు, భక్తులకు కల్పించిన సౌకర్యాలు, మరుగుదొడ్లు, త్రాగునీరు, కొండపై పార్కింగ్ ఏర్పాట్లు, లడ్డూ ప్రసాద విక్రయ కౌంటర్లు, ఆలయంలో క్యూలైన్లు తదితర అంశాలకు సంబంధించి జిల్లా అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చర్చించారు.

### అధికార మదంతో విర్రవీగుతున్న 'బొల్లా'కు ప్రజలే గుణపాఠం చెబుతారు: జీవీ

వినుకొండ,మార్చి7,ప్రభాతవార్త: దశాబ్దాల నుంచి వినుకొండ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు తీర్చేందుకు టీడీపీ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉండి రూ. 161 కోట్లు నిధులు



తెస్తే ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు కక్ష సాధింపుతో ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా కేవలం చెరువు కట్టలు వెడల్పు చేసి ప్రజలను మభ్య పెట్టారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజ నేయులు అన్నారు. గురువారం తెదేపా కార్యాలయంలో తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టారీతిగా అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుకు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. వినుకొండకు ఐదేళ్ళలో ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాలేని అసమర్ధ ఎమ్మెల్యేగా బొల్లా మిగిలిపోతారన్నారు. తెదేపా హయాంలో వచ్చిన నిధులతో అరకొర పనులు చేసి తానే అంతా చేశారని చెప్పడం సిగ్గు చేటన్నారు. వినుకొండ అభివృద్ధిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని బొల్లాకు సవాల్ విసిరారు. మక్కెన మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ఉన్న బొల్లా బ్రహ్మానాయుడు నోటికి ఏది వస్తే అది మాట్లాడటం తగదన్నారు. వెన్నపూస కాలనీ ఘటనపై చేస్తున్న ఆరోపణలు ఖండించారు. ఎఫ్ఐఆర్‌ను పరిశీలిస్తే ముద్దాయిలు ఎవరో తెలుస్తుందని వారంతా బొల్లా చుట్టూ ఉన్నవారేనని స్పష్టం చేశారు. బెదిరింపులు, అక్రమ కేసులతో అనేక మందిని మానసికంగా హించించిన నేర చరిత్ర కలిగిన వ్యక్తి బొల్లా అని అన్నారు. అధికార మదంతో విర్రవీగితే ప్రజలు ఉపేక్షించరన్నారు. రాజకీయాలు హుందాగా చేయాలని హితవు పలికారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

### 'అద్దంకి రోడ్డు మార్గం అధ్వానం'

వినుకొండ,మార్చి7,ప్రభాతవార్త: వినుకొండ నుంచి అద్దంకి వెళ్ళే రోడ్డు మార్గం అద్వానంగా ఉందని దీంతో ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని గుంటూరు జిల్లా జనసేన



పార్టీ కార్యదర్శి నక్కా రమణారావు అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మార్నింగ్ సీఎం సార్ కార్యక్రమంలో భాగంగా సమస్య పరిష్కారం కోరుతూ ఉత్తరాలు రాసి పోస్టు చేయడం జరిగింది. కార్యక్రమంలో జనసేన నాయకులు యాదాల వెంకటేష్, అలిశెట్టి రంగనాయకులు, తుమ్మ అనిల్‌కుమార్, బండారు వెంకటకృష్ణ, యాదాల జపాన్ తదితరులు పాల్గొన్నారు.

### 'వికలాంగుల మహాగర్జన సభను జయప్రదం చేయాలి'



వినుకొండ,మార్చి7,ప్రభాతవార్త: ఈ నెల 9వ తేదిన అమరావతిలో జరిగే వికలాంగుల మహాగర్జన సభను జయప్రదం చేయాలని నియోజకవర్గ అధ్యక్షులు పందుల కన్ని పిలుపునిచ్చారు. సభలో మందకృష్ణమాదిగ పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్‌పివిహెచ్‌పిఎస్, ఎంఎంఎస్ ,ఎంఈఎఫ్,ఎంఎల్ఎఫ్ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.


### ప్రశాంత వాతావరణంలో త్రికోటేశ్వరస్వామిని దర్శించుకునేలా విధులు నిర్వహించాలి:ఎస్పీ

నరసరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త : భక్తులు ప్రశాంత వాతావరణంలో త్రికోటేశ్వరస్వామిని దర్శించుకునేలా విధులు నిర్వహించాలని ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డిపోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గురువారం కోటప్పకొండ వద్ద బందోబస్తుపై డిఎస్‌పి, సిఐ, ఎస్ఐ ఇతర పోలీస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేసారు. బందోబస్తులో 3వేల మంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. పటిష్ఠ ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు , సమీక్షలు చేసామన్నారు. రాష్ట్ర పండుగ హోదా కలిగిన కోటయ్య జాతరకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సమిష్ఠిగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. భక్తులతో సున్నితంగా వ్యవహారించాలన్నారు. ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా కోటప్పకొండ పార్కింగ్ యాప్ గురించి అందరికి వివరించాలని తెలిపారు. దేవునిదర్శించుకునే సమయంలో ప్రతి ఒక్కరికి దర్శనం కలిగే విధంగా పోలీస్‌లు తమ వంతు సహాకారం అందించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్ సెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. సమస్యలు వస్తే తక్షణమే సెక్టార్ ఇంఛార్జీలకు తెలపాలని ఎస్‌పి వై రవిశంకర్‌రెడ్డి పోలీస్ అధికారులకు సూచనలు చేసారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ రాఘవేంద్ర, రామచంద్రరాజు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### బాలల హక్కులు చట్టాలపై అవగాహన

రొంపిచర్ల, మార్చి 7 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రొంపిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బాలల హక్కులు, చట్టాలు, మానవ అక్రమ రవాణా అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిడిపివో ఉమామహేశ్వరి ఆదేశాల మేరకు డిసిపిఓ శౌరిరాజు, పిఓ వై ప్రశాంత్ కుమార్‌లు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జెజె యాక్ట్-1994, గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం-1994, బాలలపై లైంగిక వేధింపులు నిరోధక చట్టం-2012 గురించి వివరించారు. అదే విధంగా మండలంలో బాలలు, మహిళలకు సంబంధించి ఎవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని వారు సూచించారు. ముఖ్య అతిధిగా మండల డెవలప్‌మెంట్ అధికారి, డాక్టర్ సాయిరాం, రేవతి అంగన్‌వాడీలు, అశ కార్యకర్తలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

### గోశాలలో గోవులు మృతి



దుర్గి, మార్చి 7, ప్రభాతవార్త : దుర్గి గోశాలలో గోవులు మృతి చెందాయి. రాజస్థాన్‌కు చెందిన రాజు దుర్గిలో స్వీట్ వ్యాపారం నిర్వహిస్తూ గోశాలను ఏర్పాటు చేశాడు. సుమారు 70 గోవులను సంరక్షిస్తున్నాడు. బుధవారం ఆవులను తోలుకొని మేతకు వెళ్లారు. గోశాలకు సమీపంలో జూట్ కోసే యంత్రం వద్ద పడివున్న జూట్‌ను తిని అస్వస్థతకు గురయ్యాయి. రాజు వాటికి వైద్యసేవలు అందించినప్పటికీ అందులోని ఐదు ఆవులు మృతి చెందాయి. అస్వస్థతలోవున్న మిగిలిన ఆవులకు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రాణప్రదమంగా పెంచుకుంటున్న ఆవులు ఒక్కసారిగా మృతి చెందటంతో రాజు కుటుంబం ఎంతో భాదపడుతున్నారు.

### నిరంతర విద్యుత్తు అందించేందుకే ప్రతి గ్రామంలో సబ్‌స్టేషన్లు

కారంపూడి, మార్చి 7 ప్రభాతవార్త: గ్రామాల్లో లోవోల్టేజీ, హైవోల్టేజీ సమస్యను పరిష్కరించి నిరంతర విద్యుత్తు అందించడానికి గ్రామాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో రూ.4.5 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ, శంకుస్థాపన, చేశారు. రూ.43.60 లక్షలతో



నిర్మించిన గ్రామసచివాలయం, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజి క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధి వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షేక్ షఫి, సర్పంచ్ జవ్వాజి నాగేంద్రం, కొంగర సుబ్రహ్మణ్యం, గాడిపర్తి రమాదేవి, మాచర్ల ఏడుకొండలు, అల్లు వెంకటేశ్వరరెడ్డి, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు, డీఈ హరిబాబు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్డీ సత్యప్రసాద్, కార్యదర్శి కసిన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో తెలుగు చైతన్య పాదయాత్రకు అపూర్వ స్పందన

తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త : రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రతి ఘటిస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాచరణ క్రమంలో ఉమ్మడి అభ్యర్థులుగా ఎన్నికల బరిలోకి దిగనున్న తెనాలి నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ గుంటూరు పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేయనున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి



పెమ్మసాని చంద్రశేఖర్‌లతో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో గురువారం సాయంత్రం ప్రారంభించిన తెలుగుజన పాదయాత్రకు తెనాలిలో అపూర్వ స్పందన లభించింది. రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రణాళికా బద్ధమైన పాలన అవసరమని ఇరు పార్టీల కార్యకర్తలు ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు సమిష్టి కృషి చేయాలని పార్టీల నేతలు పిలుపునిచ్చారు. వివిధ కూడళ్ళ మీదుగా మార్కెట్ సెంటర్ వరకు తెలుగుజన పాదయాత్ర పట్టణంలో పోటెత్తింది. పాదయాత్రనుద్దేశించి జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జగన్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని ఈ పాలకులను సాగనంపేందుకు సంసిద్ధులై ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పటిష్ట ప్రణాళికతో జనసేన, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు వస్తున్నాయని నిండు మనస్సుతో ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. భారీగా తరలివచ్చిన జన సైనికులు, తెలుగుదేశం శ్రేణులు కార్యక్రమానికి కొత్త ధనాన్ని తీసుకువచ్చారు. పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా తెనాలి ప్రాంతానికి చెందిన కళాకారుల కోలాట భజనలు, చెక్క భజనలు, బేతాళ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాదయాత్రలో పాల్గొన్న జనసేన, టిడిపి నాయకులకు, కార్యకర్తలను ఉత్తేజ పరిచే విధంగా తమ ప్రసంగాన్ని కొనసాగించారు. భవిష్యత్ కార్యచరణ తెనాలి నుండి నాదెండ్ల మనోహర్‌ను, గుంటూరు పార్లమెంటు నుండి పెమ్మసాని చంద్రశేఖర్‌ను బారీ ఓట్ల మెజార్టీతో గెలిపించడమేనన్నారు. రాక్షసుల నుండి రాష్ట్రాన్ని, సమాజాన్ని, భావితరాల భవిష్యత్‌ను కాపాడుకోవడం బాధ్యతగా స్వీకరించాలన్నారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ తెనాలిలో తెలుగుదేశం, జనసేన ప్రారంభించిన తెలుగు జన చైతన్య యాత్ర తొలి అడుగుకే పాలక పక్షం దద్దరిల్లేలా స్పందన లభించిందన్నారు. రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో పాలక పక్షాన్ని సాగనంపే కార్యచరణలో ప్రజలంతానిమగ్నం కావాలని మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా మేమంతా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

బాపట్ల,మార్చి 7,ప్రభాతవార్త: మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. గురువారం వైఎస్ఆర్ చేయూత నాల్గవ విడత నగదు పంపిణి



కార్యక్రమాన్ని అనకాపల్లి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్‌నొక్కి ప్రారంభించారు. డిఆర్‌డిఏ అధ్వర్యంలో జిల్లాలో నూ ఈ కార్యక్రమాన్ని స్థానిక స్పందన సమావేశపు మందిరంలో నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష,శాసన సభ్యులు కోనా రఘుపతి కలిసి జిల్లాలోని అర్హులైన మహిళలకు చెక్కు ను అందించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ మహిళల సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసి,క్రిస్టియన్,ముస్లీం మైనార్టీ సమాజిక వర్గాలకు చెందిన 88.055 మంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ పిడి సిహెచ్ కృష్ణ,డిఆర్‌డిఏ అధికారులు సురేష్,తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో మీడియాది కీలకమైన బాధ్యత: కలెక్టర్

బాపట్ల,మార్చి 7,,ప్రభాతవార్త: ఎన్నికలలో మీడియాకు కీలకమైన బాధ్యత ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక స్పందన సమావేశపు మందిరంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా స్థాయి బ్యూరో జర్నలిస్టులకు గురువారం వర్క్‌షాపు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన



మాట్లాడుతూ ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాలు కల్పించడమే ఎన్నికల కమీషన్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పారదర్శకతతో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా తమ వంతు సహకరించాలన్నారు. ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీ అభ్యర్థులకు సమాన అవకాశాలు ఉంటాయన్నారు. ఏకపక్ష దోరణి మీడియాకు ఉండరాదన్నారు.ఎంసిఎంసీ కమిటి ధ్రువీకరణ పొందిన తర్వాతనే పత్రికలు,చానల్స్‌లో యాడ్స్ ప్రచురించాలని సూచించారు.పెయిడ్ న్యూస్ పరిశీలన ఉంటుందన్నారు. మీడియాకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లను ప్రలోబపెట్టేందుకుఅక్రమంగా తరలిసునతన్న నగదు,మద్యం ఇతరబహుమతులను సీజ్ చేసిన వివరాలన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. అన్ని వివరాలు పారదర్శకంగా మీడియాకు తెలియబరిచేలా చరనయలు తీసుకుంటున్నామనిఆ యనతెలిపారు. హోమ్ ఓటింగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత మీడియాపై ఉందన్నారు.80 ఏఎస్పీ పి.మహేష్,ఏపిఎంఐసి పిడి వెంకటరమణ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య,మీడియా ప్రతినిదులు,తదితరులు పాల్గొన్నారు.

## 'సిద్ధం' సభకు పటిష్ట బందోబస్తు : ఎస్పీ


బాపట్ల,మార్చి 7,ప్రభాతవార్త: బాపట్ల జిల్లాలోని కొరిశపాడు మండలంలో జరగనున్న సిద్ధం బహిరంగ సభకు కావల్సిన అన్నిరక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.ముఖ్యమంత్రిపర్యటన సందర్బంగా



సిద్ధం సభాస్థలాన్ని గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్కింగ్ ప్రదేశాల ఏర్పాట్ల గురించి ,ట్రాఫిక్ డైవర్షన్ గురించి అధికారులకు పలు సూచనలు అందించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్బంగా ఎస్పీ స్వయంగా హెలిప్యాడ్,పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు సూచనలు అందించారు.సభావేదిక,గ్యాలరీలలో భద్రత ఏర్పాట్లను గురించి పార్కింగ్ ,విఐపి పార్కింగ్ ప్రదేశాలలో తీసుకోవలిసిన చర్యలు గురించి చర్చించారు. ఇతర శకల అధికారులను సమన్వయం చేసుకుంటూ తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండాతగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా 28 చోట్ల పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. కమ్యూనికేషన్ ఎస్పీ రాజశ్రీ,చీరాల డిఎస్పీ బి.ప్రసాద్,బాపట్ల డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ,క్రైమ్ విభాగం డిఎస్పీ జగదీష్‌నాయక్,ఏఆర్‌డిఎస్పీ చంద్రమోహన్,కమ్యూనికేషన్ డిఎస్పీ స్వామిబాబు,ఎస్పీ ఇన్స్‌పెక్టర్ వి.మల్లికార్జునరావు,ఇతర పోలీస్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో భారీగా గంజాయి పట్టివేత
## రూ.25లక్షల విలువచేసే 457 కేజిల గంజాయి స్వాదీనం

బాపట్ల, ,ప్రభాతవార్త: బాపట్ల జిల్లాగా ఏర్పడిన తరువాత అన్ని సంచలనాలే గతంలో చిన్న చిన్న సంఘటనలకు,నేరాలకు మాత్రమే పరిమితమైన బాపట్ల జిల్లా కేంద్రానికి తగ్గట్టుగానే నేరాలు,ఘోరాలు చోటు చేసుకుంటున్నాయి.బాపట్ల అంటే విద్యాకేంద్రంగా మంచి పేరు ఉండేది. కాని పరిస్థితుల



ప్రభావంతో పాటుగా పోలీసుల అజాగ్రత్తకూడా దీనికి తోడనే చెప్పాలి.కొన్ని రోజుల క్రితం బాపట్ల లో బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో భారీ నకిలి స్కామ్ సుమారు 1కోటి77లక్షల విలువైన నకిలి బంగారు బయట పడింది ఇదే రాష్ట్రంలో సంచలనం అని ప్రజలు చర్చించుకుంటుండగానే బాపట్ల ప్రజలకు మరోక వార్త ఆచ్చర్యానికి గురిచేసింది.అదే సుమారు రూ.25లక్షల విలువైన 457 కేజిల గంజాయిని సెబ్ సిబ్బంది పట్టుకోవడం. బాపట్లలో సెబ్ అధికారులు ఉన్నతాధికారుల సమాచారం మేరకు గురువారం ఉదయం సుమారు రూ.25లక్షల విలువైన 457 కేజిల భారీ మొత్తాన్ని దాడి చేసి పట్టుకోవడం సంచలనంగా మారింది.బాపట్లలో తరచుగా రెండు నుంచి 10 కేజిల లోపు గంజాయిని పోలీసులు దాడులు చేసి స్వాదీనంచేసుకునే వారు. కాని ఒక్కసారిగా 457 కేజిల గంజాయిని స్వాదీనం చేసుకోవడంతో బాపట్ల ప్రజలు ఉలిక్కిపాటుకు గురైయ్యారు.రాజమండ్రి నుంచి లారీలో 17 గోతాలలో తరలిస్తున్న గంజాయిని బాపట్ల సెబ్ సిఐ వెంకటేశ్వరరావు,చీరాల సెబ్ సిఐ కర్ణ సిబ్బందితో కలిసి బాపట్ల మండల పరిదిలోని మర్రుప్రోలువారిపాలెం వద్ద తనిఖీలు చేసి పట్టుకున్నారు. గంజాయితో పాటు రెండు వాహనాలను సీజ్ చేసి ముగ్గరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్బంగా జిల్లా సెబ్ అధికారి నరసింహారావు మాట్లాడుతూ తణకు కు చెందిన జానకీ రాముడు,గుడిపాటి హరిబాబు,తమిళనాడుకు చెందిన మత్తి దేవరాసు అనే వ్యక్తులు రాజమండ్రి నుంచి చెన్నైకు గంజాయిని తరలిస్తున్నారని వచ్చిన ఉన్నతాదికారుల సమాచారం మేరకు తమ సిబ్బంది దాడి చేసి మర్రుప్రోలువారి పాలెం వద్ద వాహనాలను స్వాదీనం చేసుకున్నారని ఆయనతెలిపారు.గంజాయి తరలిస్తున్న వాహానికి ముందు పైలెట్ వాహనంగా ఉన్న కారును తనీఖీ చేస్తుండగా వెనుక వస్తున్న గంజాయి లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా కనిపించడంతో రెండు వాహనాలను తనీఖీ చేశారన్నారు. గంజాయి తరలిస్తున్న లారీలో జానకీరాముడు,పక్కన దేవరాసు ఉన్నారన్నారు. పైలెట్‌గా వెలుతున్న కారులో ఉన్న గుడిపాటి హరిబాబు ను కూడా అదుపులోకి తీసుకుని వారిని గంజాయి తరలిస్తున్న లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. తమిళనాడు రాష్టానికి చెందిన దేవరాజు రాజమండ్రి లో గంజాయిని కొనుగోలుచేసి తమిళనాడు తరలించి అక్కడ విక్రయిస్తుంటాడన్నారు.బాపట్లలో పెద్ద ఎత్తున 457 కేజిల గంజాయిని తొలిసారిగాస్వాదీనం చేసుకున్నామని గంజాయిని పట్టుకున్న సిబ్బందిని అభినందించారు.జిల్లాలో ఎక్కడైనా అక్రమ మద్యం,నిషేదితవస్తువులు,గంజాయి తరలిస్తే సెబ్,సివిల్ పోలీసులకు సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.ఇప్పటికే బాపట్లలో 405 కేసులలో రూ.25లక్షల రూపాయల విలువచేసే మద్యం సీజ్,ద్వసం చేయడం జరిగిందన్నారు.వేల లీటర్ల బెల్లం ఊటను ద్వసం చేయడంతోపాటు వందల లీటర్ల నాటు సారాను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## గోసేవలో ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'



తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త : స్థానిక వైకుంఠపురం దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గోశాల షెడ్‌ను గురువారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గో పూజను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి తిమ్మానాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ధర్మకర్తల మండలి మెరుగైన సేవలకు ప్రాధాన్యత కల్పించడం ముదావహమని అన్నారు.


## మెరుగైన ప్రయోజనంతో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు: ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి, మార్చి 7, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అర్హులైన పేదలందరికి నివేశన స్థలాలు పంపిణీ చేసే కార్యాచరణకు మెరుగైన ప్రయోజనాలను జతచేసి లబ్ధిదారులకు



అందించడం గతంలో ఎన్నడూ లేని సరికొత్త విధానానికి ప్రాధాన్యత కల్పించడం లబ్ధిదారుల ప్రయోజనం కోసమేనని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. తెనాలి పట్టణంలోని 21నుండి 40వ వార్డుల పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు నివేశన స్థలాలు పంపిణీ చేసే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించామని వారందరికి రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేయడం తమ ప్రభుత్వం పేదల పట్ల చూపించే సేవా నిరతికి నిదర్శనమని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విధాలుగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేసినా ప్రభుత్వం ద్వారా ప్రయోజనం పొందిన ప్రజలు తమ వెంటే ఉంటారని ఆ విధమైన కార్యచరణతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిముందుకు వెళుతున్నారని, అదే విదానాన్ని తాము కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. గతానికి భిన్నంగా సభా కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించడం గమనార్హం. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ ఛైర్మన్లు అత్తోట నాగవేణి, మాలేపాటి హరిప్రసాద్, తాడిబోయిన రమేష్, అధికార పార్టీ కౌన్సిలర్లు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిళ త్యాగానికి ప్రతీకగా చిత్రలేఖనం



తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల త్యాగాన్ని పెదరావూరు జిల్లా పరిషత్ హైస్కూల్ డ్రాయింగ్ టీచర్ పణిదపు వెంకట కృష్ణ కలర్ పేపర్‌పై బ్లేడ్‌తో డిజైన్ చేశారు. మహిళా కొవ్వత్తిలా కరిగిపోతూ ఎన్ని రకాల సేవలు చేస్తుందో తన డిజైన్‌లో పొందుపరిచారు. విద్యార్థి దశ నుండి కుటుంబ పోషణ విషయంలో వైద్యం, పిల్లల పెంపకం, ఉద్యోగం సమాజసేవ ప్రపంచ వ్యాప్తంగా మహిళ గొప్పతనాన్ని త్యాగాన్ని చిత్రంలో రూపొందించే ప్రయత్నం చూపరులను ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వెంకటకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

## 'ఇష్టపడి చదవండి...మంచి మార్కులు సాధించండి'

కొల్లిపర,మార్చి 7 ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తు పదో తరగతిపై ఆధారపడిఉంది కాబట్టి ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల శ్రమను మరిచి పోకుండా చక్కగా చదువుకుని వారికి.. పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి అశోక్‌కుమార్ పేర్కొన్నారు.గురువారం మండల



కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యండ్రపాటి నిఖిల్ ట్రస్ట్ ఆద్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు,పెన్నులు,స్కేల్స్,పెన్సిల్స్ ఉచితంగా పంపిణీ చేసారు.సందర్బంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ పాఠ్యాంశాలకు ఇష్టపడి చదితే మంచి మార్కులు సాధించవచ్చున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదా సాంబిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిని కాంక్షిస్తూ వారికి అందించిన సహాయానికి నిఖిల్ ట్రస్ట సభ్యులను అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజకుమారి, సత్యసుహాసిని, భూపతినాయుడు, కె.ప్రశాంత్,వి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 'మహిళలు విద్యావంతులు కావాలి'


కొల్లూరు, మార్చి 7, ప్రభాత వార్త : మహిళలు విద్యా రంగంలో చైతన్య వంతులు కావాలని ఎంపీడీవో లక్ష్మీకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక



ఎంపీడీవో కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీకుమారి మాట్లాడుతూ పిల్లలను అభివృద్ధి బాటలో నడిపించాలంటే మహిళలు విద్యావంతులై ఉండాలన్నారు. బాల్య వివాహాలను రూపుమాపి ఆడ పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. మహిళలకు సామాజిక రాజకీయ ఉద్యోగ రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిందన్నారు. ప్రభుత్వం మహిళల పేరుతోనే సంక్షేమ పధకాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఉప్పు శిరీష, ఎంపీడీవో లక్ష్మీకుమారిలను మహిళా ఎంపీటీసలు, సర్పంచ్‌లు, సచివాలయాల మహిళా సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం మహిళా సచివాలయ సిబ్బందిని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లను, విద్యా, వైద్య మహిళా సిబ్బందిని ఎంపీడీవో లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ, ఐసిడిఎస్ ఎసిడిపిఓ విజయకుమారి, వైద్య అధికారిణి కావ్య, సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ, నాగరాజకుమారి, ఆర్ఐ త్రివేణి, సచివాలయ మహిళా సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంపీటీసీ సభ్యులు మురాల నాగలక్ష్మీ, నాగళ్ళ మాలతి, శిరీష, తోకలవానిపాలెం సర్పంచ్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గోవాడలో శివరాత్రి సందడి

అమృతలూరు, మార్చి 7, ప్రభాత వార్త: మహాశివరాత్రికి గోవాడ శ్రీబాలకోటేశ్వర స్వామి తిరునాళ్లకు దేవస్థానం తరపున విద్యుత్ ప్రభను పూర్తి చేశామని ఇఓ ఈమని అశోక్‌రెడ్డి, ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ ఆలపాటి రమాదేవి తెలిపారు. ఆలయ ప్రాంగణమంతా రంగురంగుల విద్యుత్ కాంతులతో మెరిసిపోతుంది. మహాశివరాత్రి ముందు రోజు 7వ తేది నుండే శ్రీ బాలకోటేశ్వరస్వామి స్వామి



దర్శనార్థం వచ్చే భక్తులతో గోవాడలో తిరునాళ్ల సందడి మొదలైందని వారు తెలిపారు. గురువారం ఉదయం నుండి భక్తులు శ్రీ బాలకోటేశ్వరుని దర్శించుకొనేందుకు భక్తులు క్యూకట్టారు. పశుపోషకులు హరహరో అంటూ ఆలయం చుట్టూ పశు ప్రదక్షణలు నిర్వహించారు. లారీలు, ట్రాక్‌ల వాహనదారులు వాహనాలను ఆలయ చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. భక్తి కీర్తనలతో ఆలయ ప్రాంగణం శివనామంతో మోరుమ్రోగడం మొదలైంది. పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి: మహాశివరాత్రికి గోవాడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని గోవాడ గ్రామ పంచాయతీ ఇఓ పి.కోమలి, సర్పంచ్ మండవ విజయలక్ష్మి తెలిపారు. శివరాత్రికి ప్రత్యేకంగా 60మంది పారిశుద్య కార్మికులను ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తుల కోసం 10 మంచినీటి చేతిపంపులను ఏర్పాటు చేశామని, మహిళలు ఇబ్బంది పడకుండా 8 మొబైల్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేశామని వారు తెలిపారు.

## గోవాడ హైస్కూల్‌లో ఉపాధ్యాయినిలకు ఘన సన్మానం



అమృతలూరు, మార్చి 7, ప్రభాత వార్త: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని గోవాడ జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.శివశంకరరావు తెలిపారు. మార్చి 8వ తేది మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం హైస్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుహాసిని, ప్రభావతి, మాధురిదేవి, ఆఫీస్ సిబ్బంది నాగజ్యోతి, భాగ్యలక్ష్మిలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాశీశ్రీనివాసరావు, భాస్కరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే గౌతమ బుద్ధ రోడ్డును విస్తరించుకోగలిగాం

మంగళగిరి, మార్చి 7,ప్రభాతవార్త : మంగళగిరి ప్రజల సహకారంతోనే గౌతమబుద్ధ రోడ్డును విస్తరించుకోగలిగామని ఎమ్మెల్యే ఆర్కే తెలిపారు.సుమారు రూ.15కోట్ల వ్యయంతో మంగళగిరిలోని గౌతమబుద్ధ రోడ్డును ఎన్నారై వైద్యశాల నుండి ఆర్ అండ్ బి బంగ్లా వరకు కార్పొరేషన్ అధికారులు విస్తరించారు.రహదారిని ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ 1969లో మంగళగిరి మున్సిపాలిటీ గా ఏర్పడిన తర్వాత రోడ్ల విస్తరణ జరగలేదన్నారు.తాను 2009లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వైసీపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత గౌతమబుద్ధరోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.రోడ్డుకి ఇరువైపులా చిన్న భవనాన్ని కూడా కూల్చకుండానే రోడ్డు విస్తరణ చేయగలిగామని కొన్నిచోట్ల 4వరుసలు,మరికొన్ని చోట్ల ఆరు,ఎనిమిది వరుసలుగా రోడ్డును విస్తరించామని తెలిపారు.దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమరావతి కాలచక్ర ఉత్సవాల సమయంలో ఈ రహదారికి గౌతమ బుద్ధ రోడ్డుగా నామకరణం చేశారని అయితే ఈ రహదారిపై గౌతమబుద్ధుని విగ్రహం లేని విషయాన్ని గమనించి అది కూడా ఏరా ్పటుచేసి ఆవిష్కరించినట్లు తెలిపారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ నిర్మల్ కుమార్,డిఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## 'పోలీసులు చట్ట విరుద్ధంగా సోదాలు దారుణం'

మాచర్ల, మార్చి 7 ప్రభాతవార్తః జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వ్యక్తిగత సిబ్బంది అపార్ట్‌మెంట్‌లో మంగళగిరి ప్రాంత పోలీసులు సోదాలు నిర్వహించడం దారుణమని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజినేయులు అన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో



మాట్లాడారు. ఎటువంటి అనుమతులు లేకుండా సోదాలు చేయడమేంటని ప్రశ్నించారు. తమ అధినేత సిబ్బందిపై అక్రమ కేసులు బనాయించేందుకు పోలీసులు అత్యుత్సాహం చూపుతున్నారన్నారు. తాడేపల్లి పెద్దల ప్రోద్భలంతోనే దాడులు జరిపారన్నారు. మంగళగిరి పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి పులి హరి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్వాధీనం



మాచర్ల, మార్చి 7 ప్రభాతవార్తః పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో గురువారం మాచర్ల సెబ్ అధికారులు దాడులు జరిపారు. మొగిలి వెంకయ్య, తంగెళ్ల నాగరాజు అనే ఇరువురు వ్యక్తులు నాటుసారా కలిగి ఉండడాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. వారివురిని న్యాయాధికారి వద్ద హాజరుపరుచగా రిమాండ్‌కు తరలించారు.

## ప్రతి పేదవానికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: వైకాపానేత 'యెనుముల'

గురజాల, మార్చి 7 ప్రభాతవార్తః ప్రతి పేదవానకి ఇల్లు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి అన్నారు. గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురం టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందించి



మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదవానికి రెండు సెంట్ల స్థలం అందించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. అమ్మ ఒడి, చేయూత, విద్యాదీవెన, వసతి దీవెన, పింఛన్ వంటి నవరత్నాలతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల హృదయాల్లో స్థానం సాధించారన్నారు. గురజాల మండలంలోని ప్రతి గ్రామాన్ని పట్టణంగా తీర్చిదిద్దామన్నారు. వైద్య కళాశాల, హాస్పిటల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ ఛైర్మన్ బడేజాని, ఇష్టకామరెడ్డి, గువ్వల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన దైద ఆలయం

గురజాల, మార్చి 7 ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రం దైద మహా శివరాత్రి పర్వదినానికి సిద్ధమైంది. మండలంలోని దైద బిలంలో వేంచేసియున్న అమరలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ప్రతియేటా శివరాత్రి రోజున భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. వేలాధిగా వచ్చే భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలు కల్పించనున్నారు. స్వామి



వారికి ప్రత్యేక అభిషేకాలు జరపనున్నారు. భారీగా అన్నదానం నిర్వహించనున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా అమరలింగేశ్వరస్వామి అలరారుతున్నారు.

## 'పేదలను ధనికులుగా చేయడమే టీడీపీ ధ్యేయం: 'యరపతినేని'

గురజాల, మార్చి 7 ప్రభాతవార్తః పేదలను ధనికులుగా చేయడమే టీడీపీ ధ్యేయమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంగవరంలో నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎటువంటి వివక్ష, నిబంధనలు



లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీలో భాగస్వాములు కావాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే 18 యేళ్లు నిండిన మహిళకు నెలకు రూ. 1500, తల్లికి వందనం కింద ప్రతి తల్లికి రూ. 15000, దీపం పథకం కింద యేడాదిక 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల ఉద్యోగాలు, యువగళం కింద నిరుద్యోగికి నెలకు రూ. 3 వేలు, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు రూ. 20 వేలు, బీసీలకు రక్షణ చట్టం, ప్రతి ఇంటికి నీటి కుళాయి కనెక్షన్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు, పోటు నాగేశ్వరరావు, బుల్లయ్య, జనసేన నేతలు కటకం అంకారావు, ఉప్పిడి నరసింహారావు, బడిదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు

దుర్గి, మార్చి 7, ప్రభాతవార్త : దుర్గి మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 31వతేదీలోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష నిర్వహించటం జరుగుతుందని పరీక్షా ఫలితాల ఆధారంగా విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 'పది' పరీక్ష విద్యార్థులకు వసతులు కల్పించాలి'

కారంపూడి, మార్చి 7 ప్రభాతవార్త: పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వసతులు కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ప్రధానోపా ధ్యాయులను ఆదేశించారు. గురువారం మండలంలోని మిరియాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉండే విధంగా విద్యార్థులకు విద్యాబోధన అందించాలన్నారు.

**ప్రధానోపాధ్యాయుడికి మెమో జారీ**

పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా రావాలని, సమయపాలన పాటించాలని డీఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. మిరియాల గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో ఒకేరోజు ముగ్గురు ఉపాధ్యాయులు సెలవు పెట్టడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురికి ఒకేసారి సెలవు ఎలా ఇచ్చారని ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ అఫీజ్‌పై మండిపడ్డారు. ఎంఈఓలు ఎం.వెంకటేశ్వర్లు, కె.కాంతారావు, హెచ్‌ఎం యాకసిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలనే ధ్యేయం: అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, మార్చి 7,ప్రభాతవార్త: నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయంగా పనిచేస్తానని సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్యకర్తలు, నాయకులతో ముచ్చటించారు. నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దమే



ధ్యేయంగా పనిచేస్తానన్నారు. సేవా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు మేలు చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యకర్తలు, నాయకులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ నెల 10వ తేదీన మేదరమెట్లలో జరిగే సిద్ధం సభకు కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అక్కి నాగరాజు, ఆకిశెట్టి గాంధీ తదితరులున్నారు.

## స్టేడియం పూర్తిస్థాయి అభివృద్ధికి కృషి చేస్తా: ధూళిపాళ్ల



పొన్నూరు, మార్చి 7,ప్రభాతవార్త: స్టేడియాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మినీ స్టేడియంలో వాకర్స్‌తో మీట్-గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ స్కూల్ కమిటీతోపాటు స్టేడియం కమిటీని ఏర్పాటు చేసి స్టేడియం నిర్మాణానికి శ్రీకారం చేశామన్నారు.ఎంపి రావుల చంద్రశేఖరరెడ్డి నిధులతో నిర్మాణ పనులు కొనసాగినట్లు చెప్పారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి పర్యవేక్షణకు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.

## రానున్న కాలం టిడిపిదే: నాగసాయి వైదీప్తి

పొన్నూరు, మార్చి 7,ప్రభాతవార్త: రానున్న కాలం తెలుగుదేశం పార్టీదే అధికారమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కుమార్తె నాగసాయి వైదీప్తి అన్నారు. పట్టణంలోని నాలుగైదు వార్డుల్లో ఆమె పర్యటించి టిడిపి అధికారంలోకి తేవాలని, ఇక్కడ తన తండ్రి నరేంద్రకుమార్‌ను గెలిపించి పొన్నూరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలతో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ విక్టరీ సంకేతాన్ని చూపిస్తూ జోష్ నింపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. వైకాపా అధికారంలోకి వచ్చాక రాష్ట్రం, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్ తదితరులున్నారు.

# 'భీమా' అందరినీ అలరించేలా ఉంటుంది

**మాచో హీరో గోపీచంద్ తాజా చిత్రం భీమా... ఎ.హర్ష దర్శకత్వం వహిస్తునాననరు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మించారు.. ప్రియాభవానీశంకర్, మాళవిక శర్మ, హీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం మార్చి 8న, మహాశివరాత్రి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు ఎ.హర్ష మీడియాతో మాట్లాడారు..**

**'భీమా' ప్రాజెక్టుతో తెలుగులోదర్శకుడిగా పరిచయం కావటం ఎలా అన్పిస్తోంది? ఈ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

నేను బెంగళూరులో పుట్టిపెరిగాను.. ఇప్పటి వరకు అన్నీ కన్నడ సినిమాలే చేశాను. రాధామోహన్ గారి నిర్మాణంలో వచ్చిన బెంగాల్ టైగర్ సినిమాలో రెండు పాటలకు కొరియోగ్రఫీచేశాను.. ఇపుడు వారి బ్యానర్‌లనే భీమా తెలుగులోదర్శకుడిగా పరిచయంకావటం ఆనందంగా ఉంది.. కోవిడ్ సమయంలో ఈచిత్ర సహనిర్మాత శ్రీధర్ గారు కాల్ చేశారు.. ఆయనే గోపీచంద్ గారితో పరిచయం చేయించారు.. గోపీ చంద్‌గారికి ఓ కథ చెప్పాను. ఆయన కొన్ని మార్పులు చెప్పారు. ఆయన ఎలాం టి కథను కోరుకుంటున్నారో అర్థమైంది.. ఓ ఎనిమిది నెలల గ్యాప్ తీసుకుని భీమా కథను చెప్పాను.. దాదాను స్క్రీన్‌ప్లేతో సహా నేరేట్ చేశాను. కథ, నాన్ లీనియర్ స్క్రీన్‌ప్లే , ఎమోషన్స్ అన్నీ ఆయనకు నచ్చాయి. అలా భీమా మొదలైంది.

**ఈ కథను గోపీచంద్‌కే చెప్పాలని అన్పించటానికి కారణం?**

గోపీచంద్‌గారు వండర్‌ఫుల్ ఆర్టిస్టు.. చాలా మంచి పెర్ఫార్మర్.. ఆయన సినిమాలన్నీ చూశా.. తనకి యూనిక్ బాడీ లాంగ్వేజ్ ఉంది. భీమా పాత్ర ఆయనకే అద్భుతంగా ఉంటుంది.. ఆయన చాలా మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి.. చాలా పాజిటివ్‌గా ఎపుడూ నవ్వు తూనే ఉంటారు. భీమా పాత్రను ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.. అవుట్‌పుట్‌పై సినిమా యూనిట్ అంతా చాలా ఆనందంగా ఉంది.



**ట్రైలర్ చూశాక అఖండతో పోలిక తెచ్చారు? దీని గురించి?**

లేదండీ.. అఖండకు భీమాకు సంబంధం లేదు. అఘెరాలను యాంబియన్స్ కోసం చూపించాం తప్పితే వారు సినిమాలో కీలకం కాదు.

**ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ గురించి?**

ప్రియాభవానీ శంకర్ చాలా చక్కని పాత్ర పోషించింది. నా ఫేవరేట్ క్యారెక్టర్. మాళవిక శర్మ పాత్ర కూడ ఆకట్టుకునేలా ఉంటుంది.

**నిర్మాత రాధామోహన్ గురించి?**

రాధామోహన్‌గారు చాలా పాషన్‌ఉన్న నిర్మాత... సినిమాను అండర్‌స్టాండ్ చేసుకునే నిర్మాత. సినిమాకు కావాల్సిన ప్రతిది సమకూర్చారు. అద్భుతమైన క్వాలిటీతో సినిమాను నిర్మించారు.

**భీమా శివరాత్రికి రావటం ముందే ప్లాన్ చేశారా?**

నిజంగా ఇది మిరాకిల్.. మహాశివరాత్రికి రావాలని ప్రత్యేకంగా ప్లాన్ చేసుకోలేదు.. ఈసినిమా ఆరంభం, ముగింపుశివునితో ఉంటుంది.. హీరోఎద్దుపై వస్తారు.. ఇది కూడ ప్లాన్ చేయలేదు.. హీరో మొదటి డైలాగ్ కూడ శివుని మీద ఉంటుంది.. ఇదంతా శివుని ఆజ్ఞ అని భావిస్తున్నాను.

# 'వెయ్ దరువెయ్' టీజర్ లాంచ్



సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ హీరో, హీరోయిన్లుగా సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దేవరాజు పోత్తూరు నిర్మించిన చిత్రం 'వెయ్ దరువెయ్'. లక్ష్మీ నారాయణ పొత్తూరు సమర్పణలో వస్తున్న ఈ మూవీకి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధనయతలను నవీన్‌రెడ్డి నిర్వహిస్తున్నారు.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్‌ను తాజాగా నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. తక్కువ టైంలో దేవరాజ్ గారు, దర్శకుడు నవీన్‌రెడ్డి గారు ఈచిత్రాన్ని గొప్పగా తీశారన్నారు.. సాయిరామ్ శంర్ నాకుబ్రదల్ లాంటి వారన్నారు. అతని ఫుల్ ఎనర్జీని ఈచిత్రంలో చూడబోతు న్నారని తెలిపారు. పాటలు, లిరిక్స్ బాగున్నాయని తెలిపారు.. ఈసినిమాలో కామారెడ్డి నుంచి హీరో వస్తాడని కానీ కామారెడ్డి నుంచి హీరోలే వస్తారని కేవీఆర్‌గారు నిరూపించారని అన్నారు. మార్చి 15న ఈచిత్రంరాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కేవీ రమణారెడ్డి, నిర్మాత దేవరాజ్, డైరెక్టర్ నవీన్‌రెడ్డి, సాయి రామ్‌శంకర్, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్, సత్యం రాజేష్, ప్రభాస్ శీను ప్రసంగించారు.



లేటెస్ట్ ట్రెండీ లుక్ జాన్వీకపూర్

# 'రోటి కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

ప్రముఖ నిర్మాత, లక్కీమీడియా అధినేత బెక్కం వేణుగోపాల్, సృజన్‌కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్... హర్షనర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈ చిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు.. ఈచిత్రానికి సంబంధించిన ఇటీవల విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచిస్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు.. నిర్మాత



బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, కథను నమ్మి, ఎమోషనల్‌గా ఫీల్ అయి చేసిన సినిమా అన్నారు. నేను మొద ట్నుంచి కంటెంట్‌ను నమ్మి సినిమాలు చేస్తూ వచ్చానని తెలిపారు.. ప్రేక్షకులు కూడా నాకు అన్ని విధాలా సపోర్ట్ చేశారని తెలిపారు. ఈ కథను కూడ కష్టపడి ఇష్టపడి , నమ్మి చేస్తున్న సినిమా అన్నారు. ఏప్రిల్ 12న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని ఆయనతెలిపారు. తప్పకుండా జనాధరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, దర్శకుడిని కావాలన్న నా 15 ఏళ్ల కల నాకు ఈసినిమాతో తీరిందన్నారు. ఈసినిమా తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. టీం అంతా సహకరించినట్టు తెలిపారు. అన్ని రకాల ఎమో షన్స్ ఇందులో ఉంటాయన్నారు.అన్నివర్గాల వారికి నచ్చు తుందని హీరోల్లో ఒకరైన హర్ష తెలిపారు. తమ మీద నమ్మకం ఉంచి చిత్రంలో నటించే అవకాశం ఇచ్చినందుకు దర్శక,నిర్మాతలకు థాంక్స్ అని తరుణ్, సుప్రజ్‌లు తెలిపారు.

# 'ప్రసన్న వదనం' బ్లాక్ బస్టర్ అయ్యే సినిమా: సుహాస్



యంగ్ టాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందుతున్న సస్పెన్స్‌థ్రిల్లర్ ప్రసన్న వదనం.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్దఅసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వైకె దర్శకత్వం వహించారు. జెఎస్‌మణికంఠ టిఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాదాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లు మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు సాయి రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.టీజర్ అద్భుతంగా ఉందన్నారు. కథలోని పాయింట్ అదిరిపోయేలా ఉందన్నారు. టీజర్ చాలా నచ్చిందన్నారు.ఈసినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. సుహాస్ మాట్లాడుతూ, సినిమాచాలా బాగా వచ్చిందన్నారు. దర్శకుడు అర్జున్‌కు ధన్యవాదాలు అని చెప్పారు. దర్శకుడు అర్జున్, హీరోయిన్ రాశిసింగ్, నిర్మాతలు మాట్లాడారు.

# 'విశాలాక్షి' ప్రారంభం



కేతిక హన్మయశ్రీ సమర్పణలో యుకె ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ శంకర్, మహేష్ యడ్లపల్లి, ఆయూషి పటేల్, అనుశ్రీ లీడ్‌రోల్స్ లో పవన్‌శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు.. పల్లపు ఉదయ్ కుమార్ నిర్మిస్తున్న చిత్రం విశాలాక్షి... తాజాగా ప్రసాద్ ల్యాబ్‌లో సినీ ప్రముఖుల సమక్షంలో ఈచిత్రం ప్రారంభమైంది.. దర్శకుల సంఘం అధ్య క్షుడు వీరశంకర్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి క్లాప్ ఇచ్చారు. దర్శక, నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ కెమెరా స్విచ్చా న్ చేశారు. అనంతరం కాన్సెప్ట్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. దర్శకుడు పవన్ శంకర్ మాట్లా డుతూ, మంచి సస్పెన్స్‌తో ఈచిత్రంఉంటుం దన్నారు.. నిర్మాత పల్లపు ఉదయ్‌కుమార్,డిఓపి ఉరుకుందరెడ్డి, విజయ్ శంకర్, మహేష్ యడ్లపల్లి, అయూషి పటేల్, అనుశ్రీ తదితరులు మాట్లాడారు.

# 'గామి'ని థియేటర్లలో ఎంజాయ్ చేయాలి : అడివిశేష్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక చిత్రం 'గామి',. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహిస్తున్నారు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్ శబరీష్ నిర్మించిన ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్... ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కుమంచిస్పందన వచ్చింది. ఈచిత్రం మార్చి 8న విడుదలకానుంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. హీరో అడివిశేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఈవేడుకలో భాగంగా కావటం ఆనందంగా ఉందని అన్నారు. విశ్వక్‌సేన్ అద్భుతమైన టాలెంటెడ్ నటుడని అన్నారు.. తన నిజాయితీ గల మనసు కోసమే ఇక్కడకు వచ్చానని




అన్నారు. గామి ట్రైలర్ చూసిన తర్వాత సినిమా హిట్ అవ్వాలని అన్పించిందన్నారు. అందరం థియేటర్లలో కలుద్దామని, ఈసినిమాను ఎంజాయ్ చేద్దామన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, దర్శకుడి మాటల్లోని నిజాయితీని నమ్మానని అన్నారు. దాని ఫలితమే నా జీవితంలో గామి లాంటి సినిమా ఉందన్నారు జీవితంలో నేను కలిసిన అత్యంత నిజాయితీగల వ్యక్తి విద్యాధర్ అని అన్నారు.విక్కీఅన్న ప్రాజెక్టులోకి రావటం మా నమ్మకం నిజమైందని, ఆయన రావటంతో సినిమా స్కిల్ పెరిగిందని తెలిపారు.. నరేష్ అద్భుతమైన సంగీతం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్ కాగిత, హీరోయిన్ చాందినీ చౌదరి, దర్శకుడు వశిష్ట, ఎస్కేయన్, దర్శకుడు అజయ్‌భూపతి, నవదీప్ తదితరులు మాట్లాడారు.

# ఇటలీలో సాంగ్ షూటింగ్

యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్, నాగ్ అశ్విన్ క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న భారీ చిత్రం కల్కి 2898 ఏడి.. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికాపడుకొనే, దిశాపటానీ వంటి ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించబోతోంది.. తాజాగా యూనిట్ సాంగ్ షూటింగ్ కోసం ఇటలీ వెళ్లింది. ప్రభాస్, నాగ్ అశ్విన్, దిశాపటానీతోపాటు యూనిట్ కలిసి దిగిన ఫొటోను ఈసందర్భంగా మేకర్స్ షేర్‌చేశారు. ఇటలీలోని అద్భుతమైన లొకేషన్స్‌లో పాటను చాలా గ్రాండియర్‌గా చిత్రీకరించనున్నారు.. ఈచిత్రం



గత ఏడాది శాన్ డియాగోకామిక్ -కాన్‌లోసంచలనం సృష్టించింది.. టీజర్ గ్లింప్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈచిత్రం సైన్స్‌ఫిక్షన్ చిత్రంగా ప్రేక్షకులకు దృశ్యకావ్యాన్ని అందించబోతోంది... ప్రేక్షకులు ఎంతోఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రం మే 9నప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డులు-2024

ఎంతో మంచి గొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక, నిరానమతలు తెలుగు సినిమా ఘనతను ప్రపంచానికి చాటారు. అలాంటి వారిని గౌరవించుకునే ప్రయత్నం చేస్తోంది ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డుల కార్యక్ర మం. తెలుగు ఫిల్మ్ అండ్ టెలి విజన్ వెల్ఫేర్ ఫోరమ్ నుంచి నాగబాల సురేష్ ఆధ్వర్యంలో ఈ అవార్డుల కార్యక్రమాన్ని



నిర్వహి స్తున్నారు. విజన్ వివికె హౌసింగ్ ప్రై.లి. సంస్థ అధినేత విజయ్ కుమార్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు తీసుకున్నారు.. ఈనెల 16న హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఐకాన్స్ అవార్డుల కార్యక్రమం జరగనుంది.. కాగా గురువారం ఫిలించాంబర్‌లో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. నటి దివ్యవాణి, జ్యూరీ సభ్యుడు జర్నలిస్టు ప్రభు తదితరులు ప్రసంగించారు.







# 370 అధికరణం రద్దుతోనే కాశ్మీర్‌ప్రజలకు స్వేచ్ఛ



## జమ్ముకాశ్మీర్‌లో ప్రధానిమోడీ

**శ్రీనగర్, మార్చి 7:** కాశ్మీరీ ప్రజలు ఇపుడు స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారని, వారి మనసులు గెలుచుకునేందుకు వారి సంక్షేమానికి మరింతగా కృషిచేస్తామనిప్రధానిమోడీ అన్నారు. 370వ అధికరణం రద్దు తర్వాత తొలిసారి కాశ్మీర్‌పర్యటనకు వచ్చిన మోడీ గురువారం అక్కడి మాట్లాడుతూ ప్రజలకు ముందుగా రంజాన్; మహాశివరాత్రిశుభాకాంక్షలు తెలిపారు. కొత్తకాశ్మీర్‌లో ప్రజలు ఇపుడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారని, 370వ అధికరణం రద్దువల్లనే ఇది సాధ్యం అయిందన్నారు. శ్రీనగరంలోని బక్షి స్టేడియంలో జరిగినసభలో మోడీ మాట్లాడుతూ కాంగ్రెస్, అనుబంధ పార్టీలపైనే ఎక్కువ విమర్శలుచేసారు. స్థానికంగా ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీపేర్లను ఎత్తకుండా 370వ అధికరణం రద్దును సమర్థిస్తూ ప్రసంగించారు.

అధికరణం రద్దు తర్వాత కాశ్మీర్ అభివృద్ధి, ప్రగతిలో కొత్తశిఖరాలకు చేరుతోందన్నారు. స్థానికులు స్వేచ్ఛగా జీవిస్తున్నారని, ఈ స్వాతంత్ర్యం కేవలం 370వ అధికరణం రద్దు వల్లనే సాధ్యం అయిందని మోడీ అన్నారు. దశాబ్దాల కాలంలో కాంగ్రెస్, మిత్రపక్షాలు జమ్ము కాశ్మీర్‌ప్రజలను తప్పుదోవ పట్టించారని, 370వ అధికరణంపై తప్పుడుప్రచారంచేసారని మోడీ విమర్శలుచేసారు. నేటి కార్యక్రమంలో సుమారు లక్షమందికిపైగా పాల్గొన్నారని, దశాబ్దాలుగా తామంతా ఎదురుచూస్తున్న కొత్త కాశ్మీర్ ఇదేనని ప్రధాని అన్నారు. ఈ కొత్తకాశ్మీర్‌కోసమే ఆనాడు శ్యామప్రసాద్ ముఖర్జీ తన ప్రాణాలను త్యాగం చేసారన్నారు. మీచిరునవ్వు వ్యక్తిత్వాలను ఇపుడు దేశం మొత్తంచూస్తోందని, ఇదే దేశప్రజలందరూ కోరుకున్నదని అన్నారు. కాశ్మీర్ మాకుటుంబం అని భావించామని, ఈ కుటుంబం ఎల్లవేళలా మాహృదయాల్లో నిలుస్తుందన్నారు. వారుసైతం మనమంతా కుటుంబంఅని భావించాలని సూచించారు. 370వ అధికరణం కొందరు రాజకీయ నాయకులు, కొన్ని కుటుంబాలకు మాత్రమేమేలు చేసిందని, కాశ్మీర్‌కు వారసత్వ రాజకీయాలు శాపంగా మారాయని, స్వాతంత్ర్యం సిద్ధించిన పుటినుంచి ఈ దుష్టపాలన కొనసాగిందన్నారు. ప్రజలు ఇపుడే వాస్తవాలు తెలుసుకుంటున్నారని, ఇకపై నమ్మబోరని మోడీ పేర్కొన్నారు. సమాన అవకాశాలతో కాశ్మీర్ ఇపుడు ప్రగతిపథంలోకి వెళుతోందన్నారు. కాశ్మీర్‌ప్రజలకు దేశంలోని ఇతరప్రాంతాల తరహాలోనే సమానహోదా సమాన హక్కులు ఉంటాయన్నారు. స్థానికులు అన్ని చట్టాలనుంచి ప్రయోజనం పొందుతారని, నిరుపేదల సంక్షేమ పథకాలు ఏకకాలంలో ఇక్కడ కూడా అమలవుతాయని మోడీ హామీ ఇచ్చారు. కాశ్మీర్‌లోనే పెళ్లిచేసుకోండి ప్రచారంలో విస్తృతంగా పాల్గొనాలని, భారతీయులు కాశ్మీర్ లోకూడా వివాహాలు స్వేచ్ఛగాచేసుకోవచ్చన్నారు. జి20 సమావేశాన్ని కూడా శ్రీనగర్‌లో గత ఏడాది విజయవంతంగా నిర్వహించామన్నారు. గత ఏడాదే రెండుకోట్లమంది పర్యాటకులు శ్రీనగర్‌కు వచ్చారన్నారు. విదేశీయుల రాకకూడా పెరిగిందని, సందర్శకులు విడియోలు, రీల్స్‌ను కూడాచేసుకుంటున్నారని, వైరల్‌చేస్తున్నారని, ఇదెంతో శుభపరిణామమన్నారు. వ్యవసాయ రంగానికి ఐదు వేల కోట్ల పథకాలనుప్రకటించిన మోడీ కాశ్మీర్‌లో శీతలగిడ్డంగి వ్యవస్థను పెంచుతామన్నారు. ఇప్పటికే రెండు ఎయిమ్స్, ఏడు వైద్యకళాశాలలు, రెండు కేన్సర్ ఆసుపత్రులు ఏర్పాటుచేసారన్నారు. కాశ్మీర్‌కు రెండు వందే భారత్ రైళ్లకూడా ఏర్పాటుచేసామన్నారు. కొత్త ప్రాజెక్టులతో జమ్ము, శ్రీనగర్ నగరాలు స్మార్ట్ సిటీలుగా మారుతున్నాయన్నారు. కమలానికి కాశ్మీర్‌కు ఎంతో అనుబంధం ఉందని, జమ్ముకాశ్మీర్‌కు కమలంతోను, బిజెపితోను విస్తృత అనుబంధం ఉందన్నారు. కాశ్మీర్ శీతాకాలక్రీడల కేంద్రంగా మారుతోందని వెయ్యిమందికిపైగా క్రీడాకారులు దేశవ్యాప్తంగా ఖేలో ఇండియా శీతల క్రీడల్లో పాల్గొంటున్నారని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 17 జిల్లా క్రీడా స్టేడియాలు ఉన్నాయన్నారు. అధికరణం రద్దు తర్వాత కాశ్మీర్‌లోయలో చేపట్టిన అభివృద్ధిని లెఫ్టినెంట్ గవర్నర్ వివరించారు.



## బెంగళూరులో తీవ్రమైన నీటి ఎద్దడి

**బెంగళూరు,మార్చి7:** కర్ణాటక రాజధాని బెంగళూరులో తాగునీటి సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుంది. కనీసం అవసరమైన నీటికోసం స్థానికులు వాటర్ ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. దీంతో ఇదే అదనుగా కొందరు సొమ్ము చేసుకుంటూ నిలువుదోపిడీకి పాల్పడుతున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో తాగునీటి సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో బోర్‌వెల్స్ ఎండిపోవడంతో తీవ్రమైన నీటి సంక్షోభం నెలకొంది. మార్చిలోనే నీటి కష్టాలు మొదలవడంతో నగరవాసులు అల్లాడిపోతున్నారు. దీంతో ఇదే అదనుగా కొందరు సొమ్ము చేసుకుంటూ నిలువుదోపిడీకి పాల్పడుతున్నారు.అనేక ప్రైవేటు వాటర్ ట్యాంకర్లు నీటి పంపిణి కోసం నివాసితుల నుంచి విపరీతంగా ఛార్జ్ చేస్తున్నారు. గతంలో రూ. 600 ఉన్న నీటి ట్యాంకర్ ధరను అమాంతం రూ. 2వేలకు పెంచేశారు. కొన్నిప్రాంతాల్లో అయితే రూ.3వేలు కూడా వసూలు చేస్తున్నారు. ప్రైవేటు వాటర్ ట్యాంకర్స్ దోపిడీతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలోను ట్యాంకర్ల దోపిడీకి చెక్‌పెట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ట్యాంకర్లకు కచ్చితమైన ధరను నిర్ణయించింది. బెంగళూరు నగరానికి నీటిని సరఫరా చేసేందుకు దాదాపు 200 ప్రైవేటు ట్యాంకర్లను కాంట్రాక్ట్ ప్రాతిపదికను నియమించింది. బీఎండబ్ల్యూఎస్ఎస్‌బీ విజ్ఞప్తి మేరకు బెంగళూరు నగర జిల్లా కలెక్టర్ ట్యాంకర్ల రేట్లను ప్రామాణికం చేశారు. ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ ఆపరేటర్లు రవాణా చేసే నీటి పరిణామం, ప్రయాణించిన దూరం ఆధారంగా ధరలను నిర్ణయించారు. కొత్త నిబంధనల ప్రకారం .. 5కిలోమీటర్ల పరిధి దూరానికి 6వేల లీటర్ల నీటి ట్యాంకర్ ధర రూ.600గా నిర్ణయించారు. అదే విధంగా 8వేల లీటర్ల ట్యాంకర్‌కు రూ.700, 12వేల లీటర్ల ట్యాంకర్లకు రూ.1,000గా నిర్ణయించారు. 5 కిలీమీటర్ల మించి ప్రయాణిస్తే దూరానికి అనుగుణంగా రేట్లు పెరుగుతూ వస్తాయి.

## రేషన్ కార్డు అడ్రస్ ప్రూఫ్ కాదు
## ప్రజా పంపిణీ కోసమే: హైకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి7:** రేషన్ కార్డు అడ్రస్ ప్రూఫ్ కాదని, ప్రజా పంపిణీ కోసం మాత్రమేనని ఢిల్లీ హైకోర్టు తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నిత్యావసర వస్తువులను పొందేందుకు ప్రత్యేకంగా రేషన్ కార్డు జారీ చేస్తారని పేర్కొంది. ఈ నేపథ్యంలో రేషన్ కార్డును చిరునామా లేదా నివాసానికి సంబంధించినరుజువుగా పరిగణించలేమని హైకోర్టు స్పష్టంచేసింది. ఢిల్లీలోని కాత్పుత్లీ కాలనీని అభివృద్ధి చేసిన తర్వాత పునరావాస పథకం కింద ప్రత్యేమ్నాయ వసతి కల్పించాలని కోరుతూ పూర్వపు నివాసితులు దాఖలు చేసిన పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి చంద్రధారిసింగ్ విచారణ జరిపారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందేందుకు తప్పనిసరి ధృవీకరణ పత్రంగా కార్డు ఉండాని అధికార నోటీలో పేర్కొనడాన్ని తప్పుపట్టారు. ఈ నిర్ణయం ఏకపక్షం, చట్టవిరుద్ధం కాగా, అన్నారు. కాగా, రేషన్ కార్డు నిర్వచనం ప్రకారం దానిని జారీ చేయడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని న్యాయమూర్తి వివరించారు. ప్రజలకు అవసరమైన ఆహార పదార్థాలను సరసమైన ధరలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించడమే రేషన్ కార్డు లక్ష్యంమని తెలిపారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డును అడ్రస్ ప్రూఫ్ లేదా నివాస గుర్తింపుగా రుజువుగా పరిగణించలేమని కోర్టుఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# జెలెన్‌స్కీ, గ్రీక్ పిఎంకు తప్పిన ముప్పు



## రష్యా క్షిపణి దాడిలో ఐదుగురు మృత్యువాత

**ఒడెస్సా (ఉక్రెయిన్), మార్చి 7:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, గ్రీక్ ప్రధానమంత్రి కిరియాకోస్ మిత్సటాకోస్ ప్రాణాంతక దాడి నుంచి తప్పించుకొన్నట్లు తెలుస్తోంది. రష్యా ప్రయోగించిన ఓ క్షిపణి వారి కాన్వాయ్‌కు కేవలం 500 మీటర్ల దూరంలో పడింది. ఈ ఘటన నల్ల సముద్ర తీరంలోని ఒడెస్సా నగరంలో చోటుచేసుకుంది. ఉక్రెయిన్ పర్యటనకు వచ్చిన కిరియాకోస్‌తో కలిసి జెలెన్‌స్కీ నగర సందర్శనకు బయల్దేరిన సమయంలో ఈ ఘటన జరిగింది. పేలుడు జరిగిన ప్రదేశం నుంచి పుట్టగొడుగు ఆకారంలో భారీగా పొగ పైకి ఎగసిపడటాన్ని ప్రత్యక్ష సాక్షులు వీక్షించారు. ఈ దాడిలో ఐదుగురు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ నౌకాదళ ప్రతినిధి వెల్లడించారు. రెండేళ్లుగా జెలెన్‌స్కీ యుద్ధ క్షేత్రాల్లోని సైనికులను ఉత్సాహపరిచేందుకు పర్యటనలు చేస్తున్నారు.ఆయనతోపాటు పలువురు ప్రపంచ నాయకులను కూడా తీసుకెళుతున్నారు. కానీ, బుధవారం నాటో సభ్యదేశమైన గ్రీక్ ప్రధాని ఉండగానే ఈ దాడి జరగడం గమనార్హం. ఇది ఏమాత్రం విజయవంతమైనా యుద్ధం ఊహకందనంత తీవ్రమయ్యేది.

ఈ దాడి ఘటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. 'నేను ఈరోజు దాడిని చూశారు. మనం ఎలాంటి వారిని ఎదుర్కొంటున్నామో మీరు తెలుసుకోవచ్చు. ఆ దాడిలో కొందరు మరణించారని తెలిసింది. మరింత సమాచారం రావాల్సి ఉంది. మేము ఆత్మరక్షణ చర్యలు చేపట్టడం అన్నింటికంటే అత్యంత కీలకం. అందుకు గగనతల రక్షణ వ్యవస్థ అవసరం' అని పేర్కొన్నారు. యుద్ధం కారణంగా జరిగిన నష్టాన్ని గ్రీకు ప్రధానికి చూపించారు. మరోవైపు ఈ దాడిని రష్యా రక్షణ శాఖ ధ్రువీకరించింది. తాము ఒడెస్సాలోని ఓ హ్యాంగర్‌ను అత్యంత కచ్చితత్వంతో లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించింది. అక్కడ ఉక్రెయిన్ దళాలు సముద్ర డ్రోన్లను సిద్ధం చేస్తున్నాయని తెలిపింది. ఈ దాడి విజయవంతమైందని పేర్కొంది. కానీ, ఈ ప్రకటనలో జెలెన్‌స్కీ పేరును ఎక్కడా ప్రస్తావించలేదు.

## ఎనిమిది శాతానికి భారత్ జిడిపి వృద్ధి:ఆర్బీఐ గవర్నర్



**న్యూఢిల్లీ, మార్చి 7:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ జిడిపి ఎనిమిది శాతానికి చేరుకోవచ్చని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ పేర్కొన్నారు. ప్రభుత్వం రెండోసారి వేసిన ముందస్తు అంచనాలపరంగా చూపించిన7.6శాతంకంటే వేగంగా వృద్ధిచెందుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధిరేటు 7.6 శాతంకంటే ఎనిమిది శాతానికిచేరుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికవ్యవస్థ ఏడుశాతం చొప్పున వృద్ధిచెందుతుందని ఆర్బీఐ గవర్నర్ చెప్పారు. 2024లో జనవరిలో ద్రవ్యోల్బణ రేటు 5.1శాతానికి తగ్గినప్పటికీ ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయని ఆర్బీఐ గవర్నర్ చెప్పారు. ప్రపంచ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్నాయని, సరఫరా గొలుసు వ్యవస్థకూడా సవాలుగా మారిందని ఆహారపదార్థాల ధరలుకూడా ఆందోళన కలిగి స్తున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం రేటు 5.1శాతానికి తగ్గిందని, అయితే ఇది ఆర్బీఐ లక్ష్యం నాలుగుశాతానికి ఇంకా 110 బేసిస్ పాయింట్ల దూరంలో ఉందన్నారు. ద్రవ్యోల్బణ రేటును నాలుగుశాతానికి తీసుకురావడమే ఆర్బీఐ లక్ష్యమని తెలిపారు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై తీసుకున్న చర్యపై వచ్చిన విమర్శలపై ఆర్బీఐ గవర్నర్ స్పందించారు. ఆర్బీఐ చర్యనియంత్రిత సంస్థకు వ్యతిరేకంగా ఉందని ఏ ఫిన్‌టెక్ కంపెనీకి వ్యతిరేకంగా లేదని అన్నారు. కేవలం 15శాతం మంది మాత్రమే తమతమ ఖాతాలను పేటిమ్ యాప్‌తో లింక్ చేసుకున్నారని, వారికి ఈనెల 15వ తేదీవరకూ ఇచ్చిన గడువు సరిపోతుందన్నారు. 85శాతం మంది కస్టమర్లు తమ ఇతర బ్యాంకు ఖాతాలు కూడా లింక్‌చేసుకున్నందున వారిఖాతల్లో సొమ్ముకు ఎలాంటి భయం లేదన్నారు. వారి చెల్లింపులు కూడా ఎలాంటి ప్రభావం లేకుండా జరుగుతాయన్నారు. కేవలం 15నుంచి 20 శాతం కేవలం పేటిఎం బ్యాంకుతో మాత్రమే లింక్‌చేసుకున్నారని, అలాంటి వారికి మాత్రమే ఈ గడువు ఇచ్చామన్నారు. కక్షసాధింపు చర్యకాదని, నియంత్రిత చర్యమాత్రమేనన్నారు.

## లష్కరే తోయిబా మిలిటెంట్ గుజ్జర్‌పై హోంశాఖ వేటు
### నిషేధిత ఉగ్రవాదిగా వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 7:** లష్కరేతాయిబాకు చెందిన ఉగ్రవాది మహ్మద్ ఖాసిమ్ గుజ్జర్‌ను కేంద్ర హోంశాఖ నిషేధిత ఉగ్రవాదిగాప్రకటించింది. అనేక ఉగ్రకుట్రలకు సంబంధించినకేసుల్లో గుజ్జర్‌ప్రమేయం ఉందని అందువల్లనే ఎల్‌ఇటి కమాండర్‌ను నిషేధిత ఉగ్రవాదిగా ప్రకటించినట్లు వెల్లడించారు. దేశ సమగ్రత, ఐక్యతకు భంగం వాటిల్లే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాల్లోకి పాల్పడే ఎవరినైనాసరే ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు ఉంటాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. గుజ్జర్ అలియాస్ సల్మాన్ ఆలియాస్ సులేమాన్ దేశంపైయుద్ధాన్ని ప్రకటించేవిధంగా యువతను రెచ్చగొట్టాడు. అలాగే లెక్కకుమించిన ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొనడంతోపాటు కొన్నింటికి పథకరచన కూడా చేసాడు. అధునాతన మారణాయుధాలు, నగదు వంటి వాటిని సరిహద్దులను దాటించి ఉగ్రకార్యకలాపాలకు వినియోగించినట్లు హోంమంత్రి వివరించారు.

# రష్యా ఉగ్రవాదుల జాబితాలో చెస్ దిగ్గజం



## గ్యారీ కాస్పారోవ్ పేరును చేర్చిన మాస్కో

**మాస్కో:** రష్యాలో అధ్యక్షుడు పుతిన్ విమర్శకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సిందే. వారిపై ఆంక్షలు ప్రాణాంతక దాడులు కోకొల్లలుగా జరుగుతాయి. తాజాగా చెస్ దిగ్గజం గ్యారీ కాస్పరోవ్‌పై ఆదేశం కఠిన ఆంక్షలుప్రకటించింది. ఆయనను ఉగ్రవాదులు, అతివాదులు జాబితాలో చేర్చింది. 60 ఏళ్ల కాస్పరోవ్ చదరంగంలో అనేకమార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచారు. ఆయన రాజకీయంగా తన అభిప్రాయాలను బలంగా వినిపిస్తుంటారు. పుతిన్ విధానాలను ఎండగడుతుంటారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను పలుమార్లు ఖండించారు. ఈ క్రమంలో రోస్‌ఫిన్‌మానిటరింగ్ అంటే రష్యా ఆర్థిక పర్యవేక్షణా సంస్థ కొత్తగా ఉగ్రవాదుల జాబితాను విడుదలచేసింది. దానిలో గ్యారీ కాస్పరోవ్‌పేరును చేర్చింది. అందుకు దారితీసిన కారణాలు మాత్రం వివరించలేదు. ఈ జాబితాలోని వ్యక్తుల బ్యాంకు లావాదేవీలపై ఆంక్షలు ఉంటాయి. వారి ఖాతాలను ఉపయోగించాలనుకున్న ప్రతిసారి అధికారుల అనుమతి తీసుకోవాలి. అణిచివేతకు భయపడి 2014లోనే ఆయన దేశం విడిచి వెళ్లిపోయారు. దశాబ్ద కాలంగా అమెరికాలో ఉంటున్నారు.

2022లో రష్యా న్యాయశాఖ ఆయనపై విదేశీ ఏజెంట్ అనే ముద్రవేసింది. కాస్పరోవ్ పట్ల అనుసరించిన వైఖరిని మానవహక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రత్యర్థుల అణిచివేతకు ఈ ఆంక్షలను ఆయుధంగా ఉపయోగిస్తోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే ఇటీవలే ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ మరణం పలు అనుమానాలను పెంచిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఐదు హామీలు
### యువత, స్టార్టప్, సామాజిక భద్రత పథకాలపై రాహుల్ ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 7:** దేశంలోయువతను పట్టిపీడిస్తున్న సమస్యలను పరిష్కరించేందుకుగాను ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్ గాంధీ ఐదు హామీలు ప్రకటించారు. ఉపాధి కల్పన, శిక్షణ, స్టైఫండ్, స్టార్టప్‌నిధులు వంటివి రాహుల్ ప్రకటించిన ఐదు హామీల్లో ఉన్నాయి. ప్రతి పట్టభద్రుడు, డిప్లొమా హోల్డర్ 25 ఏళ్లలోపు వారికి ఉద్యోగం గ్యారంటీ అని ప్రకటించారు. అంతేకాకుండా ఉద్యోగార్థులైన యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కాలంలో లక్ష రూపాయలు ఏడాది కాలానికిగాను ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోని అందరు యువతకు అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పిస్తుందని రాజస్థాన్‌లోని బన్స్వారా జోడోయాత్రలో ప్రకటించారు. గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు ఈ శిక్షణ ఉపకరిస్తుందన్నారు. పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులకు కూడా ఈ శిక్షణ అందుతుందన్నారు. ఈ అప్రెంటిస్ షిప్‌లో ఏడాదికాలం కొనసాగుతారని, లక్షరూపాయలు కూడా ఈ శిక్షణ కాలంలో ఇస్తారన్నారు. ప్రభుత్వశాఖల్లో దేశవ్యాప్తంగా 30 లక్షల ఖాళీలున్నాయని, అధికారంలోనికి రాగానే ప్రాధాన్యతాక్రమంలో 30 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎలాంటి పేపర్ లీకేజిలు ఉండవని కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. స్టార్టప్‌లకు నిధులు, అసంఘటిత రంగ కార్మికులకు సామాజికభద్రత సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇందుకోసం ఐదువేల కోట్లతో స్టార్టప్ నిధిని ఏర్పాటుచేస్తామన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించాలనుకుంటున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంతోఅనువుగా ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రతిజిల్లాలోను కూడా ఇలాంటి స్టార్టప్‌లనుప్రోత్సహిస్తామని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీని వెంటాడుతున్న ఓటమి భయం
## అందుకే అమేథి అభ్యర్థిని ప్రకటించలేదు: కేంద్ర మంత్రి స్మృతి ఇరాని



**అమేథి, మార్చి 7:** ఓటమి భయం వెంటాడుతున్నందువల్లనే కాంగ్రెస్ పార్టీకి అమేథిలో పోటీచేసే అభ్యర్థిని ప్రకటించలేకపోతున్నదని కేంద్రమంత్రి స్మృతి ఇరాని అన్నారు. ఇప్పటికీ తనపై కాంగ్రెస్‌నుంచి ఎవరు పోటీచేస్తున్నారన్నది తెలియదని, దీన్నిబట్టి ఓటమి భయం ఆ పార్టీని వెంటాడుతోందని అర్థం అవుతోందని పేర్కొన్నారు. ఇదే అమేథి ప్రజల శక్తి అని ఆమె పేర్కొన్నారు. అమేథినుంచి తనపై ఎంతో నమ్మకంతో గెలిపించారని, తనపై నమ్మకంతోనే బిజెపి తనకు మళ్లీ టికెట్ ఇచ్చిందని, అందుకు అనుగుణంగానే అమేథిప్రజలకు కట్టుబడి అభివృద్ధి, నిత్యసేవలు అందిస్తానన్నారు. నియోజకవర్గంలో సుమారు 281 ప్రాజెక్టులకు ఆమె ప్రారంభోత్సవాలు, భూమిపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీకి అమేథిలో అభ్యర్థినిప్రకటించే ధైర్యం లేదన్నారు. అయితే అంతకుముందు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ సింఘాల్ మాట్లాడుతూ తమ పార్టీ నేత రాహుల్ గాంధీ ఈసారి అమేథినుంచి పోటీ చేస్తారని, త్వరలోనే ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ ప్రకటిస్తుందని అన్నారు. అమేథినుంచి రాహుల్‌గాంధీ 2002 నుంచి 2019వరకూ ప్రాతినిధ్యం వహించారు. 2019 ఎన్నికల్లో కేంద్ర మంత్రి స్మృతి ఇరాని చేతిలో ఓటమి పాలయ్యారు.

2014లో అమేథి రాజకీయాల్లోకి వచ్చానని, పెట్టుబడిదారుల పెత్తనంవల్లనే కుటుంబ పాలకుల చేతుల్లో ఓటమి చవిచూసాన న్నారు. అయినా కూడా నియోజకవర్గప్రజలకు సేవలందించానని, బిజెపి మళ్లీ తనకు 2019లో అవకాశం ఇచ్చిందని, అమేథి ప్రజలు తనను విశ్వసించి గెలిపించారన్నారు.గత ఏడాది నిర్వహించిన ఎంపి యూత్ క్రీడాపోటీల్లో సుమారు 1.11 లక్షలమంది పాల్గొన్నారన్నారు. ఈసారి కూడా మహిళలు, బాలికలకు నిర్వహించా మని, 1.30 లక్షల మందికిపైగా పాల్గొన్నారన్నారు.

## పాత మిత్రుల వైపు బిజెపి చూపు

**భువనేశ్వర్, మార్చి 7:** సార్వత్రిక ఎన్నికలకు ముందు పాత మిత్రులు మళ్లీ చేతులు కలుపుతారా? బిజెపితో బిజెడి కలిసి పనిచేస్తుందా? అన్న ప్రశ్నకు అవుననే సమాధానం వస్తోంది. ఢిల్లీ, ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లలో ఇరు పార్టీల అగ్రనేతలు వేర్వేరుగా నిర్వహించిన చర్చలు ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. పదిహేనేళ్ల కిందట ఎన్డీఎ నుంచి బిజెడి బయట కొచ్చింది. దాదాపు 11 యేళ్లు ఎన్డీయేలో కొనసాగిన నవీన్ పట్నాయక్ 2009లో గుడ్‌బై చెప్పారు. అయితే మళ్లీ ఆయన ఎన్డీయేలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. రెండు రోజుల కిందట ప్రధాని మోడీ ఒడిశా పర్యటనకొచ్చారు. ఈ సమయంలో సిఎం నవీన్ పట్నాయక్‌తో వేదికపై ఆహ్లాదంగా ముచ్చటించారు. అనంతరం ఆయన ఢిల్లీకి ప్రయాణమైన కొద్ది గంటల తర్వాత నవీన్ నివాస్ నుంచి సీనియర్ నేతలకు పిలుపు అందింది. 21 మంది నాయకులతో సిఎం రెండున్నర గంటల పాటు ఏకాంతంగా చర్చలునిర్వహించారు. మరోవైపు రాష్ట్ర బిజెపి అగ్రనేతలంతా ఢిల్లీకి రావలని జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఆదేశించారు. అక్కడ కేంద్ర కార్యాలంలో ఒడిశాలో ఎన్నికలను ఎదుర్కొనే విషయమై చర్చించారు. హోంమంత్రి అమిత్‌షా, ఒడిశాకు చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్ తదితర నాయకులు ఇందులో పాల్గొన్నారు.

### 15 యేళ్ల తర్వాత ఎన్డీఎలోకి బిజెడి?

బిజెపి సీనియర్ నేత, సుందరగఢ్ ఎంపి జోయల్ ఓరం విలేకరులతో మాట్లాడుతూ ఒడిశా రాయకీయాలపై కూలంకశంగా చర్చజరిగిందని, సీట్ల సర్దుబాటుపై మాట్లాడుకున్నా మని వెల్లడించారు. మరోవైపు, బిజెడి ఉపాధ్యాక్షుడు దేవీ ప్రసాద్ మిశ్రా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రాష్ట్రహితం, ప్రయోజనాలు ధ్యేయంగా పార్టీ అధినేత, నేతలతో మాట్లాడారన్నారు. మరో పన్నెండేళ్లలో స్వతంత్ర ఒడిశా వందేళ్ల వేడుకలు జరుపుకోనుందని అప్పటికి రాష్ట్రానికి చేయాల్సిందెంతో ఉన్నందున పొత్తులు, సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిగాయని చెప్పారు. వివరాలు త్వరలో అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ అధికారికంగా ప్రకటిస్తారన్నారు.

ఒడిశాలో మొత్తం 147అసెంబ్లీ, 21 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటే ఒడిశా అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. గత ఎన్ని కల్లో బిజెడి 12, బిజెపి 8 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించాయి. ఒకవేళ, పొత్తు పొడిస్తే ఎక్కువ పార్లమెంట్ స్థానాల్లో బిజెపి, అసెంబ్లీ స్థానాల్లో బిజెడి పోటీ చేస్తుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## 'నజీమ్.. ఇతనే నా ఫ్రెండ్'
### జమ్మూకాశ్మీర్ పర్యటనలో సెల్ఫీ దిగిన ప్రధాని మోడీ

**శ్రీనగర్, మార్చి 7:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జమ్మూకాశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రధాని పర్యటించడం విశేషం.ఈ క్రమం లోనే జమ్మూకశ్మీర్‌లో వికసిత్ భారత్ కార్యక్ర మంలో భాగంగా శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ప్రధాని మోడీ ముచ్చటించారు. ఈ సందర్భంగానే నజీమ్ అనే స్థానికుడితో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లా డారు. ఆ సమయంలోనే ఒక సెల్ఫీ కావాలని నజీమ్ ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేయగా అందుకు అంగీకరించిన మోడీ సెల్ఫీ తీసుకున్నారు. ఆ సెల్ఫీని ట్విటర్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోడీ 'నా స్నేహితుడు నజీమ్‌తో ఇది ఒక మరపురాని సెల్ఫీ. అతను చేస్తున్న మంచిపనికి నేను ముగ్ధుడిని అయ్యాను. శ్రీనగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో నజీమ్ నన్ను సెల్ఫీ అడి గాడు. అతడిని కలవడం చాలా ఆనందంగా ఉంది. అతని భవిష్యత్ ప్రయత్నాలకు నా తరఫున శుభాకాంక్షలు' అని ట్వీట్ చేశారు.

## ఇంటి పని చేయాలని భార్యను కోరడం క్రూరత్వం కాదు: ఢిల్లీ హైకోర్టు



**న్యూఢిల్లీ, మార్చి 7:** భార్యను ఇంటి పనులు చేయమని భర్త కోరడం క్రూరత్వం కాదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. బాధ్యతలను పంచుకోవడమే వైవాహిక బంధమని పేర్కొంది. తల్లిదండ్రులను విడిచి భార్యతో ఉండలేనని ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఆ దంపతులకు విడాకులు మంజూరుచేసింది. వివరాల్లోకి వెళితే, ఇంటి పని చేయమని అడగడంతో తన భార్య క్రూరంగా ప్రవర్తిస్తోందని ఓ వ్యక్తి ఆరోపిస్తూ, ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిదండ్రులను విడిచి వేరు కాపురం పెట్టాలని వేధిస్తున్నట్లు పేర్కొన్నాడు.

ఈ కారణాలతో విడాకులు మంజూరు చేయాల్సిందిగా కోరాడు. కేసును పరిశీలించిన న్యాయస్థానం విడాకులు మంజూరుకు నిరాకరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సదరు వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. దానిపై విచారించిన న్యాయస్థానం వివాహితకు ఇంటి పనులు చేయమని భర్త కోరడం తప్పుకాదంటూ సమర్థించింది. దంపతులు బాధ్యతలను పంచుకోవడమే వివాహబంధమని గుర్తుచేసింది. స్త్రీ తన కుటుంబానికి చేసే సేవను ఆప్యాయతగా పరిగణించింది. అది సాయంతో సమానం కాదని పేర్కొంది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వదలి రమ్మని భర్తను కోరడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. నిస్సహాయ స్థితిలో ఉన్న వారి బాగోగులను చూసుకోవాల్సిన నైతిక విలువలను కుమారుడు పాటించాల్సిందేనని జస్టిస్ సురేశ్ కుమార్ కైత్ ధర్మాసనం పేర్కొంది.

8-3pg6exHMNWJQE.qxd:8-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:42 AM Page 1



# శివరాత్రి ఉత్సవాలకు దుర్గమ్మ ఆలయం ముస్తాబు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవహక్కుల కమీషన్ చైర్మన్ జస్టిస్ ఎం సీతారామమూర్తి దంపతులకు వేదాశీర్వచనం పలుకుతున్న దృశ్యం



స్పేస్ కమీషన్ చైర్మన్ అంతరిక్ష శాఖ కార్యదర్శి ఎస్ సోమనాథ్ దంపతులకు ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం బహూకరించారు

**ఇంద్రకీలాద్రి, మార్చి 7, ప్రభాత'వార్త' :** దుర్గమ ఆలయంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో శుక్రవారం నాడు శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఈనెల 6 నుండి ప్రత్యేక పూజలను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లు కు నిర్వహిస్తున్నారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావచనం, అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్టాపన, మండపారాధన పూజలు, ధ్వజారోహణ, బలిహరణ, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరిగాయి.

**- దుర్గమ్మ సేవలో ఏపి మానవ హక్కుల కమీషన్ చైర్మన్:** జట్ట జట్టదుర్గమ్మను గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవహక్కుల కమీషన్ చైర్మన్ జస్టిస్ ఎం సీతారామమూర్తి దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన తదుపరి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోతో అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- వీనుల విందుగా ధర్మపథం:** జట్టదుర్గమ్మను కీర్తిస్తూ ఆలయంలో నిత్యం జరుగుతున్న ధర్మపథంలో భాగంగా గురువారం డా పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ అందించిన ప్రవచనం ఆద్యాత్మిక ఆనందంలో పరవశింపచేసింది. అనంతరం కళాకారులు కమనీయంగా నృత్య ప్రదర్శనను చేయగా భక్తితన్మయత్వంలో వీక్షకులు మునిగి తేలారు. శ్రీ కామాక్షి నృత్యాలయంకు చెందిన ఎం కనకలక్ష్మి బృంద సభ్యులు మూషికవాహన, ఆనందతాండవం, నవదుర్గాస్తోత్రం, ముద్దుగారె యశోద, పలుకే బంగారమాయెనా, కదిరి నృసింహుడు, తందనానభళా అంటూ పరమాత్మను ప్రస్తుతిస్తూ సాగిన కీర్తనలకనుగుణంగా బిందురూప, చైత్ర, భువన, గీతాశ్రీ, దేవిక, బిందుశ్రీ, తన్వి, జైస్వి, ఔదార్య, నాగధరణి, నైనిక, యశస్విని, భావిష్య, సాత్విక, తీక్షణలు నృత్య ప్రదర్శనలందించి అబ్బురపరిచారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న స్పేస్ కమీషన్ చైర్మన్ :** జట్టస్పేస్ కమీషన్ చైర్మన్ అంతరిక్ష శాఖ కార్యదర్శి ఎస్ సోమనాథ్ దంపతులు గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం లను అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులు వారికి అందించారు.

# రాష్ట్రభవిష్యత్ కోసమే టిడిపి-జనసేన పొత్తు



గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో అచ్చెన్నాయుడు, మనోహర్

**-17న చిలకలూరిపేటలో 'నభూతో..' అనేలా భారీబహిరంగ సభ**
**-చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 10లక్షల మంది సమక్షంలో 'ఉమ్మడి'ఘట్టం**
**- చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించనున్న చంద్రబాబు, పవన్**
**- మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్**

**అమరావతి, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ పార్టీలు సాధారణంగా అధికారం కోసమే పొత్తులు పెట్టుకుని కలిసి పనిచేస్తాయని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో అందుకు భిన్నంగా తెలుగుదేశం-జనసే పార్టీలు మొదటిసారి ఒక దుర్మార్గుడి పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం, రాష్ట్రం కోసం ఒక్కటయ్యాయని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు.. వైకాపా బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడి, ప్రజలకు అండగా నిలిచి, వారికి మంచి భవిష్యత్ అందించాలనే సదుద్దేశనయంతోనే రెండు పార్టీలు పొత్తు పెట్టుకోవటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గురువారం తెదేపా కేంద్ర కార్యాలయంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదండ్ల మనోహర్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.. టిడిపి-జనసేన పొత్తు పెట్టుకునన తర్వాత ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే రెండు పార్టీలు 99 స్థానాలకు తమతమ పార్టీ అభ్యర్థుల్ని ప్రకటించామో, అప్పటి నుంచే వైకాపా నేతల ప్యాంట్లు తడుస్తున్నాయన్నారు.. దీంతో ఇష్టానుసారం నోటికొచ్చినట్టు మాట్లాడుతూ, రెండుపార్టీల మధ్య చిచ్చుపెట్టటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో, వారి బలంతో ముందుకెళ్తున్న టిడిపి-జనసేను విడదీయటం వైకాపా తరం కాదన్నారు. రెండు పార్టీలు తాడేపల్లి గూడెంలో భారీ బహిరంగ సభ నిర్వహించాయని, అనంతరం టిడిపి మంగళవారం నాగార్జున వర్సిటీ ఎదురుగా నిర్వహించి జయహో బీసీ డిక్లరేషన్ సభకుఇరు పార్టీల అధినేతలు చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లు హాజరయ్యారని అన్నారు. ఆ సభకూడా భారీస్థాయిలో విజయవంతమైందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నంతకాలం బలహీనవర్గాలు గుర్తుపెట్టుకునేలా బీసీ డిక్లరేషన్ సభ జరిగిందన్నారు. టిడిపి-జనసేన ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో17న చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభ ఇరుపార్టీల భవిష్యత్‌కార్యాచరణను ఉమ్మడి మేనిఫెస్టోను సభలోనే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రకటిస్తారన్నారు. ఆ సభ భారీస్థాయిలో కనీవినీ ఎరుగని విధంగా నిర్వహించాలని ఇరుపార్టీలు నిర్ణయించాయన్నారు. చిలకలూరిపేట సభ మరోచారిత్రత్మక ఘట్టానికి వేదిక కానుదని చెప్పటానికి గర్వపడుతున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సభలో ఇరు పార్టీల భవిష్యత్ కార్యాచరణ ప్రకటించటంతోపాటు , సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి కీలక ప్రకటన చేయబోతున్నామని తెలిపారు. అలాగే టిడిపి-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కూడ ఆసభలో ప్రకటించబోతున్నామని తెలిపారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు మేనిఫెస్టోను ప్రకటిస్తారని అనానరు. సభకు తెలుగుదేశం-జనసేన నుంచి సుమారు 10 లక్షల మంది కార్యకర్తలు, అభిమానులు హాజరవుతారని తెలిపారు.. సభకు తరలివచ్చే జనప్రభంజనంతో నభూతో అన్న రీతిలో రెండు పార్టీల బహిరంగ సభ విజయవంతం అవుతుందన్నారు.. ప్రజలంతా స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని , రెండు పార్టీల మధ్య చోటుచేసుకునే చారిత్రక ఘట్టాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నామని తెలిపారు.

# శివయ్య ఆశీస్సులు జగన్‌కు ఎల్ల వేళలా ఉండాలి!

## భోళాశంకరునికి పట్టు వస్త్రాలు అందించిన ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి

**శ్రీకాళహస్తి, మార్చి 7 ప్రభాతవార్త** యువ నాయకుడు, పరిపాలనా దక్షుడు,భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులు ఎల్ల వేళలో ఉండాలని కోరుకున్నానని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు.గురువారం స్వామి అమ్మవార్లకు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల్ని సమర్పించిన ఆయన ఎంతో ప్రశాంతంగా మాట్లాడారు.స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల్ని అందించారు. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పూజలు జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాల్ని ఈ ఏడాది అందించే భాగ్యం తనకు ఆ ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుడే కల్పించారన్నారు. మూగ జీవులకే కాకుండా ఓ దళితునికి కూడా పట్టు వస్త్రాలను అందించిన భగవంతునికి ధన్యవాదాలు తెలిపారు.ఈ అవకాశాన్ని కల్పించిన భగవంతునికి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ప్రభుత్వానికి స్వామి అమ్మవార్ల ఆశీస్సులు ఎల్ల వేళల్లో ఉండాలని ప్రార్థించానన్నారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలనను అందిస్తున్నారని వారికి రాష్ట్రానికి ఇంకా అభివృద్ధి చేయటానికి అవసరమైన బలాన్ని ప్రసాదించాలని వేడుకున్నట్లు వివరించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చేందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రత్యేకతను చాటుకుంటారు. ఈ ఏడాది కూడా ఆయన 'కైలాసం'ను రూపొందించాలని సూచించారు.జనానికి తెలియని వివరాలను కైలాసంలో పొందుపరచారు. ఎంఎల్‌ఏ సూచనలతో చిత్రకారులు రూపొందించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కైలాసంలో అడుగుపెడితే ఎంతో ప్రశాంతత కల్గేటట్లు లైటింగ్ ఏర్పాటు చేశారు.రాబోవు రోజుల్లో మాస్టర్‌ప్లాన్‌తో పాటు ఆనకట్ట సుందరీకరణకు రంగం సిద్దం చేసినట్లు మంత్రి వివరించారు.ఆయన వెంటశాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఆకర్షరెడ్డి, అంజూరుతారక శ్రీనివాసులు, మార్కెటింగ్ కమిటి మాజీ చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, టౌన్‌బ్యాంకు చైర్మెన్ శెట్టిపల్లి సురేష్,కో ఆపరేటివ్ పాల సొసైటీ అధ్యక్షుడు మనుగాల మధుసూధననాయుడు,మాజీ మండలాధ్యక్షుడు చంద్రయ్యనాయుడు, మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు మునిచంద్ర, జయశ్యాం, మున్నా,

వైకాపా నాయకులు నంద మెడికల్స్ అధినేత నరసింహారాజు,పగడాలరాజు, .పసల సుమతి, భాస్కర్,శ్రీవారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.చక్కటి ఏర్పాట్లను ఇఓ వియస్ నాగేశ్వరరావు, డెప్యూటీ ఇఓ ఏకాంబరం,ఎఇఓ ధనపాల్,సతీష్‌మాలిక్, ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఆలయాధికారులు సుదర్శనం, హరియాదవ్, వెంకటముని తదితరులు పర్యవేక్షించారు.



ఆలయంలో వేదపండితులచే ఆశీర్వచనాలు అందుకుంటున్న మంత్రి

# హంస, శుకవాహనాలపై సోమస్కందమూర్తి,జ్ఞానమ్మ

**శ్రీకాళహస్తి, మార్చి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి అమ్మవార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రోమాంచితమయ్యే వాయిద్యాల మోతతో ఉత్సవాలు సాగాయి. ఉదయం ఆలయంలోని అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేసి ఊరేగింపువకు పంపారు. ముందు నందీశ్వరుడు సాగుతుండగా వెనుక ఎలుక వాహనంపై వినాయకుడు, నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి రాగా, హంసవాహనంపై సోమస్కంద మూర్తి, చిలుక వాహనంపై దేవేరి జ్ఞానప్రసూ నాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సారి ఉత్సవాలు ప్రత్యేక వాయిద్యాలతో ఆకట్టుకున్నాయి. వాహనాలపై ప్రతిష్టించి పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరివీధి, బజారువీధిల గుండా ఊరేగించారు.

# జనాభాలో సగం మాత్రమేకాదు.. సమాజ శక్తిలో సగం

**- మహిళలను తోబుట్టువుగా చూసిన పార్టీ టిడిపినే**
**- చంద్రబాబు 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' సందేశం**



**అమరావతి, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.. మహిళలంటే సమాజంలో సగం జనాభా మాత్రమే కాదు.. సమాజ శక్తిలో సగం అని పేర్కొన్నారు. అందుకే మహిళలను తోబుట్టువుల్లా చూసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ గుర్తుచేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి, ఆర్థిక స్వావలంబనకు నిరంతరం పనిచేసింది టిడిపినే అని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో ఆడబిడ్డల జీవితాల్లో తెలుగుదేశం పార్టీ వెలుగులు నింపిందని, ప్రత్యేకంగా మహిళలకు22 సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను టిడిపి ప్రభుత్వం అమలుచేసిందని గుర్తుచేశారు. నేడు మహిళలను మహాశక్తులుగా మార్చేందుకు మహాశక్తి పథకం ప్రకటించామని పేర్కొన్నారు. ఈ పథకం కింద చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాది రూ.15,000 చొప్పున ఆర్థికసాయం, ప్రతి మహిళకు నెలకు రూ,1,500 ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు.. మహిళాసాధికారత అంటే ఓట్ల రాజకీయం కాదని, మన ఆడబిడ్డలు బాగుండేలా చూడటం అని అన్నారు. ప్రతి తల్లి, ప్రతి చెల్లి, ప్రతి ఇల్లు బాగుంటేనే నిజమైన మహిళా సాధికారత అని ఆ దిశగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.. మీ అందరి మద్దతుతో త్వరలో ఏర్పడే టిడిపి-జనసేన ప్రభుత్వంలో మీకు అభివృద్ధి, భద్రత కల్పిస్తాం..అని చంద్రబాబు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలు మృతి



**వెంకటాచలం మార్చి 7,ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో భార్య,భర్తలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చెముడుగుంట జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది.వివరాలు నెల్లూరు రూరల్ రామకోటయ్య నగర్,హరుంధతివాడకు చెందిన మన్న పుష్ప ప్రియా,(23)నెల్లూరు నగరంలో నవబుపేటకు చెందిన కోప్పులు ప్రశాంత్, (24) ఫిబ్రవరి 8న వివాహము జరిగింది. ఇద్దరు ప్రేమించి వివాహము చేసుకున్నారు.పుష్ప ప్రియా,రావుస్ కళశాలలో ఎంబీఏ, చదువుతుంది. ప్రశాంత్,
అదిత్య నగర్‌లోని సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలశాఖలో పని చేస్తున్నడు.ఎంబీఏ పరీక్ష కోసం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి పుష్ప ప్రియాను భర్త ప్రశాంత్ తన మోటర్‌బైక్‌పై తీసుకోని వెళ్లతుండగా చెముడుగుంట సమీపంలోని జాతీయ రహదారిపై రాగనే అటో డికోని రోడ్డు మీద ఇద్దరు దంపతులు పడిపోయారు.నెల్లూరు నుండి కోటా వాకాడుకు వెళ్లతున్న ఆర్టీసి బుస్సు రోడ్డు మీదవడిపోయిన ఇద్దరు దంపతులపై దూసుకెల్లింది
దీంతో ఇద్దరు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. వెంకటాచలం సిఐ అంకమ్మరావు సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహలు శవ పంచనామ నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ అసుపత్రికి తరఅలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై చర్చ

**విజయవాడ, మార్చి 7, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.జవహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై చర్చలు జరిపారు. రాష్ట్రసచివాలయంలో గురువారం జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబందించిన వివిధ సర్వీసు అంశాలతోపాటు ఆర్థికేతర అంశాలపై చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సి న చర్యలపై సంబంధితశాఖల అధికారులకు జవహర్‌రెడ్డి ఆదేశాలిచ్చారు. ప్రభుత్వశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ, పెండింగ్ బిల్లులు, మ ంత్రులమ బృందం సమావేశంలో తీసుకున్న గడువుప్రకారం చెల్లింపులు, ఉద్యోగుల ఆరోగ్యపథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయటం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. అనంతరం ఉద్యోగసంఘాల వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు
తగు చర్యలు తీసుకుంటానని జవహర్‌రెడ్డి ఉద్యోగసంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు ప్రవీణ్‌ప్రకాష్, యంటి.కృష్ణబాబు, గోపాలకృష్ణ ద్వివేది, ముఖ్యకార్యదర్శులు శశిభూషణ్ కుమార్, కాంతిలాల్‌దండే, ప్రద్యుమ్న, కార్యదర్శులు పి.భాస్కర్, కె.సత్యన్నారాయణ, సౌరవ్‌గౌర్ తదితరులు ఉద్యోగసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాగశ్రావణ్ ఆమరణ దీక్షభగ్నం: అరెస్టు

**- ఇది ప్రజాస్వామ్యస్ఫూర్తికి వ్యతిరేకం: అచ్చెన్నాయుడు**

**అమరావతి, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోరుతూ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగశ్రావణ్ కిలారు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు గురువారం రాత్రి భగ్నంచేశారు.. శిబిరం నుంచి శ్రావణ్‌ను పోలీసులు అరెస్టు చేసి బలవంతంగా వాహనంలోకి ఎక్కించి తరలించారు. ఈ సంఘటనపై రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు.. ప్రశ్నించే వారి గొంతు నొక్కాలని చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమని మండిపడ్డారు.. శ్రావణ్ పోరాటం యువతరానికి ఎంతోస్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ మేరకు పార్టీ కేంద్రకార్యాలయంలో అచ్చెన్నాయుడు ప్రకటన చేశారు. మేనమామలా చదవుల పూర్తి బాధ్యత వహిస్తానని చెప్పిన జగన్, విద్యార్థులనుమోసం చేసి, కంస మామగా మారారని ధ్వజమెత్తారు. విద్యాదీవెన, వసతి దీవెన సహా అన్ని పథకాల్లో కోత విధించారని విమర్శించారు. గత అయిదేళ్లలో రాష్ట్రప్రభుత్వం మొత్తంగా 20 విడతల్లో విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలినస ఉందని అచ్చెన్నాయుడు తెలిపారు.. అయితేకేవలం 16 విడతల్లో మాత్రమే నిధులు విడుదల చేశారని గుర్తుచేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.2,800 కోట్లు, పీజీ విద్యార్థులకు రూ.450 కోట్లబకాయిలు, విద్యాదీవెనలో రూ,2,800 కోట్ల బకాయి పడిందని అన్నారు.మొత్తంగా విద్యార్థులకు రూ,3,400 కోట్లు రాష్ట్రప్రభుత్వం చెల్లించాలని వివరించారు.. వీటిపై విద్యార్థుల తరపున పోరాటం చేస్తున్న నాగశ్రావణ్‌ను అక్రమంగా అరెస్టు చేయటం సరికాదన్నారు. తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులను ఉగ్రవాదుల్లా చిత్రీకరించి, దౌర్జన్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.. రానున్న ఎన్నికల్లో యువత, విద్యార్థులే వైకాపా పతనానికి నాంది పలుకుతారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# బొర్రా గుహలు అదనపు సదుపాయాల కల్పనకు స్వదేశ్ దర్శన్ 2.0 కింద రూ.30 కోట్లు

## జమ్ముకాశ్మీర్ నుండి వర్చవల్‌గా శంకుస్థాపనులు చేసిన ప్రధాని




సింహాచల క్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టిశ్రీనివాసరావు, ఎపి టూరిజం చైర్మన్ వరప్రసాదరెడ్డి

**విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త**కేంద్ర ప్రభుత్వ పథకం 'ప్రసాద్' నిధులతోసింహాచలం దేవస్థానంలోచేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు, స్వదేశ్ దర్శన్ 2.0 పథకాల్లో భాగంగా బొర్రా గుహలు అదనపు సదుపాయాల కల్పనకు చేపట్టబోయే వివిధ అభివృదిధ పనులకుజమ్ముకాశ్మీర్ నుండి వర్చువల్ విధానంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ గురువారం శంకుస్థాపనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి 'ప్రసాద్' (పిలిగ్రేమేజ్ రిజోవినేషన్ అండ్ స్పిరిట్యువల్ ఆగ్మెంటేషన్ (డ్రైవ్) అనే పథకానికి రూపకల్పన చేసింది. అందులో బాగంగానే సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎరిధిలో రూ.54.4 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్రపర్యాటక శాఖ ఆద్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం స్థానిక సింహాచల క్షేత్ర ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర టరిజం శాఖ అధికారులు భాగస్వాములై నిర్వహించారు. ఈ కార్యక్రంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సింహాచలం క్షేత్రాన్ని తిరుపతిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్నచర్యలకు కృతజ్ఞతలు తెలిపాఉ. దేశవాప్తంగా ఆలయాల అభివృద్ధికి ప్రధాని మోఈ చేస్తున్న కృస అభినందనీయమని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ దేశంలో అన్ని పుణ్యక్షేత్రాలు కలిపేవిధంగా ఆధ్యాత్మిక వైభవం పెంపొందించే దిశగా మంచి సంకల్పంతో ప్రధాని మోఈ స్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందించడానికి దోహదపడుతుం దన్నారు. 'ప్రసాద్' పథకం రూ.54.4 కోట్ల కేంద్ర నిధులతో సింహాచల క్షేత్రంలో వివిధ అభివృద్ధి పనులు చేయనున్నారన్నారు.అధేవిధంగా స్వదేశ్ దర్శన్ 2.0 పథకాల్లో భాగంగా బొర్రా గుహలు అదనపు సదుపాయాల కల్పనకురూ.30 కోట్ల రూపాయల కేంద్ర నిధులతో పనులు చేయనున్నారు. ప్రధానంగా బొర్రా గుహల ప్రధాన ప్రవేశం, ర్కిగ్, టాయిలెట్‌బ్లాక్‌లు, వీధుల అభివృద్ధి, ఫుడ్ ప్లాజాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటూరిజం చైర్మన్ వర ప్రసాదరెడ్డి, రాధాకత్యల్ జస్టిస్, దేవాదాయశాఖ కమిషనర్‌సత్యనారాయణ, ఎఎస్సా ర్ జిల్లా జాయింట కలెక్టర్ భావన వశిష్ట, ఎపి టూరిజం ఛీఫ్ ఇంజనీర్ సిఎస్ఎన్‌మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ శత్రుపాదత్త, సింహాచలం ఇఓ శ్రీనివాస్‌మూర్తి, టూరిజం ప్రాంతీయ సంచాలకుఉ రమణ, ట్రావెల్ అసోఇయేషన్ ప్రెసిడెంట్ విజయమోహన్, ఐల్ డైరెక్టర్ కాశీవిశ్వనాధరాజు, ఆర్డీఓ భీమిలి భాష్కరరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గంట్లశ్రీనుబాబు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభోశంకరా! నేడు శివరాత్రి

**శ్రీకాళహస్తి, మార్చి 7 ప్రభాతవార్త** భారతదేశంలోని శైవారామాలు భక్తితో శివ..శివా అంటూ ముక్తిని, మోక్షాన్ని, కైవల్యాన్ని కోరుకొనే శివరాత్రి. దక్షిణభారతదేశంలోని పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కైలాసనాధుడు వీభూధీశుడు అంటారు. అయితే శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు కోటీశ్వరుడు. ఆది దేవుని రాజసాన్ని నంది వాహనంపై తిలకించి భక్త కోటి పులకించిపోయే పర్వదినం. నాగాలను తలపాగాలుగా చుట్టి శరీరం నుండి నాగాలను ఆభరణాలుగా అలంకరించుకొని కైలాసనాధుడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో కన్ను జిగేలు మనే తిరుఆభరణాల్ని ధరించి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు ఆలయంలో మహాశివరాత్రి జన జాగరణకు సర్వం సిద్ధం చేశారు. భక్తజనవల్లభుడు శివుడు నంది వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ దేవి సింహావాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం కోసం ఎదురు చూశారు.శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం శివయ్య దర్శనానికి విచ్చేసే భక్తులకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. గతం కన్నా ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరగవచుననే అంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులకు సైతం సుదర్శన భాగ్యం కల్పించేందుకు మహాలఘుదర్శనాన్ని ఖరారు చేశారు. సాధారణంగా ఈ ఆలయంలో విఐపిలకు అర్థమండప దర్శనం అనుమతించేవారు.కానీ రద్దీ దృష్ట్యాఆ దర్శనాలు కూడా రద్దు చేశారు. చక్కటి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకొనేందుకు వీలు కల్పించారు. ఎక్కడా అడ్డదారి దర్శనాలు లేకుండా క్యూ లైనను ఇంజనీరింగ్ అధికారులు రూపకల్పన చేశారు. వేకువ జామున నుంచే భక్తులకు దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాల నుండి స్థానికంగా వున్న భక్తులు వచ్చినప్పుడు ఒక్కసారిగా లోపలికి అనుమతించకుండా అక్కడక్కడా కంపార్ట్‌మెంట్ల లాగా ఏర్పాటు చేసుకొని తొక్కిసలాట, తోపులాట లేకుండా అనుమతించాలని అధికారులు నిర్ణయించారు. సాధారణ క్యూలైన్లతో పాటు విఐపి భక్తులకు మరో క్యూలైన్‌ను ఏర్పాటు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం విఐపిల దర్శనానికి ఏర్పాట్లు చేశారు.

ఈ ఏడాది విఐపిల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌ను అలాగే అర్చకులు సిబ్బంది వాహనాలకు మరో చోట పార్కింగ్ సదుపాయం కల్పించారు. సన్నిధివీది, దిగువ సన్నిధివీధుల్లో అవకాశం కల్పించారు.
సుమారు రెండులక్షల మంది భక్తులు హాజరుకావచ్చునని అంచనాలతో అన్నపూర్ణా నిలయంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. అలాగే భక్తులందరికీ ప్రసాదాలను అందుబాటులో వుంచారు.



కన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన స్వామి అమ్మవార్ల దర్శనం

# 'జనసేన' సిబ్బంది నివాసంలో ప్రవేశించిన పోలీసులపై ఫిర్యాదు

**-మంగళగిరి టౌన్ సిఐ, సిబ్బంది తీరుపై మంగళగిరి నార్త్ డివిజన్ డిఎస్పీకి ఫిర్యాదు**



**అమరావతి, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** బుధవారం అర్ధరాత్రి మంగళగిరి పరిధిలోని ఆత్మకూరులో జనసేనపార్టీ సెక్యూరిటీ, మీడియా సిబ్బంది నివసిస్తున్న అపార్ట్‌మెంట్స్‌లోకి పోలీసులు ప్రవేశించి సోదాల పేరుతో భయభ్రాంతులకు గురిచేశారని పేర్కొంటూ గురువారం సాయంత్రం మంగళగిరని నార్త్ డివిజన్ డిఎస్పీకి నేతలు ఫిర్యాదు చేశారు. పార్టీ భద్రత ఉద్యోగి కిర్లంపల్లి మణికుమార్ ఈ ఫిర్యాదు పత్రాలను నార్త్‌డివిజన్ డిఎస్పీ రవికాంత్‌కు అందజేశారు.. సోదాల పేరుతో మంగళగిరి టౌన్ సిఐ, ఇతర సిబ్బంది వ్యవహరించిన తీరుపై ఫిర్యాది అందులో పేర్కొన్నారు. పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కప్పెర కోటేశ్వరారావు , గుంటూరుజిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నారెడ్ల హనుమంతరావు మాట్లాడుతూ, రాత్రిపూట మంగళగిరి పట్టణ సిఐ, ఇద్దరు ఎస్ఐలతో పాటు సివిల్‌లో మరికొందరు వచ్చి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ఫిర్యాదు స్వీకరించినట్టు అక్నాలెడ్జిమెంట్ ఇచ్చేందుకు గానీ, ఫొటో తీసుకునేందుకు డిఎస్పీ అందించలేదన్నారు.. మంగళగిరి టౌన్ జనసేన అధ్యక్షుడు మునగపాటి వెంకట మారుతీరావు, చేనేత విభాగం కార్యదర్శి జంజన వెంకట సా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

8-3pg7exHMNWJQE.qxd:8-3pg7exHMNWJQE.qxd 01/01/01 7:37 AM Page 1



# సామాజిక న్యాయం కోసం దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

## భారత్ జోడో న్యాయయాత్ర మారథాన్ పోస్టర్ ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7,ప్రభాత వార్త:** దేశంలో సామాజిక న్యాయం జరగాలంటే ప్రజ లంతా సుఖ సంతోషాలతో నిర్భయంగా ఉండాలంటే కాంగ్రెస్ పాలన ఢిల్లీరావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరా బాద్‌లో గురువారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే భారత్ జోడో న్యాయ్‌యాత్ర మారథాన్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మార్చి10 ఆదివారం ఉదయం




6:00గంటలకు కృష్ణకాంత్ పార్క్‌క నుంచి యూసుఫ్‌గూడ వరకు మారథన్ జరుగుతుందని తెలిపారు. ప్రజలు అందరు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సామాజికన్యాయం కోసం ప్రతి ఒక్క అడుగుతో మద్దతు పలుకాలని ఆయన కోరారు.ఇండియా కూటమి దేశంలో అధికారంలోకిరావడం ఖాయమని రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. యూత్‌కాంగ్రెస్ స్పోర్ట్స్ చైర్మన్ మహ్మద్ అసదుద్దీన్ నాయకత్వంలో ఈ ర్యాలీ జరగుతుంది. శివసేనారెడ్డి ముఖ్యమంత్రిని కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు.

# మహిళా సాధికారత దిశగా ఆలోచించాలి




వివిధ రంగాల మహిళతో వెంకయ్యనాయుడు

## ఆత్మ నిర్భర భారత్ నిర్మాణంలో మహిళ పాత్ర కీలకం

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**వెంకటాచలం మార్చి 7 ప్రభాతవార్త** లింగ వివక్ష మన మనసులోకి రాని రోజున సమాజంలో చాల సమస్యలు పరిష్కరం అవుతాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాని పురష్క రించుకోని వెంకటాచలంలోని స్వర్ణభారత ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబరంను ప్రారంభించారు. అనంతరం మహిళ దినోత్సవం సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రములో వివిధ రంగాలకు చెందిన మహిళలకు పురస్కారాలు అందజేశారు. వెంకయ్యనాయడు మాట్లడుతూ ప్రజా జీవితంతో మహిళ చురుకైన పాత్ర ఎంతో అవసరం అన్నారు.అనేక దేశాల్లో మహిళలు సాదికారత విషయంలో ఘణనీయమైన పురోగతి ఉన్న,అభివృద్ధి చెందుతున్న దేశాలో మాత్రము ఇంకా సాదించాల్సిన సవాలు చాల ఉన్నాయని పేర్కొన్నారు .ప్రపంచములో జీడిపి,సగటు మహిళ వాటా 35 శాతం కాగా మహిళను గౌరవించే భారత లాంటి దేశాల్లో విది 18 శాతం లోపే ఉండం విచారకరం అన్నారు.మహిళలు భాగస్వామ్య లేకుండా పురోగతి సాద్యకాదని అత్మ నిర్భర భారత్ నిర్మాణంలో మహిళ పాత్ర కీలకం అన్నారు.

వివిధ రంగాల్లో మహిళను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందిన్నారు. వివిద రంగాలకు చెందిన మహిళకు సన్మాంచారు. లత,జనరల్ మేజనర్ ఆర్ఓ,ఎస్‌డి, ఎస్‌సి,షార్,బి,కే నివేదిత,అస్టింట్ డైరక్టర్, హెచ్ఆర్‌పి ఎమ్,ఐస్ఆర్ఓ,ఉప అస్టింట్ డైరక్టర్ డిఆర్‌డివో ,శిరిష,ప్రాజెక్టు డైరక్టర్ డిఆర్‌డివో, అనురాధ ఐపిఎస్,మహిళను సన్మాంచారు.

# త్వరలోనే ఆర్టీసిలో ఉద్యోగ నియామకాలు

## ఉద్యోగుల సలహాలు, సూచనలు స్వీకరిస్తాం

## రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 7, ప్రభాతవార్త:** త్వరలోనే ఆర్టీసిలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీసి ఉద్యోగుల పిఆర్‌సిపై త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, 2017, 2021 పిఆర్‌సి పెండింగ్ బిల్స్‌పై చర్చిస్తున్నామని, త్వరలోనే సానుకూలంగా నిర్ణయం తీసుకుం టామన్నారు. గురువారం నగరంలోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో 'గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్'తో పాటు మేడారం జాతరలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఉద్యోగులకు, దసరా లక్కీడ్రా విజేతలకు అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. మహాలక్ష్మి పథకం అమలుకు ముందు ప్రథమ, ద్వితీయ, తృతీయ రీజియన్‌లుగా కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ ఎంపిక కాగా, పథకం అమలు తర్వాత ప్రథమ, ద్వితీయ, తృతీయ రీజియన్‌లుగా హైదరాబాద్, సికిందరాబాద్, వరంగల్ ఎంపిక చేశారు. ఆర్టీసి ఎండి విసి సజ్జన్నార్‌తో కలిసి 157 మంది ఉత్తమ



'గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్'లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆర్టీసి ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ తదితరులు

ఉద్యోగులకు అవార్డులను అందించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్రానికి పునాది ఆర్టీసి అని, ఈ సంస్థ ఉద్యోగులు మేడారం జాతర కోసం చాలా కష్టపడ్డారని ప్రశంసించారు. ఆర్టీసిలో సీసీఎస్, పిఎఫ్, ఇతర పెండింగ్ విషయాలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసి ఎండి వీసీ.సజ్జన్నార్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని, మేడారం జాతరలో తమ సంస్థ అధికారులు, సిబ్బంది అత్యుత్తమ సేవలను అందించారని,భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలనే ఉద్దేశ్యంతో కొందరు డ్రైవర్లు భోజనం కూడా చేయకుండా విధులు నిర్వహించారని ప్రశంసించారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి బ్రాండ్ అంబాసిడర్ రేవంత్‌రెడ్డి

## మా మధ్య పుల్లలు పెడుతున్న బిఆర్ఎస్ నేతలు : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్,మార్చి7,ప్రభాతవార్త:** తెలంగాణ ఆత్మగౌరవంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్రాండ్ అంబసిడర్ అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కొనియాడారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఎవరెవరు సిద్ధాంతాలు రాద్ధాంతాలు పక్కనపెట్టి ఒక్కటైనా సిఎం రేవంత్‌రెడ్డిని కదిలించలేదరని ఏమీ చేయరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రేవంత్‌రెడ్డి మొగోడు, సీతక్క ఆడ బిడ్డలకు ప్రతీక సీతక్క అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోర్టుపోలియో నిర్వహిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.బిఆర్ఎస్ నేతలు మా మధ్య పుల్లలు పెడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన చెందారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కమీషన్‌లో కేంద్రానికి వాటా ఉందని ఆయన ఆరోపించారు. కేసిఆర్ అవినీతిని ప్రోత్సహించింది బిజెపి అని జీవన్‌రెడ్డి ఆపాదించారు. కెసిఆర్ అవినీతి కప్పిపుచ్చుకొనేందుకు మోడీతో సఖ్యతగా ఉండేవాడని టిజెఆర్ విమర్శించారు. ఉత్తర తెలంగాణ చిరకాల కాంక్షను సాకారం చేసే దీక్షలో రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆయన చెప్పారు. వైట్ రేషన్‌కార్డు ఉంటే 200 యూనిట్లు మించినా ఉచిత కరెంటు ఇస్తామని తెలిపారు.

# కారు, కాంగ్రెస్ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

## మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి


**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** కారు, కాంగ్రెస్ కుట్రలను ప్రజలు తిప్పకొట్టాలని మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. వచ్చే పార్లమెంటు ఎఇన్నకల్లో చేవెళ్ల పార్లమెంటు నుంచి గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న పట్నం, పటోళ్ల కుటుంబాలను ఈ ప్రాంతం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇరు కుటుంబాలు వేరువేరు పార్టీలో ఉంటూ వాళ్ల స్వలాభం కోసం ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారన్నారు. మోడి కలలు కంటున్న 2047 వికసిత్ భారత్ కోసం ప్రతి ఒకర్రు కూడా కమలం గుర్తు మీద ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు సీటను ప్రధాని మోడికి కానుకగా ఇద్దామన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు, కొలన్ శంకర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వినర్ దేవేందర్‌రెడ్డి, సుదర్శన్‌తో పాటు పలువురు పలువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పెరిగిన ధరల ప్రకారం మెస్‌చార్జీలు పెంచాలి

## వంటావార్పు నిర్వహించిన విద్యార్థులు

## సంక్షేమభవన్ ముట్టడి కార్యక్రమంలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మార్చి 7, ప్రభాతవార్త :** పెరిగిన ధరాల ప్రకారం విద్యార్థుల మెష్‌చార్జీలు, స్కాలర్ షిప్‌లు పెంచాలని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల జీతాలు పెంచుతారు కానీ విద్యార్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచరా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని 8 లక్షల మంది కాలేజీ– గురుకుల హాస్టల్, పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలనీ కోరుతూ గురువారం మాసబ్ ట్యాంక్‌లోని సంక్షేమభవన్ ముందు ధర్నా నిర్వహించి, వంటావార్పు చేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ..ఆరు సం వత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు నేటి వరకు కొనసాగు తుండడం సిగ్గు చేటన్నారు. ఇటీవల కాలంలో నిత్యవసర ధరలు రెండు, మూడు రెట్లు పెరిగినా హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు మాత్రం పెంచడం లేదన్నారు. చాలీచాలని మెస్‌చార్జీలతో నాసిరకం ఆహారం విద్యార్థులకు పెట్టడంతో పాటు గుడ్లు, పండ్లు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల జీతాలు రెండు,మూడుసార్లు పెంచడంతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీ జీతాలు పెంచుతారు కానీ విద్యార్థుల మెస్‌చార్జీలు ఎందుకు పెంచడం లేదన్నారు. రెండు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు 3,500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయడంతో పాటు ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.20 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ ధార్నాలో బి.సి సంక్షేమ సంఘం జాతీయ నాకులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర నేతలు సుధాకర్, బర్క కృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య, రఘుపతి, సందగోపాల్, జయంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమభవన్ ముందు వంటావార్పు, ధర్నాలో పాల్గొన్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఒబెదుల్లా బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఒబెదుల్లా కోత్వాల్ హజ్‌హజ్‌లో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఒబెదుల్లాకు ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కూడా ఒబెదుల్లాకు శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి వర్కింగ్‌ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టసభల్లో అవకాశం దక్కని పార్టీ కార్యకర్తలను వివిధ మార్గాలలో ప్రజాసేవలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు.

**లీగల్‌సెల్ కోఆర్డినేటర్‌గా దామోదర్‌రెడ్డి**

టిఎస్, ఎపి లీగల్ సెల్ కోఆర్డినేటర్‌గా దామో దర్‌రెడ్డిని నియమించారు. జాతీయ కాంగ్రెస్ లీ గల్‌సెల్ కార్యదర్శి విపుల్ మహేశ్వరి ఎఐసిసి లీగల్ సెల్ కోఆర్డినేటర్‌గా దామోదర్‌రెడ్డిని ని యమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఆ ధ్వర్యంలోనే లీగల్ సెల్ వ్యవహారాలు నిర్వ హించబడుతాయని తెలిపారు.

# బిసిలని బానిసలుగా మార్చిన జగన్

## సంక్షేమం, అభివృద్ధి వాస్తవాల్లో లేదు: బీద రవీంద్ర

**నెల్లూరు మార్చి 7, ప్రభాతవార్త-వైద్యం** జగన్‌మోహన్‌రెడ్డి బీసీలని బానిసలుగా మార్చేశాడని, వారి అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, అందుకు నిదర్శనం మొన్న బీసీ సభలో ప్రవేశపెట్టిన డిక్లరేషన్‌తో తేటతెల్లం అయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తెలిపాడు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రవిచంద్ర విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకి అన్న, తండ్రిగా ఉంటానని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు జయహో బీసీ సభలో భరోసా కల్పించడం నాకు ఎంతో సంతోషకంగా ఉందన్నాడు. బీసీ జయహో సభలో డిక్లరేషన్ ప్రకటించిన నాటి నుంచి వైసీపీ ఎమ్మెల్యే, మంత్రులు భయంతో దిక్కుతెలియని పరిస్థితుల్లో ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారన్నాడు. సీనియర్ మంత్రి ధర్మాన ప్రసాదరావు సవాల్ అంటున్నాడని, బీసీలను పూర్తిగా విస్మరించిన వైసీపీకి బీసీల ఓట్లను అడిగే హక్కులేదన్నాడు. వైసీపీ ఐదేళ్ళలో బీసీలను ఓటు బ్యాంకులుగానే చూసిందని, వారి సంక్షేమం, అభివృద్ధిలపై జగన్‌కి చిత్తశుద్ధి లేదని బీద ఆరోపిం చాడు. ఏమి ఇవ్వకుం డానే ఇచ్చినట్లు చూపిం చడంలో సి ద్ధ హ స్తు డు జగన్ అని అన్నా డు. ఏ గ్రామం, ఏ కులంలో కాని బీసీల సంక్షేమం, అభివృద్ధి కనిపిం చదని, కేవలం సాక్షి పత్రిక మొదటి పేజీలో మాత్రమే కనిపిస్తుందని దుయ్యబట్టాడు. టీడీపీ హయాంలో అచ్చెన్నాయుడు మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసి శంఖుస్థాపన చేసిన బీసీ భవన్‌ని మీరు మంత్రులు, ఉప ముఖ్యమంత్రులు అయిన ధర్మాన ప్రసాదరావు, ఆయన సోదరుడు కృష్ణప్రసాద్‌లు మీరు ఐదేళ్ళ పాలనలో ఆ జిల్లాలో దానిని ఎందుకు నిర్మించలేదని సూటిగా ప్రశ్నించాడు.



# ఇంటర్ పరీక్షల్లో 13 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీ డియట్ వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇంటర్ పరీక్షల్లో సోమవారం నుంచి సబ్జెక్టుల పరీక్షలు ప్రారంభం కావడంతో మాల్ ప్రాక్టీస్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. గురువారం జరిగిన పరీక్షల్లో 13 కేసులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం గణితం పేపర్–2బి, జువాలజీ పేపర్–2, హిస్టరీ పేపర్–2 పరీక్షలు జరిగాయి. రాష్ట్రంలో గురువారం జరిగిన పరీక్షల్లో 13 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. వికారాబాద్‌లో 9, కరీంనగర్, ములుగు జిల్లాల్లో రెండేసి కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం

## ఇప్పటికే పలు గ్యారంటీల అమలు

## 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం

## అందోలులో రూ.138 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన: మంత్రి దామోదర రాజనర్సింహ

**జోగిపేట, మార్చి 7, ప్రభాతవార్త:** ఇచ్చినమాట నిలబెట్టుకునే దిశగా తమ ప్రభుత్వం పనితీరు ఉంటుందని, అందులో భాగంగానే వందరోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వైద్య ఆరోగ్య శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం అందోలు మండలంలో రూ.138 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జోగిపేటలోని మల్లన్నగండిలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో పాల్గొన్న మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటగా మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సుప్రయాణ సౌకర్యం కల్పించటంతోపాటు ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల రూపాయల వరకూ వైద్య అందేలా చేశామన్నారు. తమ ప్రభుత్వం ఇలా ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ పోతుంటే బిఆర్ఎస్‌కు మింగుడుపడటం లేదని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకుంటే మన బతుకులు మారుతాయని భావించినప్పటికీ అందుకు విరు ద్ధంగా గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాలన కొనసాగిందని, నిర్బంధ ప్రజాస్వామ్య పాలన కొనసాగిందని మంత్రి దామోదర్ తీవ్రంగా విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేసిన ప్రతీ ప్రాజెక్టులో అవినీతి చోటుచేసుకోవటంతోపాటు నాణ్యతలేక ఇప్పుడు పగుళ్ళు ఏర్పడుతున్నాయని విమర్శించారు.

అందోలు నియోజకవర్గంలో చదువుకున్న యువత భారీసంఖ్యలో ఉన్నారని, వారికి ఉపాధి కల్పించేదిశగా తన ప్రయత్నం ఉంటుందని మంత్రి రాజ నర్సింహ అన్నారు. అందులో భాగంగానే తమ నియోజకవర్గంలో కొన్ని పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

జోగిపేట మీదుగా 161 జాతీయ రహదారి వెళ్లటంతో సుమారు యాభైశాతం వ్యాపారం జోగిపేలో దెబ్బతిన్నదని మంత్రి దామోదర రాజనర్సింహ ఆవే దన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో జోగిపేటకు వ్యాపారంలో పూర్వవైభవం తీసుకురావాలనే సదుద్దేశంతో అజ్జమర్రికి జోగిపేటకు మధ్య లింకు రోడ్డు ఏర్పాటుచేస్తే ఇరవై గ్రామాల ప్రజలు జోగిపేటకు ప్రతినిత్యం వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నిర్మాణానికి రూ.80కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. దీనిద్వారా జోగిపేటలో వ్యాపారం పెరగనుందని అన్నారు.

# 17 సీట్లు గెలిస్తే లక్షల కోట్లు నిధులు తీసుకొస్తాం

## లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే కమలానికి ఓటేయాలి

## మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో 17 ఎంపి సీట్లకు 17 ఎంపి సీట్లు గెలిపిస్తే లక్షల కోట్లు నిధులను తీసుకుని వస్తామని మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే కమలం పువ్వుగుర్తుకు ఓటేయాలని, దరిద్రాన్ని తెచ్చుకోవాలంటే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత కొద్ది రోజులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తమ చేతగాని తనాన్ని ఆక్రోశంతో పరుషపదజాలంతో కెసిఆర్ కంటే మేం తక్కువ అన్నట్లుగా మాట్లాడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పలు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీల కుప్పలు చేసిందన్నారు. హామీల కుప్పలు నెరవేర్చలేక ఆక్రోషంతో ఉచిత జిఓలు ఇచ్చుకుంటూ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడొస్తదా అంటూ ఎదురుచూస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దినదిన గండంగా నడుస్తుందని, ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గర్తించాలన్నారు. కెసిఆర్ ప్రవర్తన నచ్చలేక ప్రజలు అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెద్దగా ఉన్నాయి. మొదటగా ఆరు గ్యారెంటీలు, తరువాత 60, ఆ తరువాత 360 చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల కార్డు అభయహస్త అని ఉంది, అది అభయహస్తం కాదు, తెలంగాణ ప్రజల పాలిట బస్మారుర హస్త అన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిలలకు రూ.2500 అని చెప్పారు. అతీలేదు, గతీ లేదన్నారు. రూ.500లకే సిలిండర్ వట్టిగ్యాస్ మాత్రమే ఉందన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.12వేలు కాదు, రూ.12లు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జిఓలకే పరిమితం అయిందన్నారు. బిజెపి అంటే ఖాళీ కుండ, బిఆర్ఎస్ అంటే చిల్లులు పడిన కుండ అన్నారు. బిజెపి అంటే లంకబిందె, తెలంగాణలో 17 స్థానాల్లో బిజెపిని గెలిపించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల తరువాత కాంగ్రెస్ పరిస్థితి దిగజారిపోతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడే కరెంట్ కట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌వైపు చూడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాయదుర్గంలో రూ.50లక్షల హవాలా నగదు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 7, ప్రభాతవార్త:** ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 50 లక్షల రూపాయల హవాలా నగదును రాయదుర్గం పోలీసులు సీజ్ చేశారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ ఎత్తున నగదు ట్రాన్స్‌పోర్టు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు ఖాజాగూడ రహదారిపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి ఖాజాగూడ రహదారి మీద ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇన్నోవా క్రిస్టా వాహనంలో విక్రమ్ నగేష్ అనే వ్యక్తిని గుర్తించిన పోలీసులు అనుమానంతో అతని వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనంలో రెండు బ్యాగులు లభించగా, బ్యాగుల్లో నగదును పోలీసులు గుర్తించారు. విచారణలో విక్రమ్ నాగేష్ తాను హెచ్‌పి గ్యాస్ డీలర్‌నని, సికింద్రాబాద్ నుంచి గుల్బార్గా వెళ్తున్నట్లు తెలిపాడు. నగదుకు సంబంధించిన ఆధారాలు, బిల్లులు లేకపోవడంతో పోలీసులు నగదును స్వాధీనం చేసుకొని విక్రమ్ నగేష్‌ను, ఇన్నోవా వాహనాన్ని రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో నగదును లెక్కించగా, మొత్తం 50లక్షల రూపాయలుగా తేలింది. సదరు నగదుకు సంబంధించి విక్రమ్ నగేష్ వద్ద ఎటువంటి ఆధారాలు, బిల్లులు లేకపోవడంతో పోలీసులు నగదును సీజ్ చేశారు. ఈమేరకు విక్రమ్ నగేష్ మీద కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీజ్ చేసిన నగదును ఐటి శాఖకు అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

# బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత మూడు నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్న 17వేల మంది ఉద్యోగులకు జీతాలివ్వడం లేదన్నారు. నేషనల్ హెల్త్ స్కీం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందంతో నడుస్తోందన్నారు. నిధుల్లో 60శాతం కేంద్రం, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. 2022–23, 2023–24 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సాంక్షన్ చేసిందన్నారు. 2023–24 సంవత్సరాలో రూ.1480కోట్ల బడ్జెట్‌లో ఉంటే కేంద్రం రూ.888 కోట్లు, రాష్ట్రం రూ.592 కోట్లు ఇవ్వాలని, కేంద్రం రూ.540 కోట్లు విడుదల చేసిందని, రూ.347కోట్లు పెండింగ్‌లో ఉన్నా యన్నారు. కమ్యునిస్టు నాయకులకు ప్రశ్నిం చడమే తెలుసు కానీ పరిష్కారం చూపరన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అధిక సీట్లు

## 100 రోజుల పాలనలో ఏముందని కాంగ్రెస్‌కు ఓటేయాలి: హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

**నారాయణఖేడ్, మార్చి 7, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పార్టీ ముఖ్యకార్యకర్తల, ప్రజాప్రతినిధుల విస్తృతస్థాయి సమావేశం జరి గింది. ఈ సమావేశానికి మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అధిక సీట్లు వస్తాయన్నారు. నారాయణఖేడ్ నియోజవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి మిషన్‌భగీరథ ద్వారా మంచినీళ్లు అం దించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. 56 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేసి ప్రతి తండాకు సీసీ రోడ్లు రూ.113 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా ఉందన్నారు. ఆడవారి పెళ్లి ళ్లకు తులం బంగారం, పెన్షనర్లకు రూ.4వేలు, నిరుద్యోగుల కొరకు నిరు ద్యోగభృతి ఇస్తామని మోసం చేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే అన్నారు. రైతులకు ఒకే సారి రూ.2 లక్షలు వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి కాలం వెళ్లదీస్తున్నారే తప్ప అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓట్లతో బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కరోనా కాలంలో ఎమ్మెల్యేలు, మంత్రులకు జీతాలు ఇవ్వకుండా రైతుల కొరకు రైతుబంధు డబ్బులు ఇచ్చి ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచేప్పాలని అన్నారు.

8-3pg10exHEV.qxd:8-3pg10exHEV.qxd 01/01/01 6:33 AM Page 1



# తొలిరోజు చెలరేగిన బౌలర్లు



## 218 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

## భారత్ 135/1 వద్ద ముగిసిన తొలిరోజు ఆట

**ధర్మశాల:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే సిరీస్ కైవసంచేసుకున్న భారత్‌ఐదో టెస్టులో కూడా పట్టు చూపిస్తోంది. ధర్మశాలలో జరుగుతున్న ఈ టెస్టులో తొలిరోజు ఆటలో టీమిండియా ప్లేయర్లు ఆల్‌రౌండ్‌ప్రదర్శనతో అదరగొట్టారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 218 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో తొలిరోజు ఆటముగిసే సమయానికి 135/1తో నిలిచింది. ఇంగ్లండ్ స్కోరుకంటే 83 పరుగులు వెనకబడింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు 64 పరుగులుజోడించారు. బెన్‌డకెట్ 27ను ఔట్‌చేసిన కుల్దీప్‌యాదవ్ టీమిండియాకు తొలి వికెట్ అందించాడు. మరో ఓపెనర్ జాక్‌క్రాలీ ధాటిగా బ్యాటింగ్‌చేయడంతో ఇంగ్లండ్ ఓదశలో 100/1వద్ద నిలిచింది ఇదే సమయంలో కుల్దీప్ మ్యాజిక్‌చేసి ఓలిపోప్‌ను 11 పరుగులవద్దబెయిర్‌స్టోను 29 పరుగులవద్ద బెన్‌స్టోక్స్‌ను పరుగులే చేయనీయకుండా ఔట్‌చేసాడు. రవీంద్ర జడేజాకూడా 26 పరుగులవద్ద రైట్‌ను ఔట్‌చేయడంతో ఇంగ్లండ్ వేగంగా వికెట్లు నష్టపోయింది. రవిచంద్రన్ అశ్విన్ సైతం వికెట్ల వేటను ప్రారంభించడంతో ఇంగ్లండ్ 183 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. దీనితో ఆజట్టు 200 పరుగులు అయినాచేస్తుందా అనిపించింది. కానీ బెన్‌ఫోక్స్ 24 షాట్లు ఆడటంతో ఇంగ్లండ్ స్కోరు200 దాటింది. చివరకు 218 స్కోరు వద్దనే ఫోక్స్ ఆండర్సన్‌ను ఔట్‌చేసి రవిచంద్రన్ అశ్విన్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. ధర్మశాల పిచ్ పేసర్లకు అనుకూలిస్తుందని భావించినా స్పిన్నర్లుచెలరేగిపోయారు. 21 ఓవర్లు వేసిన బుమ్రా, సిరాజ్‌లు ఒక్క వికెట్ తీయలేకపోయారు. కుల్దీప్‌యాదవ్ ఐదు, వందో టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్ నాలుగు, రవీంద్ర జడేజా ఒక వికెట్‌తీసారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఓపెనర్లు జైస్వాల్, రోహిత్‌శర్మలు మెరుపు ఆరంభం అందించారు. ఈ సిరీస్‌లో లీడింగ్‌రన్ స్కోరర్‌గా ఉన్న జైస్వాల్‌మరోసారి చెలరేగాడు. వన్డే తరహా బ్యాటింగ్‌చేసాడు. దీనితో భారత్ 20 ఓవర్లలోనే వందపరుగుల మార్కు దాటేసింది. అర్ధసెంచరీ తర్వాత షోయబ్ బషీర్ బౌలింగ్‌లోయశస్వీజైస్వాల్ 57 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. దీనితో 104 పరుగులవద్ద టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ రోహిత్‌శర్మ 52కు జతకలిసిన శుభ్‌మన్‌గిల్ 26 పరుగులుచేసి మరో వికెట్ పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీనితో భారత్ తొలిరోజు ఆటను 135/1వద్దనే ముగించింది. ఇంకా 83 పరుగులు ఇంగ్లండ్‌తో వెనుకబడి ఉంది.



# రికార్డుల రన్‌మెషిన్ యశస్వీజైస్వాల్

**ధర్మశాల:** టెస్టుల్లో సూపర్‌ఫామ్‌ను కొనసాగిస్తున్న టీమిండియా యువ బ్యాటర్ యశస్వీజైస్వాల్ విరాట్‌కోహ్లీ పేరిట ఉన్న ఒక రికార్డుబ్రేక్‌చేసాడు. ఇంగ్లండ్‌పై ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో జైస్వాల్ 655పరుగులుచేసాడు. 2016లో స్వదేశంలో ఇంగ్లండ్‌తోజరిగిన టెస్టు సిరీస్‌లో కోహ్లీ 655 పరుగులుచేసాడు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోయశస్వీ జైస్వాల్ 58 బంతుల్లో నాలుగుఫోర్లు మూడు సిక్స్‌లతో 57 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ జట్టుపై అత్యధికంగా 712 పరుగులుచేసిన భారత క్రికెటర్‌గా ఘనత సాధించాడు. ఒక ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో 700కిపైగా పరుగులుచేసిన రెండో భారత ఆటగాడిగా కూడా జైస్వాల్‌రికార్డు సాధించాడు. సునీల్ గవాస్కర్ వెస్టిండీస్‌పై రెండుసార్లు అటే 774 పరుగులు 1971లోను, 1979లో 732 పరుగులు సాధించాడు. టెస్టుల్లో అతితక్కువ మ్యాచ్‌ల్లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన ఆటగాడిగాను యశస్వీ రికార్డుసాధించాడు. అంతకుముందు సునీల్‌గవాస్కర్, ఛతేశ్వర్‌పుజారా 11 మ్యాచ్‌ల్లో ఈ రికార్డుసాధించారు. అరంగేట్రంచేసిన అనంతరం తక్కువ రోజుల్లో అంటే 239 రోజుల్లోనే వెయ్యిపరుగులుచేసిన ఘనత యశస్వికి దక్కింది. 14 ఇన్నింగ్స్‌లో వినోద్‌కాంబ్లీచేస్తే జైస్వాల్ 16 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించాడు. టెస్టుల్లో ఒకే జట్టుపై అత్యధిక సిక్స్‌లు కొట్టిన భారత బ్యాటర్‌కూడా జైస్వాలే. ఇంగడ్లండ్‌పై 26 సిక్స్‌లు కొట్టి ఆస్ట్రేలియాపై 25 సిక్స్‌లు కొట్టిన సచిన్ రికార్డుబ్రేక్‌చేసాడు.

## దినేశ్ కార్తీక్‌కు చివరి ఐపిఎల్ ఇదే?

**ధర్మశాల:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ దినేశ్‌కార్తీక్ ఐపిఎల్‌కు వీడ్కోలు పలకనున్నాడు. మార్చి 22నుంచి ప్రారంభించే ఐపిఎల్ 17వ సీజన్ కార్తీక్‌కు చివరిసీజన్. దీని తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌నుంచి రిటైర్మెంట్‌పై కార్తీక్ నిర్ణయం తీసుకుంటాడని బిసిసిఐ వర్గాలు కొన్ని తెలిపాయి. ఐపిఎల్‌లో అత్యంత సీనియర్ అయిన వికెట్ కీపర్ బ్యాటర్లలో డీకే ఒకడు. 2008 నాటి తొలి ఎడిషన్‌నుంచి అన్ని సీజన్లలో



ఆడాడు. ఈ లీగ్ టోర్నీలో ఇప్పటివరకూ ఇరుజట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2008 నాటి ఢిల్లీ డేర్‌డెవిల్స్ నేటి ఢిల్లీకేపిటల్స్‌తో ఐపిఎల్ కెరీర్‌ప్రారంబించాడు. తర్వాత కింగ్స్ ఎలెవెన్ పంజాబ్, ముంబయి ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్లకు ఆడాడు. ప్రస్తుతం ఆర్సీబీకి కొనసాగుతున్నాడు. 16 సీజన్లలో ఇప్పటివరకూ 242 మ్యాచ్‌లు ఆడిన కార్తీక్ 4516 పరుగులుచేసాడు. వీటిలో కొన్ని 20 అర్ధశతకాలున్నాయి. కీపర్‌గా 141 క్యాచ్‌లు పట్టాడు. 36 స్టంపౌట్లు చేసాడు. 2022 టి20లో పెద్దగా రకాణించలేదు. తర్వాతనుంచి జాతీయ జట్టుకు డీకే దూరంగా ఉంటున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లకు వాఖ్యాతగా మారాడు. 2004లో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రంచేసిన ఆతడు 26 టెస్టులు ఆడాడు. 1025 పరుగులుచేసి 57 క్యాచ్‌లు ఆరు స్టంపింగ్‌లు తన ఖాతాలో వేసుకున్నాడు. చివరిగా 2018లో టెస్టు మ్యాచ్ ఆడాడు. వన్డేల్లో 94 మ్యాచ్‌లు ఆడిన డికే 1752 పరుగులుచేసాడు. కీపర్‌గా 64 క్యాచ్‌లు పట్టుకున్నాడు.



## అశ్విన్ హుందాతనానికి నెటిజన్లు ఫిదా

**ధర్మశాల:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో చివరి టెస్టుమ్యాచ్ తొలిరోజు ఆటలో అశ్విన్‌వ్యవహరించిన ధోరణి అందరినీ ఆకట్టుకుంది. ఇంగ్లండ్ ఆల్ ఔట్ అయ్యాక మైదానాన్ని వీడే సమయంలో కుల్దీప్ యాదవ్ అంపైర్ నుంచి బంతిని తీసుకుని వందో టెస్టు ఆడుతున్న అశ్విన్‌కు అందించాడు. అయితే బంతిని తాను తీసుకునేందుకు నిరాకరించిన అశ్విన్ ఐదు వికెట్ల హాల్‌సాధించిన కుల్దీప్‌కు తిరిగి ఇచ్చేసాడు. కుల్దీప్ నవ్వుతూ తిరిగి బంతిని అశ్విన్‌వైపు విసరగా సిరాజ్ అందుకుని దాన్ని అశ్విన్‌కు ఇచ్చాడు. బంతిని తీసుకుని అందరికంటే ముందు నడువు భయ్యా అని కుల్దీప్ చెపుతుంటే ఆతడిని వారించిన అశ్విన్‌ఐదు వికెట్లు తీసావ్ కదా అందుకే నువ్వే బంతిని తీసుకుని అందరికంటేముందు నడువు అంటూ కుల్దీప్‌చేతిలో బంతినిపెట్టాడు. ఇక తప్పనిస్థితిలో అశ్విన్‌నుంచి బంతిని తీసుకున్న కల్దీప్‌ప్రేక్షకులకు బంతిని చూపిస్తూ మైదానం వెలుపలకు నడుస్తూ ముందుకు సాగాడు. ఇన్నింగ్స్ ముగిసాక జట్టును లీడ్‌చేసే క్రమంలో అశ్విన్‌కుల్దీప్‌మధ్య జరిగిన ఈ ఘటన అందరినీ ఆకట్టుకుంది. వందో టెస్టు ఆడుతున్న అశ్విన్ తాను ముందుకువెళ్లకుండా అద్భుతప్రదర్శనచేసిన తన సహచరుడిని ముందు నడవాలని చెప్పడం చూసిన నెటిజన్లు ఎంతో హుందాగా అశ్విన్ వ్యవహరించాడని ప్రశంసలుకురిపించారు.

## సన్‌రైజర్స్ కొత్త జెర్సీ



**ముంబయి:** ఐపిఎల్ కొత్తసీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కొత్త జెర్సీని ప్రకటించింది. స్టార్‌పేసర్ భువనేశ్వర్‌కుమార్ ఈజెర్సీని గురు వారం విడుదలచేసాడు. ఆరెంజ్ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ నెక్‌తో ఉన్న ఈ జెర్సీలో స్పాన్సర్లు స్పష్టంగా కనిపించేలా రూపొందించారు. గతేడాది జెర్సీలో టీషర్ట్ ముందు అంతా ప్లెయిన్‌గా ఉండగా ఈసీజన్‌లో మాత్రం టీషర్ట్ ఈస్టన్‌కకేఫ్ సన్‌రైజర్స్ జెర్సీని పోలిఉంది. గురువారం ఈజెర్సీతో భువనేశ్వర్ ఫోటోలకు ఫోజులిచ్చాడు. హైదరాబాద్‌లోని వేడిని బయటపెట్టేందుకు సిద్ధం ఐపిఎల్ 2024 కోసం మాసరికొత్త జ్వలించే కవచం అంటూ క్యాప్షన్ ఇచినచంది. అయితే ఈజెర్సీపై ఫ్యాన్స్ భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరికి ఈజెర్సీ నచ్చితే మరికొందరు పెదవి విరిచారు. ఎస్ఎ20 జెర్సీని తెచ్చి కొత్తజెర్సీ అంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఐపిఎల్ 17లో సన్‌రైజర్స్ తన తొలిమ్యాచ్‌ను ఈనెల 23ను ఆడుతుంది. కెకెఆర్ జట్టుతో తలపడుతుంది. తిరిగి 27న సన్‌రైజర్స్ తొలతిమానయచ్ ముంబయి ఇండియన్స్‌తో ఆడుతుంది.

## టెస్టుల్లో 50 వికెట్లు కుల్దీప్ రికార్డు



**ధర్మశాల:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 72 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీసి విజృంభించాడు. జానీ బెయిర్‌స్టోను ఔట్‌చేయడంద్వారా కుల్దీప్ టెస్టుల్లో 50 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. భారత్ తరపున టెస్టుల్లో వేగంగా బంతులపరంగా 50 వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. కుల్దీప్‌కేవలం 1871 బంతుల్లోనే 50 వికెట్లు సాధించాడు. అంతకుముందు ఈరికార్డు అక్షర్‌పటేల్ 2205 బంతుల్లో 50 వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్‌బుమ్రా 2520 బంతుల్లో 50 వికెట్లు తీసాడు. ఇపుడు కేవలం 1871 బంతుల్లోనే కుల్దీప్ యాదవ్ 50 వికెట్లు సాధించాడు. లెగ్‌బ్రేక్, గూగ్లీలతో ఇంగ్లండ్ నడ్డివిరిచిన కుల్దీప్ సుదీర్ఘ ఫార్మాట్‌లో 50 వికెట్ల క్లబ్‌లోచేరాడు. టెస్టుల్లో ఈఫీట్ సాధించిన మూడో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా కుల్దీప్ రికార్డు సాధించాడు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ పాల్ ఆడమ్స్, ఇంగ్లండ్ స్పిన్నర్ జానీ వార్డేలు ఈ జాబితాలో కుల్దీప్‌కంటే ముందున్నారు. ఆడమ్స్ 134, జానీ 102 వికెట్లుతీసాడు.

# టాప్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్

**న్యూఢిల్లీ, మార్చి 7:** ఫిబ్రవరిలో వాహన రిటైల్ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 13శాతం పెరిగినట్లు ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా గురువారం వెల్లడించింది. ప్రయాణికుల, ద్విచక్ర వాహనాలు సహా అన్ని విభాగాల్లో అమ్మకాలు పుంజుకున్నాయని తెలిపింది. క్రితం యేడాది ఇదే నెల్లో 17,94,866 యూనిట్ల విక్రయాలు నమోదవగా, ఈ సారి ఆసంఖ్య 20,29,541 కు చేరినట్లు తెలిపింది. ప్రయాణికుల వాహన విక్రయాలు 2023 ఫిబ్రవరిలో 2,93,803 యూనిట్లుగా నమోదయ్యాయి. ఈ సారి అవి 12 శాతం పెరిగి 3,30,107కు చేరాయి. ఫిబ్రవరిలో ఈ విభాగంలో ఇప్పటి వరకు ఇవే రికార్డు విక్రయాలని ఫాడా తెలిపింది. కొత్త కార్ల విడుదల, వాహనాలు అందుబాటులో ఉండడమే అందుకు దోహదం చేసినట్లు వివరించింది. ద్విచక్రవాహన అమ్మకాలు వార్షిక ప్రాతిపదికన 13శాతం పెరిగి 14,39,523 యూనిట్లకు



చేరాయి. గ్రామీణప్రాంతాల్లో గిరాకీ, ప్రీమియం మోడళ్లకు డిమాండ్, ఎంట్రీ లెవెల్ బైక్‌లకు ఆదరణ వంటి అంశాలు విక్రయాలకు దన్నుగా నిలిచినట్లు ఫాడా పేర్కొంది. పెళ్లిళ్ల సీజన్, ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వడం కూడా కలిసొచ్చినట్లు తెలిపింది. వాణిజ్య వాహన విక్రయాలు క్రితం యేడాదితో పోలిస్తే ఐదుశాతం పెరిగి 88,367 యూనిట్లకు చేరాయి. ఎన్నికల సీజన్ నేపథ్యంలో కొనుగోళ్ల వాయిదా వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఈ విభాగంలో వృద్ధి నమోదు కావడం విశేషమని ఫాడా అభిప్రాయపడింది. త్రిచక్ర వాహన అమ్మకాలు 24శాతం పెరిగి 94,918 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల విక్రయాలు 11శాతం పెరిగి 76,626కు పెరిగాయి. వాహన విక్రయాలకు రాబోయే రోజుల్లోనూ సానుకూలతలు ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వాతావరణం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ప్రీమియం, ఎంట్రీ లెవెల్ ద్విచక్ర వాహనాలకు డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఆర్థికసంవత్సరం ముగింపు నేపథ్యంలో వాణిజ్య, త్రిచక్ర వాహన విక్రయాలు కూడా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పారమౌంట్ గ్లోబల్ రిలయన్స్ పరం!

**ముంబై, మార్చి 7:** తాజాగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో అమెరికన్ మీడియా గ్రూప్ భారతీయ వ్యాపారాన్ని కొనుగోలు చేయవచ్చని తెలుస్తోంది. యుఎస్ మీడియా గ్రూప్ పారమౌంట్ గ్లోబల్ భారతదేశంలో తన మీడియా జాయింట్ వెంటర్ వాటాను విక్రయించడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో చర్చలు జరుపుతోందని తెలిసింది. ఈ వాటా విక్రయం ద్వారా పారమౌంట్ గ్లోబల్‌కు 550 మిలియన్ డాలర్లు రానున్నాయి. ఈ మొత్తాన్ని రుణాల చెల్లింపులకు వినియోగించనున్నట్లు తెలుస్తోంది. పారమౌంట్ గ్లోబల్ రిలయన్స్ ఇండస్ట్రీస్ 'వయాకామ్18' జాయింట్ వెంచర్‌తో కలిసి భారతీయ మీడియా పరిశ్రమలో పని చేస్తున్న విషయం విదితమే. ఈ జాయింట్ వెంచర్ నెట్‌వర్క్18 మీడియా అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ పేరుతో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయింది. వాటాల విక్రయ చర్చల నేపథ్యంలో గురువారం పారమౌంట్ స్టాక్ 5శాతం పెరిగింది. దీంతో కంపెనీ ఒక్కో షేరు ధర రూ.90.40కి చేరింది. దీనికి ముందు అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ భారతీయ వ్యాపా



రాన్ని కొనుగోలు చేసేందుకు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్‌లో ప్రధాన వాటా రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి చెందుతుంది. ఈ కొత్త సంస్థలో రిలయన్స్ ఇండస్ట్రీస్ 16.34శాతం, వయాకామ్18 46.82శాతం, డిస్నీ 36.84శాతం వాటాలను హోల్డ్ చేయనున్నట్లు తెలిసింది. వయాకామ్18 అనేది రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ. అంటే కొత్తగా ఏర్పడనున్న కంపెనీలో రిలయన్స్ గ్రూప్ ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తంగా 63.16శాతం వాటాను కలిగి ఉంటుంది. విలీనం తర్వాత ఏర్పడిన సంస్థకు ముఖేష్‌అంబానీ భార్య నీతా అంబానీ చైర్‌పర్సన్‌గావ్యవహరిస్తారని తెలుస్తోంది. ఈ డీల్ మొత్తం విలువ రూ.70 వేల కోట్లుగా ఉంది.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు



**ముంబై, మార్చి 7:** స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో గురువారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులకు లోనయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 74,245 వద్ద, నిఫ్టీ 22,523 వద్ద సరికొత్త జీవనకాల గరిష్టాలను నమోదు చేశాయి. చివర్లో అమ్మకాల ఒత్తిడిలో ఆరంభ లాభాలను కోల్పోయి ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 33.40 పాయింట్లు లాభపడి 74,119.39 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19.50 పాయింట్లు లాభపడి 22,493.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 6 పైసలు పెరిగి రూ.82.77వద్ద నిలిచింది. టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 82.34 వద్ద కొనసాగుతుండగా, బంగారం 2,165 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## 6% పెరిగిన ఇంధన వినియోగం

**ముంబై, మార్చి 7:** దేశంలో ఇంధన వినియోగం పెరిగింది. వార్షిక ప్రాతిపదికన ఈ యేడాది ఫిబ్రవరిలో 5.7శాతం వృద్ధి నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాలు గురువారం వెల్లడించాయి. దేశవ్యాప్తంగా ఫ్యాక్టరీ కార్యకలాపాలు పెరగడమే ఇందుకు కారణమని చమురు మంత్రిత్వ శాఖలోని పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పిపిఎసి) డేటా పేర్కొంది. సమీక్షించిన నెలలో మొత్తం ఇంధన వినియోగం 1.97 కోట్ల మెట్రిక్ టన్నులకుచేరింది. గతేడాది ఇదే నెలలో దేశీయంగా 1.86 కోట్ల మెట్రిక్ టన్నుల ఇంధనం వాడినట్లు పిపిఎసి డేటా వివరించింది. రోజువారీగా కూడా జనవరిలో నమోదైన 47.4 లక్షల బ్యారెళ్ల కంటే గత నెల 5.1 శాతం పెరిగింది. గడచిన కొద్ది నెలల నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి కారణంగా పెరుగుతున్న డిమాండ్‌ను ఇంధన వినియోగం సూచిస్తుందని కెప్లర్‌కు చెందిన విశ్లేషకులు విక్టర్ కటొనా చెప్పారు. ఇదే సమయంలో డీజిల్ వినియోగం చరిత్రలో మొదటిసారిగా రోజుకు 20 లక్షల బ్యారెళ్లను అధిగమించింది. ఇది రాబోయే జూన్ నెలలో కొత్త రికార్డులను చేరవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధానంగా ట్రక్కులు, కమర్షియల్ వాహనాల్లో డీజిల్ వాడకం ఎక్కువ కావున అమ్మకాలు ఫిబ్రవరిలో 6.2 శాతం 74.4 లక్షల టన్నులకు చేరాయి. పెట్రోల్ అమ్మకాలు గతేడాదితో పోలిస్తే 8.9 శాతం పెరిగి 30.2 లక్షల టన్నులుగా నమోదయ్యాయి.

## ఎయిర్‌టెల్‌లో జిక్యూజి పార్ట్‌నర్స్‌కు వాటా

**ముంబై, మార్చి 7:** దేశీయ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన ప్రమోటర్ గ్రూప్ కంపెనీ సింగపూర్ టెలికమ్యూనికేషన్‌లో అమెరికాకు చెందిన పెట్టుబడుల సంస్థ జిక్యూజి పార్ట్‌నర్స్ 0.8శాతం వాటాను కొనుగోలు చేసింది. ఒక్కో షేర్‌కు రూ.1,193.70 చొప్పున మొత్తం 4.9కోట్ల షేర్లను జిక్యూజి పార్ట్‌నర్స్ సొంతం చేసుకుంది. ఈ కొనుగోలు విలువ 710.81 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు రూ.5,886 కోట్లు. ఈ లావాదేవీ అనంతరం



భారతీఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 29.8 శాతం నుంచి 29శాతానికి తగ్గింది. 2022 నుంచి ఇప్పటి వరకు సింగ్‌టెల్ సంస్థ ఎయిర్‌టెల్‌లో 3.3 శాతం వాటాను విక్రయించింది. డేటా సెంటర్, ఐటి సేవల కోసం నిధులను సమకూర్చడంతో పాటు అప్పులు తగ్గించుకునేందుకు ఎయిర్‌టెల్‌లో వాటాను విక్రయించినట్లు సింగ్‌టెల్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

## విద్యుత్ వాహనాలపై రాయితీ.. మరో 4 నెలలు పొడిగింపు!

**న్యూఢిల్లీ, మార్చి 7:** దేశంలో విద్యుత్తు వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన ఫేమ్-2 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మరో నాలుగు నెలలు పొడిగిస్తున్నట్లు తెలిసింది. అందుకోసం అదనం రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పథకం 2024 మార్చి 31తో ముగియాల్సి ఉంది. పరిశ్రమ నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫేమ్-2ను ఈ మేరకు తాత్కాలికంగా పొడిగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలను పేర్కొంటూ ఒక కథనం వెలువడింది. విక్రయాలు క్రమంగా పుంజుకుంటున్న తరుణంలో ఈ పథకాన్ని తొలగించడం ప్రతికూలంగా మారుతుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫేమ్ పేరిట ఇప్పటికే రెండు దఫాల్లో విద్యుత్తు వాహన కొనుగోళ్లకు రాయితీ ఇచ్చిన ప్రభుత్వం, ఫేమ్-3ని కూడా తీసుకొచ్చే యోచనలో ఉంది. ఈ



మేరకు ఆర్థిక శాఖకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు పంపింది. రూ.12,600 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తాజా పొడిగింపు నేపథ్యంలో ఫేమ్-3కి సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆమోదం లభించే అవకాశం ఉంది. ఫేమ్-3ని దాదాపు రెండేళ్ల వ్యవధితో తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. విద్యుత్తు ట్రక్కులు, ట్రాక్టర్లు, ద్విచక్ర, త్రిచక్ర, ప్రయాణికుల వాహనాలకు రాయితీ లభించొచ్చు.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ బిలియనీర్ మహిళల్లో ఐదుగురు భారతీయులు

**న్యూఢిల్లీ, మార్చి 7:** భారతదేశంలోని అత్యంత సంపన్న మహిళల జాబితాలో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో నిలిచారు. ఆమె భారతదేశంలోనే అత్యంత సంపన్న మహిళ. సావిత్రి జిందాల్ ఒపి జిందాల్ గ్రూప్ చైర్మన్. ఆమె దేశంలోని అత్యంత సంపన్నుల జాబితాలో ఆరో స్థానంలో నిలిచింది. మహిళల జాబితాలో మొదటి స్థానంలో ఉంది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో జిందాల్ 94వ స్థానంలో ఉన్నారు. 73 యేళ్ల సావిత్రి నికర విలువ 17 బిలియన్ డాలర్లు. అంటే రూ.13,91,31,82,50,000. భర్త చనిపోవడంతో వ్యాపారం నిర్వహిస్తోంది. సావిత్రిజిందాల్ తర్వాత రోష్నినాడార్ మల్హోత్రా, రేఖా ఝున్‌ఝున్‌వాలా, ఫల్గుణి నాయర్, కిరణ్ మజుందర్ షాల పేర్లు దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల జాబితాలో ఉన్నాయి. దేశంలోని టాప్-5 సంపన్న మహిళల్లో రోష్నీ నాడార్ మల్హోత్రా కూడా ఉన్నారు. గతేడాది



విడుదలైన ప్రముఖ సంపన్న మహిళల నివేదిక ప్రకారం రోష్నీ నాడార్ మొత్తం సంపద రూ.84,330 కోట్లు. రోష్నీ నాడార్ హెచ్‌సిఎల్ చైర్‌పర్సన్. రోష్నీ తండ్రి శివ్ నాడార్ భారతదేశంలో మూడవ అత్యంత సంపన్న వ్యక్తి. బిగ్ బుల్‌గా పేరుగాంచిన రాకేష్ ఝున్‌ఝున్‌వాలా భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలా దేశంలోని టాప్ 5 సంపన్న మహిళ ల్లో ఒకరు. రేఖా ఝున్‌ఝున్‌వాలా నికర విలువ 5.9 బిలియన్ డాలర్లు అంటే రూ.47,650.76 కోట్లు. ఫల్గుణి నాయర్ బ్యూటీ ప్రొడక్ట్ ఇండస్ట్రీలో సుపరిచితమైన పేరు. ఆమె నైకా వ్యవస్థాపకురాలు. కంపెనీలో సగం వాటా నాయర్‌కు ఉంది. దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల్లో నాయర్ పేరు కూడా ఉంది. అతని మొత్తం సంపద 2.7 బిలియన్ డాలర్లు అంటే రూ.22,192 కోట్లు. దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల జాబితాలో కిరణ్ మజుందార్ షా పేరు కూడా ఉంది. షా బయోకాన్ చైర్‌పర్సన్. అతని నికర విలువ రెండు బిలియన్ డాలర్లు అంటే రూ.16,438 కోట్లు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14